
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 293, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 27 - జనవరి - 2026 , వెల రూ.5/-

# రిపబ్లిక్ డే పరేడ్ దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక

## రిపబ్లిక్ డే పరేడ్ దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక: ప్రధాని మోదీ

- గణతంత్ర దినోత్సవ పరేడ్ జాతీయ గర్వానికి నిదర్శనమని ప్రధాని మోదీ అన్నారు
- పరేడ్ మన ప్రజాస్వామ్య బలాన్ని, వారసత్వ సంపదను చాటిచెప్పిందని ప్రశంస
- వేడుకల అనంతరం సంప్రదాయాన్ని పక్కనపెట్టి కర్తవ్యపథ్‌లో నడిచిన ప్రధాని
- ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన మోదీకి ఘన స్వాగతం
- భారత భద్రతా వ్యవస్థల శక్తిసామర్థ్యాలు అద్భుతమని కొనియాడిన ప్రధాని



ఢిల్లీ: 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశరాజధాని ఢిల్లీలో అంబరాన్నంటాయి. కర్తవ్యపథ్‌లో జరిగిన అద్భుతమైన పరేడ్ ముగిసిన అనంతరం, ఈ వేడుకలు "దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక" అని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఈ మేరకు సోమవారం ఆయన సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ వేడుకల ద్వారా భారతదేశ ప్రజాస్వామ్య బలం, మిగతా..2లో

# కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి

- ఆత్మకూరులో నూతనంగా నిర్మించిన లూథరన్ చర్చిని ప్రారంభించిన మంత్రి
- దేవుడు పెట్టే పరీక్షలను జయించే శక్తిని కూడా ఇస్తాడని ఉద్బోధ
- కులమతాలకు అతీతంగా ఐక్యంగా పనిచేసి అభివృద్ధి సాధిద్దామన్న లోకేశ్
- కష్టాల్లో ఉన్న తోటివారికి అండగా నిలవాల్సిన బాధ్యత మనపై ఉందని వ్యాఖ్య



అమరావతి: అందరూ ఐక్యంగా, కలిసికట్టుగా పనిచేస్తే మంగళగిరి నియోజకవర్గాన్ని దేశంలోనే ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోవచ్చని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మిగతా..2లో




## శత్రు దేశాల యుద్ధ నౌకలే లక్ష్యంగా యాంటీ షిప్ హైపర్‌సోనిక్ గ్లైడ్ మిసైల్

వందల కి.మీ. దూరం చిన్నబోతుంది!

గణతంత్ర వేడుకల్లో తొలిసారి ప్రదర్శన

లాంగ్‌రేంజ్ యాంటీ షిప్ హైపర్‌సోనిక్ గ్లైడ్ మిసైల్

## జనవరి 28 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు




అమరావతి: రాష్ట్రాభివృద్ధిలో పార్లమెంట్ సభ్యుల భాగస్వామ్యం అత్యంత కీలకమని, కేంద్రం నుంచి వీలైనన్ని ఎక్కువ నిధులు, ప్రాజెక్టులు సాధించడం ద్వారా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై గట్టిగా గళం విప్పాలని, తమ నియోజకవర్గాల అభివృద్ధి అవకాశాలు, సమస్యల పరిష్కారాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మిగతా..2లో

# రాజ్యాంగమే మనకు మార్గదర్శి... రిపబ్లిక్ డే ముంగిట రాష్ట్రపతి ప్రసంగం

- గణతంత్ర దినోత్సవ పూర్వ సంధ్యలో జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి
- న్యాయం, సోదరభావమే గణతంత్రానికి పునాదులని స్పష్టం చేసిన ద్రౌపది ముర్ము
- దేశాభివృద్ధిలో మహిళలు, రైతులు, శాస్త్రవేత్తల పాత్రను కొనియాడిన రాష్ట్రపతి
- అంబేద్కర్ సందేశాన్ని, సాయుధ దళాల శౌర్యాన్ని ప్రత్యేకంగా గుర్తుచేశారు
- రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలే ప్రభుత్వానికి మార్గదర్శకమని ఉద్ఘాటన



ఢిల్లీ: గణతంత్ర దినోత్సవ వేడుకలకు దేశం సిద్ధమవుతున్న వేళ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివారం సాయంత్రం జాతినుద్దేశించి ప్రసంగించారు. న్యాయం, సోదరభావం అనే రెండు కీలకమైన అంశాలను మన రాజ్యాంగం నిర్వచించిందని, అవే గణతంత్రానికి పునాదులని ఆమె స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దార్శనికత, రాజ్యాంగంలో మిగతా..2లో



## అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర వేడుకలు అద్భుతం: పవన్ కల్యాణ్

- ఈ వేడుకలు రాష్ట్ర భవిష్యత్ లక్ష్యాలకు అద్దం పట్టాయన్న పవన్
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో అమరావతి విశ్వనగరం అవుతుందని ఆకాంక్ష
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన ఉంటుందని హామీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తొలిసారిగా నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు అద్భుతంగా జరిగాయని, ఈ కార్యక్రమం రాష్ట్ర భవిష్యత్ లక్ష్యాలకు అద్దం పట్టిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభివర్ణించారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఆయన సోమవారం తన స్పందనను తెలియజేశారు. నేలపాడులోని పరేడ్ మైదానంలో జరిగిన మిగతా..2లో

# భారత్, ఈయూ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం..

- తగ్గనున్న కార్ల ధరలు!
- విజయవంతమైన భారత్ ప్రపంచానికి ఎంతో మేలు చేస్తుందన్న ఈయూ అధ్యక్షురాలు
- భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందానికి రంగం సిద్ధం
- ఈ ఒప్పందంతో 200 కోట్ల మందితో అతిపెద్ద మార్కెట్ ఏర్పాటు
- యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై సుంకాలు భారీగా తగ్గే అవకాశం



ఢిల్లీ: విజయవంతమైన భారత్... ప్రపంచాన్ని మరింత స్థిరంగా, సుసంపన్నంగా, సురక్షితంగా మారుస్తుందని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ అన్నారు. భారత్ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె, భారత్‌తో చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం ఖరారు కానున్న తరుణంలో ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. మిగతా..2లో

## సింగరేణి స్కామ్‌లో సీఎం రేవంత్ సూత్రధారి హరీశ్ రావు సంచలన ఆరోపణలు



హైదరాబాద్: సింగరేణి కాలరీస్‌లో భారీ అవినీతి జరిగిందని, దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధనతో జారీ చేసిన టెండర్లన్నింటినీ తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మిగతా..2లో

## తెలంగాణలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు..

### జాతీయ జెండా ఎగరేసిన గవర్నర్



★ తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

★ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

★ కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం, మంత్రులు, స్పీకర్

# మున్సిపల్ ఎన్నికల్లో పైరవీలకు తావు లేకుండా టికెట్లు

## రూ.వేల కోట్ల కుంభకోణం ప్రతిపక్షాల ఆరోపణే..

- ప్రపంచంలోనే అత్యుత్తమంగా 'భూభారతి'
- 'ధరణి'లో తప్పులను సవరించి, ఆధార్ కార్డుల్లా భూములకు భూధార్ సంఖ్య కేటాయిస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం నగరం: "గత ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్రమాలకు నిలయంగా మారిన ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపి, ప్రపంచంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దిన భూభారతి చట్టాన్ని మా ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది" అని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లాలో శిక్షణ పూర్తిచేసుకున్న లైసెన్స్‌డ్ సర్వేయర్లు 47 మందికి కలెక్టరేట్‌లో ధ్రువపత్రాలు మిగతా..2లో




## దేశంలోనే అగ్రస్థానంలో తెలంగాణ

- అభివృద్ధేతర వ్యయానికి కళ్లెం
- 2024-25లో 18.8% తగ్గించిన రాష్ట్ర ప్రభుత్వం
- మిగిలిన రాష్ట్రాల్లో పెరుగుదల
- రాష్ట్రాల బడ్జెట్లపై విశ్లేషణలో ఆర్‌బీఐ వెల్లడి

హైదరాబాద్: రాష్ట్ర బడ్జెట్ కేటాయింపుల్లో అభివృద్ధేతర వ్యయానికి కళ్లెం వేయడంలో కొత్త ప్రభుత్వం తొలి ఏడాది విజయవంతమైంది. ఈ క్రమంలో తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్ (2024-25 ఆర్థిక సంవత్సరానికి) వ్యయాన్ని పరిశీలిస్తే మిగతా..2లో

### శత్రు దేశాల యుద్ధ నౌకలే లక్ష్యంగా

# యాంటీ షిప్ హైపర్‌సోనిక్ గ్లైడ్ మిసైల్

కర్నూలు: సముద్రంపై సుదూరంగా ఉన్న శత్రు దేశాల యుద్ధనౌకలను తుత్తునియలు చేసేందుకు సిద్ధం చేసిన దేశ తొలి లాంగ్‌రేంజ్ యాంటీ షిప్ హైపర్‌సోనిక్ గ్లైడ్ మిసైల్ (ఎల్‌ఆర్‌ఏఎస్‌హెచ్‌ఎం) మొదటిసారి కనిపించనుంది. ఢిల్లీలో సోమవారం జరగనున్న గణతంత్ర వేడుకల కవాతులో దీనిని ప్రదర్శిస్తారు. ఈ క్షిపణి పరిధి 1500 కి.మీ. కాగా గంటకు 6,100 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది. హైదరాబాద్‌లోని అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లేబొరేటరీలో అభివృద్ధి చేసిన ఎల్‌ఆర్‌ఏఎస్‌హెచ్‌ఎంను 2024 నవంబర్‌లో ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఇందులో విజయం సాధించడంతో మరో రెండేళ్లలో సైన్యంలో ప్రవేశపెట్టనున్నారు.

ప్రత్యేకతలివీ..

సముద్రజలాల్లో వేగంగా ప్రయాణించే యుద్ధనౌకలను ఈ క్షిపణి కచ్చితంగా గుర్తించి 100 శాతం ధ్వంసం చేస్తుంది. హైపర్‌సోనిక్ వేగంతో ప్రయాణించే ఈ క్షిపణిని శత్రుదేశ యుద్ధనౌక గుర్తించేలోపే పని ముగిసిపోతుంది. ఇందుకోసం ఏరో డైనమిక్ డిజైన్‌తో ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. ఎల్‌ఆర్‌ఏఎస్‌హెచ్‌ఎంను ప్రత్యేకంగా తయారుచేసిన మొబైల్ లాంఛర్ నుంచి ప్రయోగిస్తారు. 'బూస్ట్ అండ్ గ్లైడ్' సాంకేతికతను దీనికి వినియోగించారు. ప్రయోగించిన మరుక్షణమే గరిష్ఠ వేగంతో దూసుకెళ్తుంది. భూ ఉపరితలాలపై ఉన్న లక్ష్యాలను కూడా సునాయాసంగా ఛేదిస్తుంది. శత్రుదేశ రాడార్లు, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు దీని రాకను గుర్తించలేవు. ఎలాంటి యుద్ధనౌకలనైనా క్షణాల్లో ధ్వంసం చేస్తుంది. అతితక్కువ ఎత్తులోనే ప్రయాణిస్తూ లక్ష్యాలను చేరుకోగలగడం దీనికున్న మరో ప్రత్యేకత. అన్ని రకాల పేలోడ్‌లనూ మోసుకెళ్లగలదు.

ప్రాజెక్టు డైరెక్టర్ తెలుగువారే..

డీఆర్‌డీవో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టుకు ఐదేళ్లుగా తెలుగువారైన ఎ.ప్రసాద్‌గౌడ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. నంద్యాల జిల్లా డోన్‌కు చెందిన ఆయన.. 30 సంవత్సరాల కిందట డీఆర్‌డీవోలో చేరి అంచెలంచెలుగా ఎదుగుతూ ఉన్నత స్థాయికి చేరుకున్నారు.

త్రివిధ దళాలకు ఉపయోగపడేలా..

– ఎ.ప్రసాద్‌గౌడ్, ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎల్‌ఆర్‌ఏఎస్‌హెచ్‌ఎం ప్రాజెక్ట్

హైపర్‌సోనిక్ క్షిపణులతో సుదూరంలోని లక్ష్యాలను మరింత వేగంగా, అత్యంత కచ్చితత్వంతో ఛేదించవచ్చు. ఈ పరిజ్ఞానాన్ని ఉపయోగించి వాయుసేన, పదాతి దళాల అవసరాలకు వీలుగా ఉండేలా మరిన్ని రకాల క్షిపణి వ్యవస్థలను తీర్చిదిద్దుతున్నాం.

### రిపబ్లిక్ డే పరేడ్ దేశ ప్రతిష్ఠకు

# శక్తిమంతమైన ప్రతీక

ఈ వేడుకల ద్వారా భారతదేశ ప్రజాస్వామ్య బలం, సాంస్కృతిక వారసత్వ సంపద, దేశాన్ని ఏకతాటిపై నిలిపే ఐక్యత ప్రదర్శితమయ్యాయని ఆయన పేర్కొన్నారు. దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంతో, గర్వంతో జరుపుకుందని ప్రధాని తెలిపారు. "గణతంత్ర దినోత్సవ పరేడ్, భారతదేశ అద్భుతమైన భద్రతా వ్యవస్థను ప్రదర్శించింది. ఇది మన దేశ సంసిద్ధత, సాంకేతిక సామర్థ్యం, పౌరులను రక్షించడంలో మనకున్న అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అని మోదీ మరో పోస్ట్‌లో వివరించారు. మన భద్రతా దళాలు నిజంగా దేశానికి గర్వకారణమని ఆయన కొనియాడారు. పరేడ్ ప్రారంభానికి ముందు, ప్రధాని మోదీ జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించి, దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడంతో గణతంత్ర వేడుకలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ పరేడ్‌లో భారత సైన్యం తొలిసారిగా 'బ్యాటిల్ అర్రే' ఫార్మాట్‌లో తమ యుద్ధ నైపుణ్యాలను ప్రదర్శించింది. స్వదేశీ ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలతో పాటు, వివిధ రాష్ట్రాలు, మంత్రిత్వ శాఖలకు చెందిన శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు కర్తవ్యపథ్‌లో కనువిందు చేశాయి. ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా ప్రధాని మోదీ పరేడ్ ముగిశాక ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి కర్తవ్యపథ్‌లో నడిచారు. ఆయన చాలా దూరం నడుస్తూ, ఇరువైపులా ఉన్న ప్రేక్షకులకు అభివాదం చేశారు. ప్రధానిని చూసిన ప్రజలు 'భారత్ మాతా కీ జై', 'మోదీ-మోదీ' నినాదాలతో హోరెత్తించారు. చేతిలో త్రివర్ణ పతాకాలు పట్టుకుని, ఉత్సాహంగా ఆయనకు స్వాగతం పలికారు. చిన్నారులు కుర్చీలపైకి ఎక్కి మరీ ప్రధానిని చూసేందుకు ఆసక్తి చూపారు. కొంత దూరం నడిచిన తర్వాత, ప్రధాని తన వాహనంలోకి ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. రాజస్థానీ సంప్రదాయ తలపాగా, నెమలి ఈకల అలంకరణతో మోదీ తన ప్రత్యేకమైన వస్త్రధారణతో మరోసారి ఆకట్టుకున్నారు.

# ఉనికి చాటుకునేందుకే లెఫ్ట్ విమర్శలు

మొదటి పేజి తరువాయి

రుద్రంపూర్: సింగరేణి సంస్థను ప్రైవేటుపరం కానివ్వబోమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పీవీకే5 భూగర్భ గనిలో కార్మికులతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఇల్లెందు క్లబ్‌లో కార్మిక సంఘాలు, బీఎంఎస్ నాయకులు, అధికారులతో సమావేశమయ్యారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ విజయ సంకల్ప సభకు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ప్రైవేటీకరణ అవుతుందని ప్రచారం జరుగుతోందని, అది వాస్తవం కాదని అన్నారు. సంస్థ లాభాలు మొదటగా కార్మికులకు చెందాలన్నదే ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆలోచనా˙విధానమని పేర్కొన్నారు. దేశంలో 74 శాతం విద్యుత్ సింగరేణి బొగ్గు ద్వారానే ఉత్పత్తి అవుతోందని, ఇంకా పలు పరిశ్రమలు నడుస్తున్నాయని తెలిపారు. సంస్థను రాజకీయాలకు అతీతంగా కాపాడుకోవాలని సూచించారు. దేశానికి 700 కోట్ల రూపాయల బొగ్గు ఇతర దేశాల నుంచి దిగుమతి అవుతోందని, దీన్ని అరికట్టాలని అన్నారు. ఇక్కడి నుంచి ఎగుమతి జరగాలన్నదే ప్రధాన మంత్రి ఆలోచనని, బొగ్గు నాణ్యత పెరిగితే, ఇతర దేశాల దిగుమతి తగ్గుతుందని అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస, హైపవర్ వేతనాలు అందేలా, సంస్థకు రావాల్సిన బకాయిలు, కొత్త గనులు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు.

ఉనికి చాటుకునేందుకే లెఫ్ట్ విమర్శలు

తెలంగాణలో లెఫ్ట్ పార్టీలు ఉనికిని చాటుకునేందుకు విమర్శలు చేస్తున్నాయని కిషన్‌రెడ్డి ఆరోపించారు. గతంలో లెఫ్ట్ పార్టీలకు 50 సీట్ల వరకు ఉండేవని, నేడు ఇతర పార్టీలపై ఆధారపడి ఒకటి రెండు సీట్లకే పరిమితం అవుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు తోడు దొంగలేనని విమర్శించారు. రేవంత్‌రెడ్డి సింగరేణి సొమ్ము రూ.10 కోట్లను ఫుట్‌బాల్ ఆటగాడు మెస్సీ కోసం ఖర్చు చేశాడని, కార్మికుల సొమ్మును ఖర్చు చేసే అధికారం సీఎంకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. మంత్రి వెంట సింగరేణి సీఎండీ కృష్ణభాస్కర్, డైరెక్టర్ (పా) గౌతం పోట్రు, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి ఉన్నారు.

# కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి

సోమవారం నాడు మంగళగిరి పట్టణంలోని ఆత్మకూరులో ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘం (ఆజుబాజ) ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన క్రీస్తు కరుణాలయం (లూథరన్ చర్చి) ప్రతిష్టా మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి నూతన చర్చిని ప్రారంభించడంతో పాటు, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం చర్చి ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "దేవుడు మనకు పరీక్షలు పెడతాడు. కానీ, ఆ పరీక్షలను జయించే శక్తిని కూడా ఆయనే మనకు ప్రసాదిస్తాడు. ఎవరూ ఊహించని విధంగా ఈ మందిరాన్ని పునర్నిర్మించుకోవడం గొప్ప విషయం. కష్టాల్లో ఉన్న మన తోటివారిని ఆదుకోవడం, వారికి అండగా నిలవడం మనందరి బాధ్యత" అని ఉద్బోధించారు. ఏడాదిలోపే చర్చి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్న సంకల్పం నెరవేరిందని, పట్టుదలతో పనిచేసిన పునర్నిర్మాణ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. చేయి చేయి కలిపితే ఏదైనా సాధించవచ్చనడానికి ఈ నిర్మాణమే ఒక ఉదాహరణ అని కొనియాడారు. ఈ మందిర నిర్మాణంలో పాలుపంచుకునే అవకాశం దేవుడు తనకు కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ రోజుల్లో చిన్న చిన్న విషయాలకే యువత, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. "పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇది చాలా బాధాకరం. దేవుడు పెట్టే పరీక్షలను సంకల్ప బలంతో జయించాలి" అని ఆయన హితవు పలికారు. తన రాజకీయ జీవితాన్ని ఉదాహరణగా చూపుతూ, "2019లో మంగళగిరిలో పోటీ చేసి ఓటమి పాలయ్యాను. అయినా నేను భయపడలేదు. మరింత కసితో పనిచేసి ప్రజలకు దగ్గరయ్యాను. ఓటమిని ఒక పరీక్షగా స్వీకరించి ముందుకు సాగాను" అని గుర్తుచేశారు. కులాలు, మతాలు వేరైనా అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతూ కష్టాలను ఎదుర్కొందామని, దేవుడి ఆశీస్సులతో మంగళగిరిని అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ల చిరంజీవి, ఏఈఎల్సీ అడ్మినిస్ట్రేటర్ పి.యస్ జోసఫ్, రైట్.రెవరెండ్ డాక్టర్ ఎస్.జే బాబూరావు, రెవరెండ్ డాక్టర్ కొడాలి విజయ్, రెవరెండ్ జే.ఏసురత్నం, సంఘ పెద్దలు, పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి అందరితో కలిసి ఫోటోలు దిగారు.

# అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర వేడుకలు అద్భుతం: పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

నేలపాడులోని పరేడ్ మైదానంలో జరిగిన ఈ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్నిచ్చిందని పవన్ పేర్కొన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న 22 శకటాలు రాష్ట్ర ప్రగతిని చక్కగా ప్రతిబింబించాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అమరావతి సకల సౌకర్యాలతో విశ్వనగరంగా అభివృద్ధి చెందాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు వివరించారు. ఈ వేడుకల వేదికపై నుంచి గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం రాష్ట్ర భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసిందని కొనియాడారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్రాభివృద్ధిని ముందుకు తీసుకువెళతామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తమ కూటమి ప్రభుత్వం వేసే ప్రతి అడుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

### జనవరి 28 నుంచి పార్లమెంటు

# బడ్జెట్ సమావేశాలు

మొదటి పేజి తరువాయి

తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ (టీడీపీపీ) సమావేశం జరిగింది. జనవరి 28 నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, కేంద్రంతో జరపాల్సిన సంప్రదింపులపై ఎంపీలకు చంద్రబాబు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో పాటు మంత్రి నారా లోకేశ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అమరావతికి రాజముద్ర.. ప్రాజెక్టులకు ప్రాధాన్యం

ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు ఆమోదముద్ర వేయించడంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి కేంద్రంలోని మంత్రులు, అధికారులతో నిరంతరం టచ్‌లో ఉండాలని ఆదేశించారు. రాష్ట్ర అభివృద్ధికి వెనకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, పూర్వోదయ పథకం, పోలవరం, నల్లమల సాగర్ ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతాంశాలుగా తీసుకోవాలని అన్నారు. ఫిబ్రవరిలో జరగనున్న కలెక్టర్ల సదస్సులో ఎంపీలందరూ వర్చువల్‌గా పాల్గొని రాష్ట్రంలోని క్షేత్రస్థాయి అంశాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు. వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలతో సమన్వయం కోసం నియమించిన ఎంపీలు, ఆయా శాఖలకు సంబంధించిన పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని చంద్రబాబు తెలిపారు.

## వివాదాలు వద్దు.. నీళ్లే ముఖ్యం

నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో పొరుగు రాష్ట్రాలతో వివాదాలు వద్దని, మనకు కావాల్సింది నీళు మాత్రమేనని సీఎం స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన తాజా అంచనాలను కేంద్రానికి సమర్పించామని, ప్రాజెక్టు నిర్మాణం, పునరావాస కార్యక్రమాల కోసం కేంద్రం నుంచి ఇంకా రూ.12,000 కోట్లు రావాల్సి ఉందని సమావేశంలో ప్రస్తావించారు. 2027 జూన్‌లో జరిగే గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. నల్లమల సాగర్ ప్రాజెక్టు అంశం పార్లమెంటులో ప్రస్తావనకు వస్తే, రాష్ట్ర వాదనలను బలంగా వినిపించాలన్నారు. తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి మంజీరాకు నీటిని తరలించినప్పుడు ఏపీ అభ్యంతరం చెప్పలేదని, అలాంటిది నల్లమల సాగర్‌కు తెలంగాణ అభ్యంతరం చెప్పడం సరికాదనే విషయాన్ని కేంద్రానికి స్పష్టంగా వివరించాలని ఎంపీలకు సూచించారు.

## నిధుల సమీకరణే లక్ష్యం

పూర్వోదయ ప్రాజెక్టు కింద రూ.40 వేల కోట్ల అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేశామని, ఇచ్ఛాపురం నుంచి తడ వరకు నాలుగు లేన్ల రైల్వే ట్రాక్ సాధించేలా కృషి చేయాలని చంద్రబాబు కోరారు. రైల్వే శాఖ వద్ద భారీగా నిధులు అందుబాటులో ఉన్నాయని, ఫ్లైఓవర్లు, రోడ్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి ప్రతి ఎంపీ తమ నియోజకవర్గంలో అవకాశాలను గుర్తించి, నిధులు సాధించాలని చెప్పారు. పీపీపీ పద్ధతిలో ఆసుపత్రుల నిర్మాణానికి కేంద్రం సిద్ధంగా ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సభలో కానీ, బయట కానీ కూటమి లక్ష్యాలకు భంగం కలిగించేలా ఎవరూ వ్యవహరించవద్దని గట్టిగా హెచ్చరించారు.

## జాతీయ అంశాలపైనా గళం విప్పండి

రాష్ట్ర అంశాలతో పాటు జాతీయ స్థాయిలో ఎన్డీఏ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ఎంపీలు అవగాహన పెంచుకోవాలని చంద్రబాబు సూచించారు. ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టడంలో చొరవ చూపాలని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. ఎంపీలు తమ పరిధిలోని ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు భారతదేశంతో పాటు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారని, ఇది రాష్ట్రానికి ఉన్న సానుకూల దృక్పథాన్ని తెలియజేస్తోందని ఎంపీలకు వివరించారు.

# దేశంలోనే అగ్రస్థానంలో తెలంగాణ

మొదటి పేజి తరువాయి

వ్యయాన్ని పరిశీలిస్తే అభివృద్ధేతర (నాన్ డెవలప్‌మెంట్ – ఎన్‌డీ) వ్యయపద్దు కింద వృథా ఖర్చులను తగ్గించడంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. ఈ మేరకు రాష్ట్రాల బడ్జెట్లపై విశ్లేషణలో రిజర్వు బ్యాంకు (ఆర్‌బీఐ) వివరాలను వెల్లడించింది. 2023-24 వాస్తవ బడ్జెట్ గణాంకాల ప్రకారం తెలంగాణలో ఎన్‌డీ వ్యయపద్దు కింద రూ.56,554 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుపెట్టింది. 2024-25లో అంతకన్నా 18.8% తగ్గించి రూ.45,894.10 కోట్లకే పరిమితం చేసింది. ఇలా 'మైనస్ 18.8 శాతం' మరే రాష్ట్రంలో లేదా కేంద్రపాలిత ప్రాంతంలో నమోదు కాలేదని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. ఈ పద్దు కింద ఖర్చుపెట్టే నిధుల వల్ల రాష్ట్ర ఖజానాకు వచ్చే ఆదాయం ఏమీ ఉండదు. ఇది ఎంత తగ్గితే అంతమేర 'అభివృద్ధి వ్యయం' పద్దు కింద అదనంగా పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సౌలభ్యం ఏర్పడుతుంది. దేశంలో పెద్ద రాష్ట్రమైన ఉత్తర్‌ప్రదేశ్‌లో ఎన్‌డీ వ్యయపద్దు కింద 2023-24లో రూ.1.61 లక్షల కోట్లు వెచ్చించగా, 2024-25లో అంతకన్నా ఏకంగా 22.2% ఎక్కువ (రూ.1.97 లక్షల కోట్లు) వ్యయమైందంటే.. తెలంగాణలో 'మైనస్ 18.8 శాతం' నమోదవడానికున్న ప్రాధాన్యం అర్థమవుతుంది. అలాగే బిహార్‌లో 34.4, కర్ణాటకలో 18, మధ్యప్రదేశ్‌లో 19.2, మహారాష్ట్రలో 16.7, తమిళనాడులో 11.2, ఏపీలో 3.3 శాతం చొప్పున.. ఇలా ప్రతి రాష్ట్రంలో ఎన్‌డీ వ్యయం పెరగడమే తప్ప తగ్గిందే లేదని, తెలంగాణ ఒక్కటే తగ్గించగలిగిందని ఆర్‌బీఐ వివరించింది. జాతీయస్థాయిలో కూడా ఇది సగటున 13.6% పెరిగింది. ఈ ఏడాది (2025-26లో) ఇదే పద్దు కింద రూ.50,320 కోట్లు ఖర్చుపెట్టాలని రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వం అంచనా వేసింది. ఇది మొత్తం ఖర్చవుతుందా లేదా అనేది వచ్చే మార్చి ఆఖరుకల్లా తేలనుంది. ఈ మొత్తం కూడా 2023-24లో ఎన్‌డీ వ్యయం కింద పెట్టిన రూ.56,554 కోట్ల కన్నా తక్కువగానే ఉండటం గమనార్హం. ఎన్‌డీ వ్యయాన్ని తగ్గించి ప్రథమ స్థానంలో నిలిచిన తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి వ్యయం 24.8% పెంపుద్వారా 11వ స్థానంలో ఉంది. ఈ పెరుగుదల శాతం జాతీయస్థాయిలో 22.2గా నమోదైంది. ఈ క్రమంలో మణిపుర్ (96.9%), త్రిపుర (48.3%), బిహార్ (46.1%) తొలి మూడు ర్యాంకుల్లో నిలిచాయి. 2023-24లో తెలంగాణలో అభివృద్ధి వ్యయపద్దు కింద రూ.1.62 లక్షల కోట్లకు పైగా ఖర్చవగా 2024-25లో రూ.2.03 లక్షల కోట్లు ఖర్చుచేశారు. ఈ ఏడాది కూడా గతేడాదికన్నా 15.5 శాతం పెంచి రూ.2.34 లక్షల కోట్లను వ్యయం చేస్తామని బడ్జెట్‌లో తెలంగాణ ప్రభుత్వం తెలిపినట్లు ఆర్‌బీఐ వివరించింది. అభివృద్ధి పనుల కోసం మూలధన వ్యయం ఎలా ఉందనేది ఆర్‌బీఐ విడిగా వివరించింది. దీనిప్రకారం తెలంగాణలో ఈ ఏడాది సామాజిక సేవల రంగానికి రూ.10,503 కోట్లను బడ్జెట్‌లో కేటాయించారని గత మూడేళ్లలో ఇదే అధికమని తెలిపింది. మూలధన వ్యయం కింద 2024-25లో విద్య, క్రీడలు, సాంస్కృతిక రంగాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.1,225.15 కోట్లు ఖర్చుచేయగా.. ఈ ఏడాది రూ.1,225.40 కోట్లు కేటాయించింది. ఈక్రమంలో వైద్యం, ప్రజారోగ్యంలో మూలధన వ్యయాన్ని రూ.1,320 కోట్ల నుంచి రూ.1,992.78 కోట్లకు.. రోడ్లు, వంతెనలకు రూ.947 కోట్ల నుంచి రూ.3,131 కోట్లకు పెంచింది.

# రాజ్యాంగమే మనకు మార్గదర్శి... రిపబ్లిక్ డే ముంగిట రాష్ట్రపతి ప్రసంగం

మొదటి పేజి తరువాయి



రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను ఆమె తన ప్రసంగంలో ప్రముఖంగా ప్రస్తావించారు. దేశాభివృద్ధి ప్రయాణంలో మహిళలు కీలక మైలురాళ్లను సృష్టిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నారని రాష్ట్రపతి ప్రశంసించారు. దేశ భద్రతకు కాపలా కాస్తున్న సాయుధ బలగాల శౌర్య పరాక్రమాలను కొనియాడుతూ, 'ఆపరేషన్ సిందూర్'ను ఆమె గుర్తుచేశారు. దేశ పురోభివృద్ధికి దోహదపడుతున్న రైతులు, శాస్త్రవేత్తలు, వైద్యులు, సైనిక, పోలీసు సిబ్బంది, వ్యాపారవేత్తలు, యువత సేవలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి ఎన్నికలలో పాల్గొనడం పౌరుల బాధ్యత అని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన సందేశాన్ని రాష్ట్రపతి ఈ సందర్భంగా గుర్తుచేశారు. వందేమాతరం 150వ వార్షికోత్సవ వేడుకలతో పాటు సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్‌లకు నివాళులర్పించిన కార్యక్రమాలను కూడా ఆమె ప్రస్తావించారు. భారత ప్రజాస్వామ్య క్యాలెండర్‌లో అత్యంత ముఖ్యమైన ఈ వార్షిక ప్రసంగం దేశవ్యాప్తంగా కోట్లాది మంది పౌరులకు చేరింది. ఆదివారం రాత్రి 7 గంటలకు ప్రారంభమైన ఈ ప్రసంగాన్ని ఆకాశవాణి జాతీయ నెట్‌వర్క్‌తో పాటు అన్ని దూరదర్శన్ ఛానెళ్లలో ప్రసారం చేశారు. మొదట హిందీలో, ఆ తర్వాత ఆంగ్లంలో రాష్ట్రపతి ప్రసంగించారు. అనంతరం, దూరదర్శన్ ప్రాంతీయ ఛానెళ్లు వివిధ ప్రాంతీయ భాషలలో ఈ సందేశాన్ని ప్రసారం చేశాయి. దీనివల్ల దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు తమ మాతృభాషలో రాష్ట్రపతి సందేశాన్ని వినే అవకాశం కలిగింది. గణతంత్ర భారతదేశం ఆవిర్భవించిన తొలి నాళ్ల నుంచి రాష్ట్రపతి ప్రసంగం ఒక సంప్రదాయంగా కొనసాగుతోంది. ఇది దేశ ప్రగతి, విజయాలు, సవాళ్లను సమీక్షించుకోవడానికి ఒక అవకాశంగా నిలుస్తుంది. 1950లో భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన చారిత్రక రోజుకు గుర్తుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆ రోజునే మన దేశం సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్రంగా అవతరించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ప్రసంగం, జనవరి 26 వేడుకలకు స్ఫూర్తిదాయకమైన స్వరాన్ని అందిస్తూ, ఐక్యత ప్రాముఖ్యతను మరోసారి గుర్తుచేసింది.

# సింగరేణి స్కామ్‌లో సీఎం రేవంత్ సూత్రధారి

మొదటి పేజి తరువాయి

మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ కుంభకోణంపై జ్యుడీషియల్ లేదా సీబీఐ విచారణ జరపాలని కోరారు. ఈ కుంభకోణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సూత్రధారి అని, ఆయన బావమరిది సృజన్ రెడ్డి ప్రధాన లబ్ధిదారుడని హరీశ్ రావు ఆరోపించారు. నైనీ టెండర్‌ను రద్దు చేయడమే ఇందులో తీవ్ర అక్రమాలు జరిగాయనడానికి నిదర్శనమని అన్నారు. సీఎంకు సన్నిహితులైన కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చేందుకే టెండర్ నిబంధనలను మార్చారని విమర్శించారు. జనవరి 2025లో ఎలాంటి సైట్ విజిట్ నిబంధన లేకుండా అంచనా వ్యయం కంటే 7 శాతం తక్కువకు ఖరారైన భూపాలపల్లి పనుల టెండర్లను, మూడు నెలల్లోనే మే 2025లో కొత్త నిబంధనలతో ఎందుకు జారీ చేశారని హరీశ్ రావు ప్రశ్నించారు. ఈ మార్పుల వల్ల పోటీ తగ్గి, సీఎం బంధువుకు చెందిన కంపెనీకి అంచనా కంటే ఎక్కువ ధరకు పనులు అప్పగించారని ఆరోపించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానంతో మొదటి లబ్ధి పొందింది సృజన్ రెడ్డికి చెందిన 'శోధా కన్‌స్ట్రక్షన్స్' అని ఆయన పేర్కొన్నారు. అవినీతిపై సూటిగా సమాధానం చెప్పకుండా, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంబంధం లేని పత్రాలు చూపి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని హరీశ్ రావు విమర్శించారు. కుంభకోణానికి బాధ్యులెవరు, ఎంత నష్టం వాటిల్లింది, ఎవరు లబ్ధి పొందారనే మూడు ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. సింగరేణికి వచ్చిన సుమారు రూ. 6,900 కోట్ల లాభాలను కాంగ్రెస్ ప్రభుత్వం దాచిపెట్టి, కార్మికుల బోనస్‌ను తగ్గించిందని కూడా ఆయన ఆరోపించారు. సింగరేణిలో 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం ఈ అవినీతిపై మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోందని, సింగరేణిని ప్రైవేటీకరించేందుకు కాంగ్రెస్, బీజేపీలు కలిసి పనిచేస్తున్నాయని విమర్శించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో పైరవీలకు తావు లేకుండా టికెట్లు

మొదటి పేజి తరువాయి

కలెక్టరేట్‌లో ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'ధరణి'లో తప్పులను సవరించి, ఆధార్ కార్డుల్లా భూములకు భూధార్ సంఖ్య కేటాయిస్తామన్నారు. నూతన చట్టంలో భాగంగానే భూముల సమగ్రసర్వేకు 5,500 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించామన్నారు. మిగతా జిల్లాల్లోనూ రెండు, మూడు రోజుల్లో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తారన్నారు. గతంలో ధరణిని అడ్డంపెట్టుకుని పాల్పడిన అక్రమాలను వెలికితీసేందుకు కేరళకు చెందిన ఓ సంస్థకు ఫోరెన్సిక్ ఆడిట్ బాధ్యత అప్పగించామన్నారు. సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో అందిన నివేదికలను పరిశీలిస్తున్నామని, మిగతా జిల్లాల్లోనూ ఆడిట్ నిర్వహిస్తామన్నారు. భూభారతి వచ్చాక వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లలో అక్రమాలు చోటుచేసుకున్నట్లు ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయని, అవన్నీ ధరణిలో లొసుగులతోనే చోటుచేసుకున్నాయని, రూ.వేల కోట్ల కుంభకోణం ఏమీలేదని, కేవలం రూ.3.9 కోట్లు దారి మళ్లాయని గుర్తించామన్నారు. జనగామ జిల్లాలో కొన్ని మీసేవా కేంద్రాల్లో జరిగిన అక్రమాలు వెలికితీసి దోషులను అరెస్టు చేసినట్లు వివరించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పైరవీలకు తావు లేకుండా టికెట్లు

ఖమ్మం కమాన్‌బజార్, న్యూస్‌టుడే: మున్సిపల్ ఎన్నికల్లో ప్రజాభిప్రాయాన్ని సేకరించి అభ్యర్థులను ఎంపిక చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏదులాపురం పురపాలిక ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో మాట్లాడారు. ఫిబ్రవరి 15లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. పైరవీలు, వారసత్వాలకు తావులేదని, సర్వేల ఆధారంగా టికెట్లు కేటాయిస్తామని చెప్పారు. టికెట్ దక్కనివారికి ఏదోరూపంలో సముచిత స్థానం కల్పిస్తామని, పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీచేయాలని ఎవరు రెచ్చగొట్టినా మోసపోవద్దని సూచించారు. వార్డులవారీగా నాయకులతో ముఖాముఖి నిర్వహించి స్థానిక పరిస్థితులపై ఆరా తీశారు.

# భారత్, ఈయూ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం..

మొదటి పేజి తరువాయి

ప్రాధాన్యత సంతరించుకుంది. మూడు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చిన ఆమె, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాతో కలిసి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. నేడు ప్రధాని మోదీతో జరగనున్న శిఖరాగ్ర సమావేశంలో భారత్, 27 దేశాల యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పై చర్చలు ముగిసినట్లు అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఈ ఒప్పందాన్ని "అన్ని ఒప్పందాలకూ తల్లిలాంటిది" అని, "చరిత్రాత్మక ఒప్పందం" అని ఉర్సులా గతంలో అభివర్ణించారు. ఈ ఒప్పందం ద్వారా దాదాపు 200 కోట్ల జనాభాతో కూడిన అతిపెద్ద మార్కెట్ ఏర్పడుతుందని, ఇది ప్రపంచ జీడీపీలో దాదాపు నాలుగో వంతు అని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం యూరోపియన్ యూనియన్... భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇరుపక్షాల మధ్య వస్తు వాణిజ్యం 135 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఈ వాణిజ్య ఒప్పందం కోసం 2007లో చర్చలు ప్రారంభమైనా, 2013లో నిలిచిపోయాయి. 2022లో ఈ చర్చలను తిరిగి ప్రారంభించారు. ఈ ఒప్పందంలో భాగంగా యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై సుంకాలను భారీగా తగ్గించడానికి భారత్ అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 110శాతం వరకు ఉన్న పన్నును తొలుత 40 శాతానికి, ఆ తర్వాత దశలవారీగా 10 శాతానికి తగ్గించనున్నట్లు సమాచారం. ఇది వోక్స్‌వ్యాగన్, మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ వంటి లగ్జరీ కార్ల కంపెనీలకు భారత మార్కెట్‌లో ప్రవేశాన్ని మరింత సులభతరం చేస్తుంది. దీంతో భవిష్యత్తులో యూరప్ కార్ల ధరలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

# తెలంగాణలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు..

## జాతీయ జెండా ఎగరేసిన గవర్నర్

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి అధికారిక కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరయ్యారు. అంతకుముందు తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రాష్ట్ర సచివాలయంతో పాటు జిల్లా కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లోనూ రిపబ్లిక్ డే వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను, రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో దేశభక్తి వాతావరణం నెలకొంది.

# సముద్రంలో మునిగిన ఫెర్రీ.. 13 మంది జలసమాధి, వంద మందికి పైగా గల్లంతు

ఢిల్లీ: దక్షిణ ఫిలిప్పీన్స్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. 300 మందికి పైగా ప్రయాణికులు, సిబ్బందితో వెళ్తున్న ఒక ఫెర్రీ (ప్యాసింజర్ పడవ) సోమవారం తెల్లవారుజామున సముద్రంలో మునిగిపోయింది. ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు 13 మంది మరణించినట్లు అధికారులు ధ్రువీకరించారు. మరోవైపు, సహాయక బృందాలు 244 మందిని సురక్షితంగా కాపాడగలిగాయి. జాంబోంగా నగరం నుంచి సులు ప్రావిన్స్‌లోని జోలో ద్వీపానికి ఈ ఫెర్రీ బయలుదేరింది. మార్గమధ్యలో బాసిలన్ ప్రావిన్స్‌లోని బలుక్‌బలుక్ ద్వీపం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందిన వెంటనే కోస్ట్ గార్డ్ యూనిట్లు, నౌకలు, సమీపంలోని మత్స్యకారులు సహాయక చర్యలు ప్రారంభించారు. షిన్హువా వార్తా సంస్థ కథనం ప్రకారం ఇప్పటివరకు 13 మృతదేహాలను వెలికితీశారు. గల్లంతైన వారి సంఖ్య ఇంకా కచ్చితంగా తెలియరాలేదు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియలేదని, దీనిపై దర్యాప్తు జరుపుతామని అధికారులు తెలిపారు. జాంబోంగా పోర్టు నుంచి బయలుదేరే ముందు కోస్ట్ గార్డ్ అధికారులు ఫెర్రీని తనిఖీ చేశారని, అప్పుడు ఓవర్‌లోడింగ్ సంకేతాలు ఏవీ లేవని స్పష్టం చేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ గాలి, సముద్ర మార్గాల ద్వారా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఫిలిప్పీన్స్‌లో తరచూ తుఫానులు, పడవల నిర్వహణ లోపాలు, నిబంధనలను సరిగా అమలు చేయకపోవడం వంటి కారణాలతో సముద్ర ప్రమాదాలు సర్వసాధారణంగా మారాయి. 1987లో జరిగిన డోనా పాజ్ ఫెర్రీ ప్రమాదంలో 4,300 మందికి పైగా మరణించడం ప్రపంచంలోనే అతిపెద్ద సముద్ర ప్రమాదంగా నమోదైంది.

## రెజోనెన్స్ శ్రీనివాసనగర్లో ఘనంగా గణతంత్రదినోత్సవం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం శ్రీనివాస నగర్లో గల రెజోనెన్స్ పాఠశాలలో అంగ రంగ వైభవంగా వేడుకగా గణతంత్ర వేడుకలు జరిగాయి. పాఠశాల ఆవరణమంతా రంగురంగుల తోరణాలతో ముచ్చటైన ముగ్గుల ఆకృతులతో తోరణాలతో, పుష్పగుచ్చాలతో పిల్లల సందళ్ళతో పాఠశాల ప్రాంగణం కళకళలాడుతూ ఉంది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్, నీలిమా పాఠశాలకు విచ్చేశారు. విద్యార్థినీ, విద్యార్థులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జాతీయజెండాను ఎగురవేశారు. విద్యార్థులు వివిధ రకాల జాతీయనాయకుల వేషధారణలలో ఉన్న విద్యార్థులందరినీ ప్రశంశించారు. ప్రైమరీ విద్యార్థులు చిన్నారులు గాంధీ, నెహ్రూ, ఝాన్సీ లక్ష్మీబాయి, భగత్ సింగ్, భారతమాత అనేక వేషధారణంతో అందరినీ అలరించారు. మన పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. గేంద్రకుమార్ గణతంత్రదినోత్సవాన్ని గురించి ముఖ్యమైన అంశాలను అందరికీ తెలియజేశారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1950వ సంవత్సరం మనకు రాజ్యాంగం వచ్చింది. ఈ రాజ్యాంగాన్ని బి.ఆర్ అంబేద్కర్ రచించారు అమలులోకి భారతరాజ్యాంగం వచ్చాక స్వతంత్ర భారత్, సర్వసత్తాక, సామ్యవాదలౌకిక ప్రజాస్వామ్యం రాజ్యాంగా అవతరించింది. "రాజ్యాంగం" అనేది భారతదేశ అత్యున్నత చట్టం దేశరాజధాని న్యూఢిల్లీలో జాతీయజెండాను ఎగురువేస్తారు. పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్రకుమార్, డైరెక్టర్ నీలిమా విద్యార్థులతో మాట్లాడి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో విలువైన సందేశాన్ని వారి ఇద్దరూ అందరికీ తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని, విద్యార్థులందరూ నృత్య ప్రదర్శనతో పాల్గొని, గణతంత్రదినోత్సవ వేడుకను ఘనంగా జరుపుకున్నారు.


## రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దాం

**గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**

**క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ, డీసీసీ ఆఫీస్ లో వేడుకలకు హాజరు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాజ్యాంగం ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం ప్రసాదించిందని, గొప్ప విలువలను కాపాడు కుంటూ భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ప్రసంగిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తూ ఆదర్శ పాలనను సాగిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీలు కొండబాల కోటేశ్వరరావు, పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, సిటీ ప్రెసిడెంట్ దీపక్ చౌదరి, సీనియర్ నేత వడ్డెబోయిన నరసింహారావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ప్రతిభా రెడ్డి, టిపి సి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, నాయకులు శ్రీకళా రెడ్డి, హారికా నాయుడు, మియా భాయ్, లింగాల రవికుమార్, మాజీద్ పలువురు కార్పొరేటర్లు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సునీత జెండాను ఆవిష్కరించారు. ఆ తర్వాత ఎంతో ఉత్సాహంగా విద్యార్థులు నృత్యాలు, దేశభక్తి గేయాలు, పిరమిడ్స్, ఉపన్యాసాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ విద్యార్థులకు రిపబ్లిక్ డే విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, కల్చరల్ కోఆర్డినేటర్, సభ్యులు, పీడీ, అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.



## ఎస్వీయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీనివాసనగర్ లోని ఎస్వీయం సెంట్రల్ పబ్లిక్ పాఠశాల లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ ఉమా కిషోర్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ 1947లో మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, మనకంటూ ఒక స్వంత చట్టం లేదనీ, 1950, జనవరి 26న మన రాజ్యాంగం అమల్లోకి వచ్చిందనీ, ఆ రోజు నుండే భారతదేశం ఒక సంపూర్ణ గణతంత్ర దేశంగా అవతరించిందనీ, ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనదనీ, ఇది మనందరికీ సమాన హక్కులను, బాధ్యతలను కల్పించిందనీ అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు బాధ్యతలను కూడా ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. మరో డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి రాజ్యాంగమే దిక్సూచి అని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి విద్యార్థి సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. దేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో దూసుకుపోతున్న తరుణంలో, విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా సామాజిక స్పృహ కలిగిన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు పాడిన దేశభక్తి గీతాలు సభికులను ఉత్తేజపరిచాయి. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతిబింబించేలా విద్యార్థులు చేసిన నృత్య రూపకాలు అందరినీ ఆకట్టుకున్నాయి. గాంధీజీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి మహనీయుల వేషధారణలో విద్యార్థులు అలరించారు. అనంతరం జరిగిన కార్యక్రమములో, విద్యా గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ మరియు క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు డైరెక్టర్ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేయడంతో వేడుకలు ముగిశాయి.




## ఏదులాపురం మున్సిపాలిటీని రోల్ మోడల్గా తీర్చుదిద్దుతా : మంత్రి పొంగులేటి

**రూ. 2.5 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**గత ప్రభుత్వం కమీషన్ల కోసమే కాళేశ్వరం కట్టింది**

**అర్హులైన ప్రతి పేదవానికీ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు**



ఏదులాపురం, నేటి శుభోదయ ::: రాబోయే రోజుల్లో ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన (రోల్ మోడల్) మున్సిపాలిటీగా తీర్చుదిద్దడమే తన లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో సుమారు రూ. 2.5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సి.సి. రోడ్లు, డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.



### నిధుల వరద అభివృద్ధి బాధ్యత నాదే

ఈ పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి కోట నారాయణపురంలో రూ. 22.6 లక్షలతో సి.సి. డ్రైను నిర్మాణానికి, ఎస్సీ బీసీ కాలనీలో రూ. 72 లక్షల వ్యయంతో అంతర్గత సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే గుదిమళ్ళలో రూ. 44.55 లక్షలతో, ఇందిరమ్మ కాలనీ-1లో రూ. 75.85 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. వీటితో పాటు సంద్యాతండాలో రూ. 26.55 లక్షల వ్యయంతో డ్రైన్లు, జంగాల కాలనీలో రూ. 14.10 లక్షలతో సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే పూర్తి బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

### కమీషన్ల కోసమే గత ప్రభుత్వం ఆరాటం

ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన సభల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి ఘాటు విమర్శలు చేశారు. "కాళేశ్వరం ప్రాజెక్టు కడితే లక్షల కోట్ల కమీషన్లు వస్తాయనే ఆశతోనే గత పాలకులు దానిపై దృష్టి పెట్టారు. కానీ పేదలకు ఇళ్లు కడితే కమీషన్లు రావనే సాకుతో ఆ పథకాన్ని పూర్తిగా విస్మరించారు" అని మండిపడ్డారు. పేదవారి కష్టం తెలిసిన ప్రభుత్వం తమదని, అందుకే అర్హులైన ప్రతి పేదవానికీ ఇళ్లతో పాటు ఇళ్ల స్థలాలు కూడా ఇస్తామని ప్రకటించారు.



### రైతు సంక్షేమానికి పెద్దపీట

సంక్షేమ పథకాల అమలులో ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు కింద రూ. 10 వేలు మాత్రమే ఇస్తే, తమ ప్రభుత్వం రైతు భరోసా కింద రూ. 12 వేలు అందిస్తూ రైతులకు అండగా నిలుస్తోందని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ప్రజల దీవెనలు తమ ప్రభుత్వంపై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.బీ.ఐ.టీ లో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత రాజ్యాంగం మనకు హక్కులతో పాటు భాద్యతను గుర్తు చేస్తాయని ఎస్.బీ.ఐ.టీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సోమవారం స్థానిక కళాశాల ఆవరణలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడతూ 1947 లో స్వాతంత్ర్యం సాధించినప్పటికి మన పరిపాలన మనం చేసుకునేందుకు 1950వ సంవత్సరంలో రాజ్యాంగాన్ని నిర్మించుకొని అవలంభించుకున్నామని గుర్తుచేసారు. రాజ్యాంగం ద్వారా మన ప్రభుత్వాలను మనం ఎన్నుకునేలా ప్రజలకు అధికారం కలిగించామని తద్వారా సామాన్య ప్రజలకు సైతం విలవైన వోటు హక్కును అందిచామని తెలిపారు. "ప్రజల చేత, ప్రజల తో, ప్రజల కొరకు" అనే సిధాంతం తో ఏర్పడిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలాకు సైతం ఆదర్శమని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డాక్టర్ జి.ధాత్రి తెలిపారు. ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశంగా ఎదగాడంలో, సుమారు 147 కోట్ల జనాభాను పరిపాలించడంలో రాజ్యాంగం తన పట్టు నిలుపుకోగలిగిందని కళాశాల వైస్ చైర్మన్ కే.శ్రీ చైతన్య తెలిపారు. విద్యార్థులు దేశ భవిష్యతు అని, వీరుల త్యాగాలను గుర్తు చేసుకుని దేశ పురోగతికి తోడ్పడాలని నిర్దేశించారు. రిపబ్లిక్ అంటే "ప్రజల వ్యవహారం" అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ గుర్తు చేసారు. భారత దేశం సార్వభౌమ ప్రజాస్వామ్య ఘనతంత్ర రాజ్యంగా నిలవడంతో ప్రజలదే అధికారమని, ప్రజలే తమ నాయకులను ఎన్నుకుంటారని, దేశాధిపతి వారసత్వం కాకుండా ఎన్నుకోబడతారని అర్థం వస్తుందని వివరించారు. ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థలకు, అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు గుండాల ప్రవీణ్, డాక్టర్ ఏ.వి.వి. శివ ప్రసాద్, గంధం శ్రీనివాస్, నాగరాజు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## స్టెమ్స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ స్కూల్లో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ నందు 77వ గణతంత్ర దిన్సోతవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా భారతదేశం అవతరించిందని రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను గురించి అందలి విభాగాలు వివరించి "ఎందరో మహానుభావుల పోరాటాల ఫలితమే ఈ రిపబ్లిక్ డే" అని ఈ రోజు భారతదేశం యొక్క చరిత్రలో అత్యంత ముఖ్యమైన రోజని, మనదేశం స్వతంత్ర్యం తరువాత భారతీయ పార్లమెంట్లో పూర్తిగా ప్రజాస్వామ్య గణతంత్రం అయ్యింది అంటూ, మనమందరం ప్రాధమిక హక్కులను కాపాడుకుంటూ ప్రాధమిక విధులను నిర్వర్తిస్తూ ప్రతి ఒక్కరు రాజ్యాంగ బద్ధంగా జీవించాలంటూ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తూ విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధికి కృషిచేస్తూ నూతన ఆవిష్కరణలవైపు ఆలోచింపచేసేలా విద్యాభోదన చేస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతామని తెలియజేసారు. స్టెమ్స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారతరాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు 1950 జనవరి 26 నుండి జరుపుకుంటున్నామని విద్యార్థులు అందరూ రాజ్యంగ విలువలను కాపాడుతూ ఉత్తమ పౌరులుగా ఉన్నత స్థానాలకు ఎదగటానికి స్టెమ్స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ మంచి వేదికగా ఉంటూ విలువలతో కూడిన విద్యను అందిస్తామని తెలియజేశారు. విద్యార్థులు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ నాయకుల వేషధారణ, ఫ్యాన్సీ డ్రెస్లలో వచ్చి ఆకర్షణగా నిలిచారు. సంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు సందడి చేశారు. ఆటపాటలలో గెలుపొందినవారికి బహుమతులు ఇచ్చి స్కూల్ యాజమాన్యం విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతరులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.







## ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ను మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ, ఉప మేయర్, కమిషనర్ లు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. సైనికులను స్వాతంత్ర సమరయోధులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ అందరికీ మరొకసారి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. తెలిపారు. అనంతరం కమిషనర్ మేయర్ తో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఉపమేయర్ ఫాతిమా జోహార, కార్పొరేటర్లు, అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



నేటిశుభోదయ-గోకవరం.: గోకవరం మండలం లోని రంపయర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కలుం అబ్బులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు పాఠశాల నుండి ట్రిపుల్ ఐటీ చదివి ప్రస్తుతం సాఫ్ట్వేర్ సంస్థల్లో ఉద్యోగం చేస్తున్న పలివెల దేవీ మనిషా, ఎలమంచిలి సాయి దుర్గ, పెనుగొండ స్మైలీ 6500 రూపాయలతో పబ్లిక్ పరీక్షలు రాయడానికి 75 పరీక్ష కిట్స్ ఇవ్వడం జరిగిందన్నారు. స్కూల్ మెట్ సంఘం ఆధ్వర్యంలో క్రీడల్లో విజేతలకు మెడల్స్, బహుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, విశ్రాంత ఉపాధ్యాయులు వంగలపూడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ బాదంపూడి ప్రకాష్, నందం పాపారావు, ఎస్ఎంసి చైర్మన్ గంటా శ్రీను, పాఠశాల స్టాఫ్ సెక్రెటరీ పెదిరెడ్ల రాజు,స్కూల్ మేట్ సంఘం అధ్యక్షులు కాకర విష్ణు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సత్యం పెద్దబ్బులు, పెనుగొండ సత్యానందం, జాజుల అవతారం, పప్పు రాఘవులు, ఉంగరాల అధివిష్ణు, గుల్లింకల నాని, పాటి రాజా, నవనాసి విష్ణు, ఉపాధ్యాయులు కేఎల్ నారాయణ, కిరణ్ బాబు, ఆకుల రాంబాబు, ఏవి భాస్కర్, సూర్య ప్రకాష్ రావు దొర, ఆదిరెడ్డి, సుబ్బారావు బాలసుబ్రమణ్యం, బాలు దొర, పిడి రామకృష్ణ,, పెనుగొండ కుమారి, లక్ష్మీకాంతం, బాలు పాల్గొన్నారు



## శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా 77 వ గణతంత్ర వేడుకలు సంబరాలు



హైదరాబాద్, చింతల్, జనవరి 26 :: శ్రీ చైతన్య స్కూల్ చింతల్ బ్రాంచ్ లో గణతంత్ర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మొదటగా పాఠశాల ప్రిన్సిపల్ శ్వేతా రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతా రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది తమ జీవితాన్ని త్యాగం చేస్తే మనకి స్వాతంత్రం వచ్చిందని వారి స్ఫూర్తితో మనం జీవితం లో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా డిసెంబర్ నెలలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు (సీనియర్ కోకో యక్షిత, జూనియర్ కోకో కృతిక) బహుమతులు ప్రధాన చేశారు. ఈ కార్యక్రమానికి ఏ.జీ.ఎం శివరామకృష్ణ ,ఆర్. ఐ పద్మజ, అకాడమిక్ కోఆర్డినేటర్స్ మురళీకృష్ణ మరియు వెంకట శివ ,పాఠశాల డీన్ సైదులు, సి ఇంచార్జ్ అంజలీదేవి, అసిస్టెంట్ డీన్ శివేంద్ర, ప్రైమరీ ఇంచార్జ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను పాల్గొన్నారు.



## బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

బోనకల్ , జనవరి 26 :: **(నేటి శుభోదయ):** బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి , పంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ కొండ మాట్లాడుతూ... భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛలను కల్పించిందని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అన్నారు. అనంతరం బోనకల్ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు ప్రాథమిక పాఠశాలలో, కస్తూర్బా పాఠశాల లో , రైతు వేదికలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు , వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, యువకులు, మహిళలు, విద్యార్థులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా కొనసాగాయి.





## 77వ గణతంత్ర దినోత్సవానికి పిల్లలకు వాటర్ బాటిల్స్ పుస్తకాలు పంపిణీ



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండలం దేవునిగుడి తండాలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచిన్ రాథోడ్ స్కూల్ విద్యార్థులకు అవసరమైన విద్యా ఉపకరణాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా పిల్లలకు వాటర్ బాటిల్స్, పలకలు, పుస్తకాలు అందజేసి వారి చదువుకు ప్రోత్సాహం అందించారు. ఈ ఉపకరణాల పంపిణీ ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడం, అలాగే ఆరోగ్యకరమైన పాఠశాల వాతావరణాన్ని కల్పించడమేనని నిర్వాహకులు తెలిపారు. చిన్న సాయం అయినప్పటికీ ఇది పిల్లల ముఖాల్లో చిరునవ్వులు నింపి, పెద్ద ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు భవిష్యత్తుపై ఆశ, ఆత్మవిశ్వాసం పెరిగిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం వంటి జాతీయ పండుగల సందర్భంగా పిల్లలకు విద్యా విలువలు, దేశభక్తి భావాలు అలవర్చడం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమం పాఠశాల పిల్లలకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

## బోదునంపల్లిలో మత సామరస్యానికి ప్రతీకగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండల పరిధిలోని బొదునంపల్లి గ్రామంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎదిరే నాగేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ గీతం ఆలపించడంతో గ్రామ పరిసరాలు దేశభక్తి భావాలతో మార్మోగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ నాగేశ్వర్ మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవం మత సామరస్యానికి, జాతీయ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి భారతీయుడు జాతీయ జెండాను గౌరవిస్తూ, రాజ్యాంగం చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధికి గ్రామస్థాయి నుంచి ప్రజల భాగస్వామ్యం అవసరమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హరీష్ రెడ్డి, వార్డు సభ్యులు బీరప్ప, అరుణమ్మ, చిట్టెమ్మ, నరేందర్, శిరీష, కృష్ణయ్య, వెంకటయ్యతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐలాపూర్ గ్రామంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 26 నేటి శుభోదయ: నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం ఐలాపూర్ గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అయిలాపూర్ గ్రామంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం, యువజన సంఘం ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాను సంఘం అధ్యక్షులు గోనె కృష్ణ ఎగురవేసి గణతంత్ర వేడుకలను నిర్వహించారు. ప్రతి సారి లాగే ఈ సారి కూడా సంఘం భవనం ముందు గణతంత్ర వేడుకలను నిర్వహించామని సంఘం కార్యవర్గం తెలిపారు. గణతంత్ర వేడుకల తో పాటు అన్ని పండుగలను నిర్వహిస్తామని అన్నారు. నా దేశం నా భారతదేశం అని కాలరెత్తి చెప్పుకునే స్థాయి కల్పించిన రోజు ఈ రోజు అని ఎందరో త్యాగధనుల ఫలితమే భారత దేశశీ స్వేచ్ఛ వాయులోకి వచ్చిన రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గోనె క్రిష్ణ, ఉపాధ్యక్షులు గుల్లె బాలకిషన్, కార్యదర్శి సంతోష్, ఉప కార్యదర్శి పిస్క ప్రకాష్, కోశాధికారి చిక్కెల నవీన్, సలహాదారులు అవధూత నర్సయ్య, ఊరటి సాయిలు, శెర్ల వేంకటేశ్వర్, బిల్లా వెంకటేశ్వర్, యువజన సంఘం సభ్యులు ప్రశాంత్, సుమంత్, గణేష్, రవి, కుశాల్, నరేష్, చిక్కెల నరేష్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## 29 నుంచి ఖమ్మం కార్పొరేషన్ స్థాయి సీఎం కప్ క్రీడలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ స్థాయి సీఎం కప్ క్రీడలు జనవరి 29, 30, 31, తేదీల్లో సర్దార్ పటేల్ స్టేడియం లో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఐఏఎస్ ఆధ్వర్యంలో జరగనున్నాయని సీఎం కప్ క్రీడల క్లస్టర్ ఇంచార్జి బియ్యని కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సీఎం కప్ క్రీడలు కబడ్డీ, కోకో, వాలీబాల్, ఫుట్బాల్, అథ్లెటిక్స్, కరాటే, చెస్, పోటీల నిమిత్తం రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు జనవరి 29 ఉదయం 9 గంటలకు సర్దార్ పటేల్ స్టేడియంలో రిపోర్ట్ చేయాలని మండల విద్యాశాఖ అధికారిణి శైలజ లక్ష్మీ , డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, నవ్య జ్యోతి డి ఇ ఒక ప్రకటనలో తెలియ జేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ స్థాయి నుంచి గ్లోబల్ స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దుటలో భాగంగా ఏర్పాటు చేసిన సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## పోమాల్ పల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

### జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్న సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి.



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పోమాల్ పల్లి గ్రామంలో సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం అంగన్వాడీ, ఎస్సీ కమ్యూనిటీ, ప్రభుత్వ పాఠశాలల వద్ద ఈ వేడుకలలో ఉప సర్పంచ్ భూపాల్ రెడ్డి, వార్డు సభ్యులు హనుమ గల్ల రాములమ్మ బాలయ్య, నిదురం వరలక్ష్మి రోషయ్య యాదవ్, మంగళగిరి రాఘవేందర్ జి, నిదురం జంగయ్య యాదవ్, దాసరి యాదమ్మ నర్సింహా, హనుమగల్ల రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ధనుంజయ్, అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి,




మహిళా సమాఖ్య అధ్యక్షులు రాములమ్మ, ఆశా కార్యకర్త పద్మమ్మ, నిదురం మంగ కుమార్ యాదవ్, మీసాల జగన్, యువకులు పోలేపోగు శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, పాల్గొన్నారు...

## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### ఖమ్మం ప్రెస్ క్లబ్ గణతంత్ర దినోత్సవంలో

### టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి




ఖమ్మం, నేటి శుభోదయ ::: రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుబాటి మాధవరావు అధ్యక్షతన టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఖదీర్, శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో రాజ్యాంగం తో పాటు రాజ్యాంగ వ్యవస్థలు, ప్రజాస్వామ్యం సందిగ్ధావస్థలో పడ్డాయని ఆవేదన వెలిబుచ్చారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సార్వభౌమాధికారం, సామ్యవాద, లౌకికతత్వాలు లోపిస్తున్నాయన్నారు. ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా సిద్ధించిన స్వాతంత్రానికి సార్థకత చేకూర్చాలనే సంకల్పంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. భావి భారత ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రూపొందించిన రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన పౌరులుగా ప్రతి ఒక్కరూ రాజ్యాంగ పరిరక్షణకు పూనుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ కోశాధికారిగా ఉపేందర్ ను ప్రకటించారు. గణతంత్ర వేడుకల్లో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నలుబోల మధు శ్రీ, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవికిరణ్, టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం నియోజకవర్గం అధ్యక్షులు తురగ రాజేంద్రమూర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ కార్యదర్శి నూకల రామచంద్రమూర్తి, టీబీజేఏ కెమెరామెన్ అసోసియేషన్ నాయకులు గణేష్, ఫయాజ్, అర్షద్, నాయకులు గోపీ, కిరణ్, షకీల్, వీసారపు అంజయ్య, కోటి శివారెడ్డి, నాగేశ్వరరావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 26 నేటి శుభోదయ: భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. అర్బన్ శాసన సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులకు కలెక్టర్ గణతంత్ర



దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, అటవీ, డెయిరీ, పశువైద్య, విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, మిషన్ భగీరథ, ఫిషరీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి




కార్యక్రమాల అమలు తీరును చాటుతూ వ్యవసాయం, హౌసింగ్, డీఆర్డీఏ, ట్రాన్స్ కో, పౌర సరఫరాలు, వైద్యారోగ్య, రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108, 102అంబులెన్స్ లు, మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్, హెచ్ ఐ వీ ఎయిడ్స్ తదితర శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది.

### ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. విస్డమ్ హైస్కూల్ విద్యార్థులు తల్లీ భారతి వందనం గేయంపై, వసుధ హైస్కూల్ చిన్నారులు శంభాజీ మహరాజ్ శౌర్య పరాక్రమం గురించి, విజయ్ హైస్కూల్ పాఠశాలకు చెందిన బాలబాలికలు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాల్సిన ప్రాముఖ్యత గురించి చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. డిచ్ పల్లి మానవతా సదన్ విద్యార్థిని విద్యార్థులు ఒకే శృతిలో డప్పు వాయిస్తూ తమ కళా నైపుణ్యాన్ని చాటారు. బాలబాలికలు అందరూ ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి



దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్, సీ.పీ తో పాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి మెమోంటోలు, ప్రశంసా పత్రాలను బహూకరించి ప్రత్యేకంగా అభినందించారు. స్వయం సహాయక సంఘాలకు స్త్రీనిధి రుణాల చెక్కులు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ రావు, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు ఆఫీసులో, జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.

### సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో...

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో జాతీయ గౌరవానికి భంగం, సంఘటన కలకలం

### రంధ్రాలతో జెండాను ఎగురవేసిన అధికారులు



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కేశంపేట మండలంలో జాతీయ జెండాకు అవమానం చోటుచేసుకుంది. కొత్తపేట ప్రాథమిక పశు వైద్య కేంద్రం ఆవరణలో రంధ్రాలు పడి చిరిగిన జెండాను ఎగురవేయడం జరిగింది. అధికారులు జాతీయ జెండా ఎగురవేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలను పక్కన పెట్టి, "వచ్చామా.. పోయామా" భావనతో తమ పని పూర్తయిందని వేషం చేసుకున్నారు. పశు వైద్యాధికారి రంధ్రాలతో ఉన్న జెండాను ఎగురవేసి అక్కడినుంచి వెళ్లిపోయారు. ఈ దృశ్యం మీడియా దృష్టికి చేరడంతో ఉన్నతాధికారులకు సమాచారం అందింది. జాతీయ గౌరవాన్ని కాపాడే బాధ్యత ప్రతి అధికారికి ఉంది. ఈ ఘటన దేశభక్తి, కట్టుబాటును గుర్తు చేసే విధంగా తీవ్ర విమర్శలకు దారి తీసింది.

## భవిష్యత్ తరాలకు భారత రాజ్యాంగం మార్గదర్శకం

### టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి

### ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ప్రెస్ క్లబ్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఫలితంగా స్వేచ్ఛ జీవులుగా ఉంటున్నామని, ఆనాటి త్యాగధనుల ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పునరాంకితులు కావాలని, వారు చూపిన మార్గాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టీజేఎఫ్ నిరంతరం పోరాడుతుందని, జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా టీజేఎఫ్ అండగా నిలుస్తుందన్నారు. విలువలు కలిగిన జర్నలిజం భవిష్యత్ తరాలకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్,




యలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు పొన్నెబోయిన పానకాలరావు, రేపాక యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.వి. రెడ్డి, సహాయ కార్యదర్శులు మూల జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, పులి శ్రీను, ప్రచార కార్యదర్శి నల్లమోతు శ్రీనివాస్, కూరపాటి నరేష్, కమిటీ కార్యవర్గ సభ్యులు ఈసంపల్లి వెంకటేశ్వర్లు, బి. అప్పారావు, మోదుగు శ్రీధర్, గోవిందు, విశ్వసేన రవీందర్, రోషి రెడ్డి, మీడియా ఇన్చార్జ్ తిరుపతిరావు, జిల్లా నాయకులు సంతోష్ ,మోహన్, జోసఫ్, బోనగిరి యాదగిరి, వెంకట్ ,పెంటి వెంకటేశ్వర్లు, నాయుడు, శేఖర్, రామకృష్ణ, రాము, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జేసి కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలోని ఆర్జేసి కళాశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా కళాశాల చైర్మెన్ గుండాల కృష్ణ జాతీయ జెండా ను ఎగుర వేసి మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలకు ఈరోజు చాలా ముఖ్యమైన రోజు అని అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని ప్రతీ భారతీయుడు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని తెలిపారు. మన దేశానికి 1947 ఆగష్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ ఆనాడు సొంత రాజ్యాంగం లేదని తెలిపారు. తరువాత రాజ్యాంగాన్ని రూపొందించడానికి డాక్టర్.బి ఆర్ అంబేత్కర్ అధ్యక్షతన ముసాయిదా కమిటీ నీ ఏర్పాటు చేశారని తెలిపారు. భారత దేశ రాజ్యాంగాన్ని రూపొందించడానికి రెండు సంవత్సరాల11నెలల 18రోజుల సమయం పట్టిందని తెలిపారు. ఆతరువాత జనవరి 26,1950 న రాజ్యాంగం అమలులోకి వచ్చింది అని, అందుకే ఆనాటి నుండి దేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటామని వివరించారు. మన రాజ్యాంగం ప్రపంచం లోకెల్లా అతి పెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగం అని అన్నారు. దీని వల్ల నే మనం స్వేచ్ఛగా జీవించడానికి హక్కులు కల్పించ బడ్డాయని తెలిపారు. మనం స్వేచ్ఛగా, ధ్యేయంగా జీవించడానికి మన సైనికులు, స్వాతంత్ర్య పోరాట యోధులే ముఖ్య కారణమని అన్నారు. వారి స్ఫూర్తితో రాజ్యాంగ ఫలాలు ప్రతీ ఒక్కరికీ అందేలా నేటి యువత కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.లింగయ్య, ఇంటర్మీడియట్ ఇన్చార్జి టి.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చిన 1988 బ్యాచ్ పూర్వవిద్యార్థులు




కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండలం కొండారెడ్డి పల్లి ప్రభుత్వ పాఠశాలకు 1988 బ్యాచ్ పూర్వవిద్యార్థులు చేసిన సేవ నిజంగా ఆదర్శనీయం. అనేక తరాలకు అక్షరాల వెలుగును అందించిన తల్లి లాంటి బడికి తమ రుణాన్ని తిరిగి చెల్లించాలనే సంకల్పంతో పూర్వవిద్యార్థులు ముందుకు వచ్చారు. చదువుతో తమ జీవితాలకు బాటలు వేసిన ఆ పాఠశాలపై అపారమైన ప్రేమ, కృతజ్ఞత భావంతో మైక్ సెట్, బీర్వాను బహుకరించారు. ఈ సేవా కార్యక్రమంలో కే. కుమారస్వామి, జగన్ మోహన్ రెడ్డి, ఎన్. శశిధర్ రెడ్డి, పీ. అనిల్ కుమార్ రెడ్డి, కే. విజేందర్ జీ, సీ. రాజేశ్వర్ రెడ్డి, పీ. విజేందర్ రెడ్డి, ఎన్. ఆంజనేయులు, కే. నర్సిములు, కే. శ్రీకాంత్ జీ పాల్గొన్నారు. గ్రామీణ వాతావరణంలో చదువు ప్రారంభించి నేడు వివిధ రంగాల్లో స్థిరపడినప్పటికీ తమ బాల్యాన్ని, తమ బడిని మరువకపోవడం వారి వ్యక్తిత్వానికి నిదర్శనం. ఈ మైక్ సెట్ పాఠశాల కార్యక్రమాలు, జాతీయ పండుగలు, సాంస్కృతిక వేడుకలకు ఎంతో ఉపయోగపడనుంది. ఈ సేవ నేటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తోంది.


## దేశభక్తి నినాదాలతో మార్మోగిన తొమ్మిది రేకుల గ్రామ గణతంత్ర వేడుకలు

### జాతీయ జెండాను ఎగరవేసిన సర్పంచ్ బిసా కవిత కరుణాకర్ రెడ్డి



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిసా కవిత కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతం ఆలపించగా, కార్యక్రమానికి హాజరైన వారంతా దేశభక్తి భావంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కవిత కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశం గణతంత్ర దేశంగా అవతరించిన ఈ శుభ సందర్భాన్ని ప్రతి పౌరుడు గౌరవించుకోవాలని సూచించారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకొని, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధికి గ్రామస్థాయిలో ఐక్యత, క్రమశిక్షణ ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## గీతాంజలి లో ఘనంగా రిపబ్లిక్ డే ఉత్సవాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీనివాస్ నగర్ లోని గీతాంజలి విద్యానికేతన్ పాఠశాలలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాల వేసి పాఠశాల డైరెక్టర్లు టి.పద్మ, టి.అరుణ లు నివాళి అర్పించారు. జాతీయపతాకాన్ని పాఠశాల కరస్పాండెంట్ టీవీ అప్పారావు ఆవిష్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వేములపాడు గ్రామ వాసికి ఉత్తమ ఎంఎన్ఓ అవార్డు



యాడికి జనవరి 26 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల పరిధిలోని వేములపాడు గ్రామ నివాసి ఎం.లాల్ మహమ్మద్ చుక్కలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎం ఎన్ ఓ (కాంపౌండర్) గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆసుపత్రిలో తీవ్ర గాయాల పాలై వచ్చినవారికి కట్లు కట్టుటలోనూ మరియు గాయములను మాన్పించుటలోనూ మొదలగు పనులలోని ప్రతిభను గుర్తించి వైద్యాధికారులు ఉత్తమ ఎంఎన్ఓ గా ఎంపిక చేశారు. 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అనంతనగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి చేతులమీదుగా ఉత్తమ ఎంఎన్ఓ గా ప్రశంసా పత్రమును అందుకున్నారు. ప్రశంశా పత్రం అందుకున్న ఎంఎన్ఓ లాల్ మహమ్మద్ ని వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు జక్కుల మాధవ, వైద్య సిబ్బంది రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మొదటి అధనపు జిల్లా న్యాయమూజెండార్తి అవిష్కరణ

ఖమ్మం లీగల్, నేటి శుభోదయ ::: ఖమ్మం కోర్టు ప్రాగణంలో గురువారం 77వ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా మొదటి అధనపు జిల్లా న్యాయమూర్తి కె. ఉమాదేవి జాతీయ జెండాను అవిష్కరించిన అనంతరం న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం అత్యున్నమైనదని, రాజ్యాంగాని ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. ఆగస్టు 15 సందర్భంగా న్యాయవాదులకు నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విజేతలకు న్యాయమూర్తి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు, కార్యదర్శి గద్దల దిలిప్ కుమార్ , కార్యవర్గంతో పాటు సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు బారిగా హజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎంపీ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



ఏలూరు, నేటి శుభోదయ ::: భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, భారత రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ చిత్రపటానికి, మహాత్మా గాంధీ, నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కార్యాలయ సిబ్బంది, స్థానిక నేతలు, పలు పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం గొప్పది

### నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి
### నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో
### జాతీయ జెండాను ఆవిష్కరించిన రూరల్ ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 26 నేటి శుభోదయ: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం చాలా గొప్పదని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు.నగరంలోని కంటేశ్వర్ బైపాస్ లో గల నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ...ఎంతోమంది మహానుభావుల త్యాగాల వల్ల స్వాతంత్రం వచ్చిందని,స్వాతంత్రం వచ్చిన తర్వాత మన దేశాన్ని ఎలా పరిపాలించుకోవాలో అన్న నేపథ్యంలో మన భారతదేశానికి రాజ్యాంగం కావాలని,భారతదేశానికి రాజ్యాంగం రచించుకోవడం జరిగిందని,దీనికి చైర్మన్ గా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వ్యవహారించి మన దేశానికి సమాన హక్కులు,సమాన అవకాశాలు,సమాన అభివృద్ధిని చేసుకోవడానికి పెద్ద రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని అన్నారు.ఈరోజు రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు అని అన్నారు.స్వాతంత్ర సమరయోధులు మహాత్మా గాంధీ,నెహ్రూ వంటి నాయకులు ఎన్నోసార్లు జైల్లోకి వెళ్లారని,దేశాన్ని కాపాడుకున్నారని అన్నారు.ప్రస్తుతం మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్రం తెచ్చి,భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని అన్నారు.దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు మన తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నామని అన్నారు.నిజామాబాద్ రూరల్ ప్రజలకు జిల్లా ప్రజలకు,దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ డెలికెట్ శేఖర్ గౌడ్,జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు మునిపల్లి సాయరెడ్డి,బాగారెడ్డి,అమృత పూర్ గంగాధర్,పోలసాని శ్రీనివాస్,రాంచందర్ గౌడ్,ఉమ్మాజీ నరేష్,చంద్ర శేఖర్ రెడ్డి,జనార్దన్,తరుణ్,శేఖర్ రెడ్డి,అశోక్,అనిల్ రెడ్డి,ఆకాష్ రెడ్డి,హన్మాండ్లు,రమేష్ రెడ్డి,వెంకట్ రెడ్డి,నవీన్,రఘు,వినోద్ కుమార్,సంజీవ్ రెడ్డి,మహేందర్,మధు గౌడ్,వేణు గౌడ్,మల్లారం రమేష్,శిరీష,ప్రవళిక,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, నేటి శుభోదయ ::: 77వ భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు కలెక్టర్, క్యాంపు కార్యాలయంలోని మహాత్మాగాంధి విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ప్రెస్ క్లబ్-1 ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



బోనకల్,జనవరి 26: (నేటి శుభోదయ): మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్-1 ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పాత్రికేయులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన త్రివర్ణ పతకాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి ఆవిష్కరించి,రాజ్యాంగ నిర్మాతలకు,స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించారు.సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర,విలువలను కాపాడటంపై ఈ వేడుకలలో వేలాద్రి ప్రత్యేకంగా చర్చించారు,మండల ప్రజలకూ,అధికారులకు,ప్రజా ప్రతినిధులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు,రాజ్యాంగం అందించిన ప్రతిఫలాలను అందరికీ అందించేందుకు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు,అదే మనం భారత రాజ్యాంగానికి ఇచ్చే అసలైన గౌరవమన్నారు,ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు మందా సత్యనందం,సహాయ కార్యదర్శి యంగల గౌతం,ట్రెజరర్ షేక్ బాజీ షరీఫ్,వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ నాగుల్ మీరా,సీనియర్ పాత్రికేయులు ప్రెస్ క్లబ్ సభ్యులు కొణతాలపల్లి నాగేశ్వరరావు,గూగులోత్ మురళి,మాగి ముఖేష్,షేక్ మదర్ సాహెబ్,తగరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



నేటి శుభోదయ26 జనవరి పల్నాడు జిల్లా కారంపూడి : పల్నాడు బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణను స్కూల్ హెడ్మాస్టర్ శివ శేషారెడ్డి ఆధ్వర్యంలో జరిపించారు ముఖ్య అతిథులుగా హాజరైన విద్య కమిటీ చైర్మన్ బాలునాయక్ పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యుడు మోదిన్ షా పాల్గొన్నారు ఈ సందర్భంగా శివశేషారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికీ స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలు కావస్తుంది ఎంతో మంది మహా మహనీయులు ఈ జాతీయ పతాకం వెనుక ప్రాణాలు కోల్పోయిన వారు ఎంతో మంది ఉన్నారు వారి ప్రాణత్యాగాలు చేయబట్టే ఈరోజు మనము ఈ స్వేచ్ఛను అనుభవిస్తున్నామని ఆయన ఈ సందర్భంగా వివరించారు బ్రిటిష్ సామ్రాజ యాన్ని ఎంతోమంది మహనీలో ప్రాణాలను అర్పించి అందరికీ స్వేచ్ఛ ను అందించారు ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరస్వతి బాయ్ బాలు నాయక్ ,విద్య కమిటీ చైర్మన్ బాలు నాయక్, విద్యా కమిటీ వైస్ చైర్మన్ బ్రహ్మం, ఉపాధ్యాయ ఉపాధ్యాయ రాండ్లు, మరియు విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయోత్సవం చేశారు

# జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### సన్న వడ్లు పండించిన 39,475 రైతుల ఖాతాలో 113 కోట్ల 57 లక్షలు జమ
### 26 కోట్ల 31 లక్షల సబ్సిడితో 9 లక్షల 30 వేల గ్యాస్ సిలిండర్ లు సరఫరా
### 200 కోట్ల 53 లక్షల తో 2,46,855 గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా
### 162 కోట్ల 54 లక్షలతో మున్నేరు పాలేరు లింక్ కేనాల్ పనులు
### విద్యా, వైద్య శాఖల పని తీరు మెరుగయ్యేలా ప్రత్యేక కార్యాచరణ
### గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరించి తన సందేశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సన్న వడ్లు పండించిన 39 వేల 475 మంది రైతుల ఖాతాలలో 113 కోట్ల 57 లక్షల బోనస్ జమ చేశామని, 19 కోట్ల రూపాయల సబ్సిడీ మంజూరు చేసి ప్రస్తుత సంవత్సరం నూతనంగా మరో 8 వేల 636 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట విస్తరించినట్లు కలెక్టర్ తెలిపారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ క్రింద సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూతనంగా 55 వేల 494 రేషన్ కార్డులు జారీ చేయడం ద్వారా అదనంగా 2,16,543 మంది పేదలు రేషన్ ద్వారా సన్న బియ్యం పొందుతున్నారని, మహాలక్ష్మీ పథకం క్రింద జిల్లాలోని 2 లక్షల 43 వేల మంది లబ్దిదారులకు 9 లక్షల 30 వేల గ్యాస్ సిలిండర్లను 26 కోట్ల 31 లక్షల సబ్సిడితో 500 రూపాయలకే అందజేశామని, ఆర్టిసి బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడం ద్వారా 255 కోట్ల 97 లక్షల రూపాయలను ఆదా చేసినట్లు తెలిపారు. జిల్లాలో నిరుపేదలకు 16 వేల 523 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, ఇప్పటి వరకు లబ్ధిదారుల ఖాతాలలో 400 కోట్ల 72 లక్షల నిధులు జమ చేశాం. గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 200 యూనిట్లకు లోబడి విద్యుత్తును వినియోగిస్తున్న 2,46,855 మంది కుటుంబాలకు 200 కోట్ల 53 లక్షల సబ్సిడీ భరించి జీరో బిల్ జారీ చేశామని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలేరు లింక్ కాలువ ద్వారా పాలేరు రిజర్వాయర్ దిగువన ఉన్న ఎన్.ఎస్.పి. ఎడమ కాలువ, వైరా, లంకాసాగర్ ప్రాజెక్ట్, చిన్న నీటి వనరులలో సాగునీరు అందించే ప్యాకేజీ 15 పనులు పూర్తి కాగా ప్యాకేజీ 14, 16 పనులు పురోగతిలో ఉన్నాయని, సత్తుపల్లికి సాగునీరు అందించే సత్తుపల్లి ట్రంక్ పనులు (ప్యాకేజీ 9 అండ్ 10), కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. రఘునాథపాలెం మండలంలో 66 కోట్ల 33 లక్షలతో నిర్మించిన మంచుకొండ ఎత్తిపోతల పథకం ప్రారంభించామని, చింతకాని మండలంలో 2500 ఎకరాల ఆయకట్టు సాగునీరు అందించేందుకు కొదుమూరు వందనం సెకండ్ ఫేజ్ లిఫ్ట్ పనులు 35 కోట్ల 75 లక్షలతో చేపట్టినట్లు తెలిపారు. వృధాగా పోతున్న 50 నుంచి 60 టీఎంసీల మున్నేరు జలాలను వినియోగించుకుంటూ లక్షా 38 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, ప్రతి సంవత్సరం 120 కోట్ల విద్యుత్ భారం తగ్గించుకునేందుకు 4500 క్యూసెక్కుల సామర్థ్యంతో కూడిన మున్నేరు పాలేరు లింక్ కేనాల్ ను 162 కోట్ల 54 లక్షలతో చేపట్టామని అన్నారు. నిరుపేదలకు ఆరోగ్య భద్రత కల్పించే రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం క్రింద జిల్లాలో 29 వేల 578 మంది రోగులు 85 కోట్ల 52 లక్షల లబ్ది పొందారని అన్నారు. జిల్లాలో 38 ఆరోగ్య ఉప కేంద్రాలు, సత్తుపల్లి లోని 100 పడకల ఆసుపత్రి, కల్లూరు లోని 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తయ్యాయని, త్వరలో ఆ భవనాలను ప్రారంభించనున్నట్లు కలెక్టర్ అన్నారు. మధిరలో నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని ఇటీవలే డిప్యూటి సీఎం చేతుల మీదుగా ప్రారంభించుకున్నామని, వైరా, కూసుమంచి లలో 100 పడకల ఆసుపత్రులను నూతనంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల పఠన సామర్థ్యాలను పెంచేందుకు జిల్లాలో ప్రత్యేకంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని, ఫోనెటిక్స్ ద్వారా పదాలను గుర్తించడం, వ్యాక్యాలను సొంతంగా చదవడం లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి కొనసాగుతోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్. విధానం ద్వారా విద్యార్థుల సరాసరి హాజరు 85 శాతం, ఉపాధ్యాయుల హాజరు 87 శాతంతో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. ప్రభుత్వం నూతన భవన నిర్మాణం కోసం కూసుమంచి జూనియర్ కళాశాలకు 5 కోట్ల 50 లక్షలు, సిరిపురం జూనియర్ కళాశాలకు 5 కోట్లు, అదనపు తరగతి గదుల నిర్మాణానికి మధిర జూనియర్ కళాశాలకు 4 కోట్లు, ముదిగొండ జూనియర్ కళాశాలకు కోటి 76 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద ఎర్రుపాలెం మండలం రాజులపాలెం గ్రామం, కల్లూరు మండలంలోని చిన్న కోరుకోండి గ్రామంలో మహిళా సంఘాల ద్వారా 2 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఉత్పత్తి ప్రణాళికలు చేపట్టామని, జిల్లాలోని బోనకల్ మండలంలోని 22 గ్రామాలలో పూర్తి స్థాయిలో సోలార్ ద్వారా విద్యుత్ సరఫరా చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలోని ములుగుమాడు గ్రామం రీ సర్వే జరిపి 848 మంది రైతులకు వ్యక్తిగతంగా భూమి రేఖాంశాలు, అక్షాంశాలతో మ్యాప్స్ తయారుచేసామని, జిల్లా వ్యాప్తంగా 306 మంది లైసెన్స్ సర్వేయర్ లుగా నియమితులయ్యారని తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాలో ప్రస్తుత సంవత్సరం లక్షా 18 వేల కుటుంబాలకు 79 కోట్ల 19 లక్షలు ఖర్చు చేసి ఉపాధి చేకూర్చడం ద్వారా సాంప్రదాయ నీటి వనరుల పునరుద్దరణ, సిసి రోడ్ల నిర్మాణం, పిల్ల కాలువలు, ఇతర కాలువల పూడిక తీత పనులు పూర్తి చేసామన్నారు. 10 వేల 714 సంఘాలకు 1 వేయి 158 కోట్ల 74 లక్షలు బ్యాంకు లింకేజ్ రుణాలను పంపిణీ చేసామని అన్నారు ఇందిరా మహిళా డెయిరీ పైలెట్ ప్రాజెక్టు క్రింద స్వయం సహాయక సంఘ సభ్యులకు 80 శాతం సబ్సిడీతో ఒక్కొక్కరికి 2 పాడి గేదేల చొప్పున పంపిణీ చేయుటకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని అన్నారు. వడ్డీ లేని రుణాల పథకం క్రింద పట్టణ ప్రాంతంలోని 936 మహిళా సంఘాల సభ్యులకు 3 కోట్ల 96 లక్షల వడ్డి లేని రుణాలు అందించామని అన్నారు. ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా అందించిన శిక్షణ కారణంగా జిల్లాలో ఉన్న 173 మంది నిరుద్యోగ యువతీ, యువకులు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారని అన్నారు. జిల్లాలో పోడు పట్టాలు పొందిన గిరిజన 11 వేల 786 మంది రైతులకు గల 27 వేల 447 ఎకరాలలో ఇందిర సౌర గిరి జల వికాసం పథకం క్రింద రాబోయే 5 సంవత్సరాల పరిధిలో సౌర పంపు సెట్, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు చేయుటకు కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు. కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథకాల క్రింద ఆడపిల్లల వివాహాల నిమిత్తం ప్రభుత్వం 2025-26 సంవత్సరంలో ఇప్పటి వరకు 3 వేల 752 మంది లబ్దిదారులకు 37 కోట్ల 59 లక్షల 36 వేల రూపాయలను, జిల్లాలోని 4 వేల 893 కార్మికులకు వివిధ పథకాల క్రింద 22 కోట్ల 26 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించామని అన్నారు. రూ 155 కోట్లతో ఖమ్మం మిర్చి మార్కెట్ యార్డును మోడల్ గా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ చేపట్టామని, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులను ప్రభుత్వం 19 కోట్ల 90 లక్షలతో నిర్మించినట్లు తెలిపారు. నూతనంగా మత్కెపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటిని ఏర్పాటు చేశామని, నాబార్డ్ సహకారంతో 60 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 15 కొత్త గోదాములను నిర్మిస్తున్నామని అన్నారు. జిల్లాలోని 2003 మంది మల్టిపర్పస్ వర్కర్లకు ప్రభుత్వంచే ప్రమాద భీమా కల్పించామని అన్నారు. గ్రామ పంచాయతీలకు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించి, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు పంచాయతీల పరిపాలనపై ప్రత్యేక శిక్షణ అందించామని అన్నారు. ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 180 కోట్లతో మున్నేరు నదిపై తీగల వంతెన నిర్మాణ పనులు, 130 కోట్లతో వైద్య కళాశాల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. 140 కోట్లతో 10 రెండు వరుసల రహదారులను, నాలుగు వరుసల రహదారులుగా విస్తరించామని అన్నారు. ప్రభుత్వ ఐటిఐ ఖమ్మంలో 31 కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటిసి) నిర్మించామని జిల్లాకు మరొక నాలుగు ఏటీసీ సెంటర్లు మధిర, తిరుమలాయపాలెం, ఏన్కూర్, సత్తుపల్లిలలో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఖమ్మం వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో 4 కోట్ల అంచనా వ్యయంతో కొత్త సైక్లింగ్ ట్రాక్ లు, బ్యాటరీ వాహనాలు, పార్క్ సదుపాయాలు, ఓపెన్ జిమ్ విస్తరణ, సోలార్ పార్కింగ్ పనులు చేపట్టామని అన్నారు. అమృత్ పథకం క్రింద 229 కోట్లతో ఖమ్మం నగరంలో చేపట్టిన



మంచి నీటి సరఫరా పనులు తది దశలో ఉన్నాయని తెలిపారు. టి.యూ.ఎఫ్.ఐ.డి.సి. క్రింద మధిర మున్సిపాల్టీలో 128 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ పనులు, ఎస్.డి.ఎఫ్. క్రింద 140 కోట్లతో మధిరలో వరద ముంపునకు శాశ్వత పరిష్కారం కోసం రిటైనింగ్ వాల్, అమృత్ పథకం క్రింద 17 కోట్ల 9 లక్షలతో మధిర పట్టణంలో నూతన వాటర్ ట్యాంకర్ల పనులు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా, వెలుగు మట్ల అర్బన్ పార్క్ వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టామని, జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అటవీ పార్క్, కాటేజీ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నా యని, 29 కోట్లతో ఖమ్మం ఖిలా రోప్ వే, పాలేరు లేక్ పార్క్, నేలకొండపల్లి బౌద్ధ స్తూపాల అభివృద్ధి, మధిర పెద్ద చెరువు, మామునూరు పేట చెరువు వద్ద పర్యాటక వసతుల కల్పనకు పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీసు పరేడ్ గ్రౌండ్ కు విచ్చేసిన స్వాతంత్ర్య సమరయోధులను జిల్లా కలెక్టర్ కలిసి ఘనంగా సన్మానించారు.

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పరేడ్ గ్రౌండ్ లో పందిళ్లపల్లి పిఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్., హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్, నయాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకొనగా, సంభాని నగర్ జిపిఎస్., కొత్తగూడెంకు చెందిన ఎంపీపీఎస్ విద్యార్థినీ, విద్యార్థులు సంయుక్తంగా జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లాలోనీ ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న ఎవ్రీ చైల్డ్ రీడ్ ఇంగ్లీష్ వన్ హవర్ ఎవ్రీ డే అంటూ ప్రదర్శించిన కళాప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకొని ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న ఈసిఆర్ కార్యక్రమం విశిష్టతను తెలియజేసింది. డిఆర్డిఏ, అటవీ శాఖ, ఎన్పిడిసిఎల్ ద్వార చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ రూపొందించిన శకటాలను ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం జిల్లా కలెక్టర్ ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసి ప్రభుత్వ శాఖలు తెలంగాణ పునరుద్ధనీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ కార్పొరేషన్ ఇందిరా మహిళా శక్తి ఉత్పత్తులు, జిల్లా విద్యా శాఖ, గిరిజన సంక్షేమం, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, గురుకులాలు, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఎన్పిడిసిఎల్, డిఆర్డిఏ., వ్యవసాయ, ఉద్యాన వన శాఖలచే ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ పద్మశ్రీ, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద్ రావు, జెడ్పీ సి ఈ ఓ దీక్షా రైనా, ఫ్రీడం ఫైటర్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు, అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడి ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) లో ఘనంగా జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...




నేటి శుభోదయ26 జనవరి పల్నాడు జిల్లా కారంపూడి : జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వైద్యాధికారి కె ,రమ్య , లక్ష్మీ మౌనిక దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు మరియు బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవించాలని వైద్యాధికారి రమ్య అన్నారు. సోమవారం కారంపూడి పీహెచ్సీ వైద్య కేంద్రశీ లో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వైద్యాధికారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు పంగులూరి అంజయ్య గౌరవ వందనాన్ని స్వీకరించి, పిహెచ్సి సిబ్బందులకు విద్యార్థులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపా మరియు చిన్నారులకు మిఠాయిలు పంచి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పంగులూరి అంజయ్య మాట్లాడుతూ..., అనేక మంది స్వతంత్ర సమరయోధుల సుదీర్ఘ పోరాటం ఫలితంగా భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. పరాయి పాలన నుండి విముక్తి పొందిన అనంతరం, దేశ పరిపాలన కోసం స్వంత రాజ్యాంగం అవసరమని గుర్తించి రాజ్యాంగ ముసాయిదా కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు. ఆ కమిటీ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని రూపొందించిందని గుర్తు చేశారు. ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అందించడమే లక్ష్యంగా రూపొందించబడిన భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి వెన్నెముక వంటిదని పేర్కొన్నారు. ఈ రాజ్యాంగం 1950 జనవరి 26వ తేదీన అమలులోకి వచ్చిందని, అప్పటి నుండి భారతదేశం సంపూర్ణ ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవతరించిందన్నారు. ఈ చారిత్రక ప్రాముఖ్యత కారణంగానే ప్రతి ఏడాది జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ కే .రమ్య , డాక్టర్ లక్ష్మి మౌనిక, హెల్త్ అసిస్టెంట్, లాలు నాయక్, స్టాఫ్ నర్స్, పద్మ , ఫార్మసిస్ట్ శివశంకర్,ఏఎన్, యం.లు, రమాదేవి బాయ్, నాగమణి, అరుణ, శ్రీలక్ష్మి,ఆశ వర్కర్లు విద్యార్థిని విద్యార్థులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మున్నూరు కాపులకు అన్ని విభాగాల్లో ప్రాధాన్యత ఇవ్వాలి

### మున్నూరుకాపు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు 2026 డైరీని ఆవిషరించిన ప్రముఖులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: మున్నూరు కాపులకు అన్ని విభాగాల్లో ప్రాధాన్యత ఇవ్వాలి అని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ డిమాండ్ చేశారు. ఖమ్మం అర్బన్ మండలం పుట్టకోట దగ్గరలోని పివిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ మున్నూరుకాపు ప్రభుత్వ ఉద్యోగ ,విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన 2026 నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం లో ఆయన అతిథి గా పాల్గొని డైరీ ఆవిష్కరించి మాట్లాడారు.మున్నూరు కాపులకు ఖమ్మం నియోజకవర్గం లో ప్రాధాన్యత కలిగిన పోస్టులు కల్పించడం లేదని ఆవేదన చెందుతున్నారని త్వరలో జరిగే ఎన్నికల్లో వారి సత్తా చూపేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాల శ్రీనివాస్ మట్లాడుతూ



ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది ఉన్నారని,మున్నూరుకాపు కులస్తులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని అన్నారు.అలాగే మున్నూరుకాపు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వారి సమస్యలు పరిష్కరించేందుకు మా సంఘం ముందు ఉంటుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాల శ్రీనివాస్ అన్నారు. రాబోయే రోజుల్లో మున్నూరుకాపులు తమ ప్రభావాన్ని చూపాలని వారు పిలునిచ్చారు. డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పెద్ద బోయిన నాగరాజు, కర్నాటి సోమయ్య,నిర్మల సూరిబాబు,మేకల బిక్షమ్మయ్య,ఏనుగుల రాజు పటేల్,సత్యనారాయణ పటేల్.పసుపులేటి శ్రీనివాస్,పగడాల రాంప్రసాద్,రాకం శ్యామ్ బాబు ,శారద రంగా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్న సిహెచ్ఓ కె.మల్లయ్య



నేటి శుభోదయ26 జనవరి పల్నాడు జిల్లా కారంపూడి :గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ కృతికా శుక్ల చేతులమీదుగా పురస్కారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిర్వహించిన అధికారిక వేడుకల్లో ఉత్తమ సేవలందించిన సిహెచ్ఓ మల్లయ్యకు జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆమె చేతులమీదుగా మల్లయ్య కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. వైద్యశాఖ పిహెచ్సి కారంపూడిశాఖ పరిధిలో ఉన్న హెల్త్ సెంటర్లో వైద్యంపై అవగాహన సదస్సులు అమలు, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ, పరిపాలనా పనుల్లో సమర్థవంతమైన సేవలందించినందుకు ఆయనను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. కారంపూడి పీహెచ్సీ గ్రామాల స్థాయి మండల ప్రజలకు అందుబాటులో ఉండి, గ్రామీణ వైద్య కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేసినందుకు ఈ గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. ఈ పురస్కారం అందుకున్న సందర్భంగా కే మల్లయ్య సిహెచ్ఓ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన జిల్లా ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి వైద్య అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ చక్ర సిమెంట్ కర్మాగారంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు



నేటి శుభోదయ26 జనవరి పల్నాడు జిల్లా కారంపూడి : 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని కారంపూడి కేంద్రంలోని శ్రీ చక్ర సిమెంట్ కర్మాగారంలో ప్లాంట్ ఇంచార్జ్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలను సోమవారం నిర్వహించారు. వీరుల త్యాగాలపై నిర్మితమైన స్వేచ్ఛా భారతం మన గర్వానికి ప్రతీక.రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, విలువలు ప్రతి పౌరుడి బాధ్యతగా మారాలి. సత్యం, అహింస, సమానత్వంతో ప్రజాస్వామ్యాన్ని కాపాడే సంకల్పమే నిజమైన దేశభక్తి. ప్రతి భారతీయుడి జీవితంలో గౌరవం, న్యాయం, అభివృద్ధి నిలవాలి.అటువంటి వెలుగొందే భారతదేశం కోసం మనమంతా కలసి ముందుకు సాగుదాం. భారతదేశం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని, ప్రతి పౌరుడి జీవితంలో గౌరవం, సమానత్వం నిలవాలని కోరుకుంటూ... కోరారు అనంతరం ప్లాంట్ ఇంచార్జ్ రాజేంద్రప్రసాద్ శ్రీ చక్ర సిమెంట్ కర్మాగారంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకమును ఆవిష్కరించారు. కర్మాగారంలో పనిచేస్తున్న సిబ్బందికి గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

# నేటి విద్యార్థులే రేపటి దేశ నిర్మాతలు

### దేశ పరిరక్షణకు భాగస్వామ్యం కావాలి. ప్రిన్సిపల్ నరేందర్

### యూనిక్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



షాద్ నగర్, నేటి శుభోదయ: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని యూనిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ నరేందర్, అనురాధ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.విద్యార్థులు మహనీయుల వేషధారణ ప్రదర్శనతో, దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాల ద్వారా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభదినం దేశ చరిత్రలో అత్యంత కీలక ఘట్టమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నరేందర్ మాట్లాడుతూ...భారత రాజ్యాంగం మనకు హక్కులతో పాటు బాధ్యతలను కూడా ప్రసాదించింది. సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే విలువలే మన ప్రజాస్వామ్యానికి పునాది. విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి, నైతిక విలువలతో ఎదగాలి. దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. అనురాధ మాట్లాడుతూ...గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయుడిలో జాతీయ గర్వాన్ని నింపే పర్వదినం. విద్యార్థులు మహనీయుల ఆదర్శాలను అనుసరించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. న్యూ పవర్ కుంపు కరాటి ప్రదర్శనాలతో నేటితరం బాల బాలికలను రక్షించుకోవడంలో కీలకంగా మారుతుందని, అలాంటి శిక్షణ తరగతులను పాఠశాలలో భాగస్వామ్యం చేయడం అభినందనీయమని తల్లిదండ్రులు ప్రశంసించారు. విద్యతోపాటు క్రీడాకారుల రంగాలలో ఎదిగే విధంగా చదరంగం శిక్షణ తరగతులతో ఆలోచన ఆత్మక పరిజ్ఞానం పెంపొందించేలా అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ స్కూల్ ఇంచార్జ్, ఉపాధ్యాయులు , జివిఆర్ . రమేష్ డాన్స్ మాస్టర్ , విద్యార్థులు, న్యూ పవర్ కుంపు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ (బ్రూస్ లీ) చదరంగం మాస్టర్ వానరాశి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆరోగ్య సేవల నిర్వహణలో విశిష్ట ప్రతిభ

### జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఎంపిక



ఖమ్మం, నేటి శుభోదయ ::: 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ విభాగాల అధికారుల ఉత్తమ సేవల ఎంపికలో భాగంగా, ప్రజారోగ్య సేవల్లో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు డాక్టర్ రాజశేఖర్ గౌడ్ (డిసిహెచ్ఎస్ -- జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి) జిల్లా ఉత్తమ జిల్లా వైద్యాధికారిగా ఎంపికై ఘనత సాధించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా నిరంతరం సేవలందిస్తూ, ప్రభుత్వ ప్రజారోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించినందుకు ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా అనుదీప్ దురిశెట్టి ఖమ్మం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఉత్తమ జిల్లా వైద్యాధికారి అవార్డును స్వీకరించారు. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి జిల్లా ఆసుపత్రుల వరకు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో జిల్లా వైద్య శాఖ సమర్థంగా పనిచేస్తోందని కలెక్టర్ ఈ సందర్భంగా ప్రశంసించారు. అవార్డు స్వీకరించిన అనంతరం డాక్టర్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా పని చేస్తూ అందించిన సేవలకు ఈ గుర్తింపు లభించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఈ అవార్డు భవిష్యత్తులో మరింత నిబద్ధతతో, బాధ్యతాయుతంగా ప్రజారోగ్య సేవలను విస్తరించేందుకు తనకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.

## ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, నేటి శుభోదయ ::: 77వ భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

### కలెక్టరేట్ లో జాతీయ పతాకావిష్కరణ చేసిన అదనపు కలెక్టర్





ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించుకున్న తర్వాత దేశం రాజ్యాంగాన్ని రచించుకొని 26 జనవరి, 1950 న అమలులోకి తెచ్చుకొని ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా రూపుదిద్దుకుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా అధికారులు అందరు కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించామని, రాబోయే మునిసిపల్ ఎన్నికలు అలాగే సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలపై అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో, చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చే ఖాన్ కు ఉత్తమ అవార్డు



**ఖమ్మం, నేటి శుభోదయ ::: 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన అదనపు పౌరసంబంధాల అధికారి ఎండి. అయూబ్ ఖాన్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నుండి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.**

## టీజీవో భవనంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: 77వ రిపబ్లిక్ డే సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో టీజీవో భవన్ నందు అధ్యక్ష, కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి అధ్యక్షతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కొంగర మాట్లాడుతూ ఎందరో స్వతంత్ర సమరయోధుల త్యాగ ఫలితంగా భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని తరువాత భారతదేశానికి ఒక రాజ్యాంగాన్ని రచించి దానిని అమలులోకి తీసుకువచ్చి నేడు సర్వసత్వక గణతంత్ర రాజ్యాంగ ప్రపంచ దేశాలలో అతిపెద్ద ప్రజాస్వామ్యంగా భారతదేశ అవతరించిందని కొని ఆడారు. స్వాతంత్ర్య సమరయోధులను భారత రాజ్యాంగ నిర్మాణ కర్తలకు అభినందనలు తెలియజేశారు. వందేమాతరం నినాదం స్వతంత్ర ఉద్యమానికి పునాది అని వందేమాతర గేయం రచించి నేటికీ 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో మహిళ కార్యదర్శి పి సుధారాణి, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ తెలంగాణ అగ్రి డాక్టర్స్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాలాజీ టీజీవో రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి ప్రిన్సిపల్ విజయ కుమారి, అరుణ జ్యోతి, శాంతి కుమారి, బి.కృష్ణార్జునరావు, జల్లి పుష్ప రాజు, మోదుగు వెంకటేశ్వర్లు, బి మోహన్, తిరుపతిరావు, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజన్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



యాడికి 26 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని విజన్ విద్యాసంస్థల్లో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిపారు.గణతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని విజన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ విశ్వనాథ్ ఆహ్వానం మేరకు జన విజ్ఞాన వేదిక కార్యదర్శి జూటూరు అబ్దుల్ రజాక్ మొదటగా జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం రాజ్యాంగ పితామహులు డా. బిఆర్. అంబేద్కర్ చిత్రపటానికి జన విజ్ఞాన వేదిక జాతీయ నాయకులు ఇస్మాయిల్ పూలమాలలు వేసి ఆయన చేసిన కృషిని విద్యార్థులకు వివరిస్తూ మన రాజ్యాంగాన్ని తయారు చేయడం కోసం అనేక దేశాలు తిరిగి ఎంతో శ్రమకోర్చి అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని తయారు చేయడం జరిగింది అని స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మనకు అత్యుత్తమ విధానాలతో కూడిన జీవన విధానం ను అమల్లోకి వచ్చేలా కృషి చేసిన మహనీయులను అందరినీ స్మరించుకోవడం జరిగింది అలాగే విద్యార్థులు జీవితంలోఏ విధంగా రాణించాలో సూచనలు రజాక్, ఇస్మాయిల్ మాటల రూపంలో, గాయకుడు రామదాసు పాటల రూపంలో వివరించి విద్యార్థులను ఉత్తేజ పరిచారు.అలాగే వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకి బహుమతులు సర్టిఫికెట్స్ అందించారు. వేదిక్ మాథ్స్ నందు ప్రపంచ వ్యాప్తంగా మూడు వరల్డ్ రికార్డ్స్ సాధించిన భవ్య శ్రీ, వర్షితా భాయ్, జాహ్నవి లను అలాగే ఇంటర్ నేషనల్ ఛాంపియన్స్ గా నిలిచిన హేమశ్రీ, బిందు శ్రీ, మోక్షిత్ లను మరియు ఉపాధ్యాయులు మాథ్స్ టీచర్ అనిల్, వ్యాయమ ఉపాధ్యాయులు ప్రసాద్, నాట్య శిక్షకులు శోభ లను సన్మానించి అభినందించారు.అలాగే ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఇస్మాయిల్ ని రజాక్ ని, అర్షద్ ని, రామదాసు ని సన్మానించి విజన్ ఉపాధ్యాయ బృందం వారికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం విజన్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో విజన్ స్కూల్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు....



# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో 'ఉత్తమ కోచ్'గా సాంబమూర్తికి పురస్కారం

### జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఖమ్మం నగరంలోని స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం టేబుల్ టెన్నిస్ కోచ్ సాంబమూర్తి 'ఉత్తమ కోచ్' పురస్కారాన్ని అందుకున్నారు. క్రీడారంగంలో ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా, సోమవారం జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును, ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. క్రీడాకారులకు అత్యుత్తమ శిక్షణ అందిస్తూ, వారిని రాష్ట్ర మరియు జాతీయ స్థాయికి తీర్చిదిద్దు తున్నందుకు గాను సాంబమూర్తి ని ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడా అధికారి (డివైఎస్ఓ) సునీల్ కుమార్ రెడ్డి సాంబమూర్తిని ప్రత్యేకంగా అభినందించారు. ఆయన నిబద్ధత యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అలాగే, జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్, సభ్యులు, క్రీడాకారులు సాంబమూర్తికి శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# భారత రాజ్యాంగం గొప్పది

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్

### వైరా కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్




వైరా, నేటి శుభోదయ ::: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం చాలా గొప్పదని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూఎంతోమంది మహానుభావుల త్యాగాల వల్ల స్వాతంత్రం వచ్చిందని,స్వాతంత్రం వచ్చిన తర్వాత మన దేశాన్ని ఎలా పరిపాలించుకోవాలో అన్న నేపథ్యంలో మన భారతదేశానికి రాజ్యాంగంకావాలని,భారతదేశానికి రాజ్యాంగం రచించుకోవడం జరిగిందని,దీనికి చైర్మన్ గా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్వ్యవహారించి మన దేశానికి సమాన హక్కులు,సమాన అవకాశాలుసమాన అభివృద్ధిని చేసుకోవడానికి పెద్ద రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని అన్నారు.ఈరోజు రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు అని అన్నారు.స్వాతంత్ర సమరయోధులు మహాత్మా గాంధీ,నెహ్రూ వంటి నాయకులు ఎన్నోసార్లు జైల్లోకి వెళ్లారని,దేశాన్ని కాపాడుకున్నారని అన్నారు.ప్రస్తుతం మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్రం తెచ్చి,భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని అన్నారు.దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు మన తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు,దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 127 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన

### ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

### వివిధ మండలాలకు చెందిన వారికి రూ.35లక్షల మేరకు లబ్ధి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేద, మధ్యతరగతి ప్రజలను ఆదుకు నేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం 127 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను మంజూరు చేసింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల తన క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రఘురాంరెడ్డి వీటిని పంపిణీ చేశారు. తద్వారా వివిధ మండలాలకు చెందిన వారికి మొత్తం రూ. 35 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం జాప్యానికి తావు లేకుండా సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేస్తోందని తెలిపారు. ఇప్పటికే వేలాది మంది లబ్ధి పొందారని, అర్హులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కమర్తపు మురళి, కొప్పుల చంద్రశేఖర్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ మరియు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



యాడికి జనవరి 26 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండల కేంద్రంలోని మెయిన్ బజార్లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. లయన్స్ క్లబ్ మరియు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాడికి సీఐ ఆర్ శ్రీనివాసులు హాజరు కావడం జరిగింది. మొదటగా జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం సీఐ ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం అనేది మనకు రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా జరుపుకుంటామని , 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించిన 1950వ సంవత్సరం జనవరి 26న అమలులోకి తీసుకురావడం జరిగిందని, ఈ రాజ్యాంగం వల్ల పౌరులకు కల్పించాల్సిన మౌలిక వసతులు మరియు జాతి మత భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించడం వంటి పలు అంశాలు రాజ్యాంగంలో పొందుపరచడం జరిగిందని దీనివల్లే మనం స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించగలుగుతున్నామని తెలిపారు. అనంతరం అక్కడున్న వారందరికీ చాక్లెట్లు పంచి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చందగాని దృవనారాయణ, మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ, సభ్యులు ఎస్. నాగరాజు, ఎన్. చంద్రశేఖర్, రవికుమార్, గాంధీజీ స్కూల్ రామ మోహన్, సాకరే శంకరప్ప, తదితరులు పాల్గొనడం జరిగింది..

# పుట్టిన గడ్డపై జాతీయ పతాకం ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి



నేటి శుభోదయ నందికొట్కూరు.: నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రి గ్రామం తను పుట్టిన గడ్డపై టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి మువ్వన్నెల జెండా ఎగురవేసి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం పాత ముచ్చుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మాజీ శాసనసభ్యులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, గ్రామ ప్రజలతో కలిసి వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది మహనీయుల త్యాగఫలితం, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి మహనీయుల త్యాగాలను నేటి తరం వారు స్మరించుకుంటూ, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామానికి చెందిన, పెద్దలు, యువకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కొక్కిరేణి హైస్కూల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది



తిరుమలాయపాలెం జనవరి 26 (నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణి గ్రామ మాజీ సర్పంచ్ కీర్తిశేషులు గుగ్గిళ్ళ వీరయ్య గారు మరియు వారి సతీమణి కీర్తిశేషులు గుగ్గిళ్ళ అచ్చమ్మ గారి జ్ఞాపకార్థం వారి మనవడు జిన్నేక రాంబాబు( టీచర్) వారి కుమారుడు గుగ్గిళ్ళ అశోక్ మరియు కుటుంబ సభ్యులు ప్రోత్సహంతో కొక్కిరేణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సందర్భంగా హై స్కూల్ హెచ్ఎం సీతారామరెడ్డి ఉపాధ్యాయులు మరియు, గ్రామ సర్పంచ్ కర్నాటి రాజేంద్రప్రసాద్ చేతులు మీదుగా ఉప సర్పంచ్ చిర్రారాములు మాజీ సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు సమక్షంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు సమయంలో రచించటం చేయటం జరిగింది భారత రాజ్యాంగం గ్రంథన్ని బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ గంట నిర్మల కృష్ణ,మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్, గద్దల మన్మధరావు, గద్దల కళ్యాణి, గుంతెటి విజయ, గుంతెటి సుజాత, పోలుపొంగు వెంకటేశ్వర్లు, గద్దల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



యాడికి జనవరి 26 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక:మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన చేసిన సేవలు కొనియాడారు.1950 జనవరి 26వ తేదీ రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటి కి దాదాపు 77 సంవత్సరాలు పూర్తి అయింది. రాజ్యాంగంలో పొందుపరిచిన ఓటు హక్కుతో ఈరోజు సమాజంలో మనకు ఇంత గౌరవం దక్కింది. మహిళలకు ఆస్తి హక్కు గానీ రాజకీయ హక్కు ఇలా ప్రతి ఒక్కరికి అప్పుడు కనిపించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నీ ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యాడికి మండలం విద్యాశాఖ అధికారి 2 రాధాకృష్ణ , పండు శ్రీరాములు,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు మాదిగ, అధికార ప్రతినిధి చిటికల చిరంజీవి మాదిగ, ఉపాధ్యక్షుడు నల్లప్ప మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నరసింహులు మాదిగ, కుళ్లాయప్ప మాదిగ, వెంకట రాముడు మాదిగ,జక్కన్న మాదిగ,డేవిడ్ హై స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

# ఘనంగా గణతంత్రం దినోత్సవ వేడుకలు

**రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలి.**

**మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్.**



ఏన్కూర్, నేటి శుభోదయ:: ఏన్కూర్ మండల వ్యాప్తంగా వివిధ కార్యాలయాలలో, వివిధ స్కూళ్ల లో గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏన్కూర్ ఎస్సై సంధ్య, మండల రెవెన్యూ కార్యాలయంలో తాహ సిల్దారు శేషగిరిరావు, ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ , మార్కెట్ లో లచ్చిరాం నాయక్, ఏవో నరసింహారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా లచ్చిరాం నాయక్ మాట్లాడుతూ.... గణతంత్ర దినోత్సవం కేవలం ఒక పండుగ మాత్రమే కాదు అని పవిత్రమైన రోజు అని, రాజ్యాంగం కల్పించిన సమానత్వ ఫలాలను మనం ఈనాడు అనుభవిస్తున్నామని, రాజ్యాంగ విలువలను కాపాడటం, దేశ సమైక్యతను కాపాడటం కులమత భేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా దేశ ఐక్యత కోసం పాటు పడటం మన గురుతర బాధ్యతని ఆయన అన్నారు. అనంతరం జిల్లా పరిషత్, కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు గేమ్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్ చేతులమీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా పరిషత్తు పాఠశాలలో బహుమతులు మేడ ధర్మారావు విజేతలకు స్పాన్సర్ చేశారు. వివిధ స్కూళ్ల లో విద్యార్థులు మిలటరీ వేషధారణలో ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మేడ ధర్మారావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, బగ్గు నాయక్, మొగిలి నాగరాజు, వివిధ స్కూల్ ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలి పద్మకృష్ణ


**మాణిక్యమ్మ కూడా గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 26:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని మాణిక్యమ్మగూడా గ్రామంలో.. గ్రామ సర్పంచ్ పద్మ కృష్ణ ఆధ్వర్యంలో.. గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది.. సర్పంచ్ పద్మకృష్ణ మాట్లాడుతూ... దేశ పౌరులందరికీ అన్ని రంగాలలో సమాన అవకాశాలు దక్కుతున్నాయి అంటే అది రాజ్యాంగ కల్పించిన గొప్పతనమైన అని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలలో మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ రాజ్యాంగ విలువలు పౌర హక్కులు కర్తవ్యాలు ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగ ప్రాముఖ్యతను ఆయన వివరించారు ఈ యొక్క కార్యక్రమంలో.. సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ దేవరంపల్లి దయాకర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ ఛైర్మెన్ వెంకటేశ్వర్ రెడ్డి, మరియు పంచాయతీ కార్యదర్శి భాస్కర్ వార్డు మెంబర్లు అంగన్వాడి టీచర్స్ గ్రామ సంఘం మహిళలు అంబేద్కర్ సంఘం యువకులు మాజీ సర్పంచులు మాజీ ఉప సర్పంచులు మాజీ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ప్రజాస్వామ్య విలువలే దేశానికి పునాది దేశపాగ నరసింహా

**నందు పల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 26:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందిపల్లి గ్రామ సర్పంచ్ గ్రామపంచాయతీ ఆఫీస్ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ... రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి పునాది అని అన్నారు 200 సంవత్సరాల బ్రిటిష్ పాలన నుంచి దేశాన్ని విముక్తి చేయడానికి అనేక మంది స్వతంత్ర సమరయోధులు ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు స్వతంత్రం సాధించిన తర్వాత దేశాన్ని సరైన దిశలో నడిపించేందుకు రాజ్యాంగం అవసరమైందని అందుకోసం 247 మంది సభ్యులతో భారత రచన కమిటీ ఏర్పడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రాజ్యాంగం రూపొందించబడిందని తెలిపారు ప్రతి పౌరుడికి హక్కులు స్వేచ్ఛాలను కల్పించే విధంగా భారత రాజ్యాంగం రచించబడిందని చెప్పారు నేడు మనం స్వేచ్ఛగా మాట్లాడగలుగుతున్నామంటే రాజ్యాంగం ఇచ్చిన హక్కుల కారణమని పేర్కొన్నారు ఇతర దేశాల రాజ్యాంగాలతో పోలిస్తే భారత రాజ్యాంగంలో సవరణలకు అవకాశం ఉండటమే దాని ప్రత్యేకత వివరించారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ షేక్ ఎజాస్, వార్డు సభ్యులు మరియు పంచాయతీ కార్యదర్శి జానయ్య పి నిరంజన్ మండల పరిషత్ స్కూల్ అంగన్వాడి టీచర్స్ గ్రామ యువకులు పెద్దలు యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# ఏదులాపురం మున్సిపాలిటీని రోల్ మోడల్‌గా తీర్చుదిద్దుతా

**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**అర్హులైన ప్రతి పేదవానికి ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు**

**ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలో రూ. 2.5 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**



ఖమ్మం, ఏదులాపురం, నేటి శుభోదయ ::: రాబోయే రోజుల్లో ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన (రోల్ మోడల్) మున్సిపాలిటీగా తీర్చుదిద్దడమే తన లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో సుమారు రూ. 2.5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సి.సి. రోడ్లు, డ్రైనేజీ పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపనలు చేశారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రివర్యులు, కోట నారాయణపురంలో రూ. 22.6 లక్షలతో సి.సి. డ్రైను నిర్మాణానికి, ఎస్సీ, బీసీ కాలనీలో రూ. 72 లక్షల వ్యయంతో అంతర్గత సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే గుదిమళ్ళలో రూ. 44.55 లక్షలతో, ఇందిరమ్మ కాలనీ-1లో రూ. 75.85 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. వీటితో పాటు నంద్యాతండాలో రూ. 26.55 లక్షల వ్యయంతో డ్రైన్లు, జంగాల కాలనీలో రూ. 14.10 లక్షలతో సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే పూర్తి బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు తెలిపారు. పేదవాని కష్టం తెలిసిన ప్రభుత్వం తమదని, అందుకే అర్హులైన ప్రతి పేదవానికీ ఇళ్లతో పాటు ఇళ్ల స్థలాలు కూడా ఇస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు కింద రూ. 10 వేలు మాత్రమే ఇస్తే, తమ ప్రభుత్వం రైతు భరోసా కింద రూ. 12 వేలు అందిస్తూ రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల దీవెనలు తమ ప్రభుత్వంపై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: 77వ భారత గణతంత్ర దినోత్సవం పురస్కారించుకొని ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలసి జిల్లా కలెక్టర్ పోలీస్ కవాతు పరిశీలించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు. జిల్లా యంత్రాంగం పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్ ను సందర్శించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వ పథకాలపై జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేశారు.



### పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్

77వ. భారత గణతంత్ర దినోత్సవంపురస్కారించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీస్, హోంగార్డ్స్, మినిస్ట్రీయల్ స్టాఫ్ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ మన ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది పోరాటయోదుల త్యాగం దాగి ఉన్నదని గుర్తు చేస్తూ మన వంతు భాధ్యతగా దేశసేవ కొరకు పాటుపడాలని, సిబ్బంది తమ విధులను భాధ్యతాయుతంగా నిర్వహించి పోలీస్ వ్యవస్తకు మంచి పేరు ప్రతిష్ట తీసుకురావడానికి కృషి చేయాలని సిబ్బందికి సూచిస్తూ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

### శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో

శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్ పర్సన్ నిష్కాశర్మ, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలసి జెండా ఆవిష్కరించారు. ఆనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచారు.

### సిఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో...

సిటీ ఆర్మడ్ రిజర్వు హెడ్ క్వార్టర్స్ లో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## నాగార్జున హైస్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి జనవరి 26: నాగార్జున హైస్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు అత్యంత వైభవంగా ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఠాకూర్ బ్రీజ్ కిశోర సింగ్ గారు మన రాజ్యాంగం మరియు డాక్టర్ బీ ఆర్ అంబెడ్కర్ గొప్పతనం గురించి చిన్నారులకు వివరించారు. అంబెడ్కర్ నేతృత్వంలోని కమిటీ రూపొందించిన రాజ్యాంగం, 1950 జనవరి 26న అమలులోకి రావడంతో, భారత్ సర్వసత్తాక గణతంత్ర రాజ్యంగా అవతరించింది. రాజ్యాంగ పితామహుడిగా, ఆయన ప్రజాస్వామ్య, సమానత్వ విలువలను రాజ్యాంగంలో పొందుపరిచారు, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు, పాటల పోటీలు, క్రీడా పోటీలు, వక్తృత్వ పోటీలు, చిత్రలేఖన పోటీలు మొదలైనవి నిర్వహించబడ్డాయి.

# అంత్యక్రియలకు గ్రామ సర్పంచ్ అరవింద్ నాయక్ ఆర్థిక సహాయం

**ఉప సర్పంచ్ శీను మంతన్ గౌరెల్లి పాలకవర్గం కలిసి.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 26: యాచారం మండలంలోని ఆదివారం మరణించిన మంతన్ గౌరెల్లి గ్రామానికి చెందిన రామావత్ నాజీ ,హార్సల్ ఆకస్మాతుగా మరణించడం జరిగింది.సర్పంచ్ అరవింద్ నాయక్ మాట్లాడుతూ, గ్రామంలో ఇలాంటి ఆర్థిక సహాయాలు అనావైతిగా కొనసాగిస్తున్నాము, ఎవరికి ఆపదొచ్చిన నా గ్రామంలో ఉన్నటువంటి పేద ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ తరఫున గ్రామ సర్పంచ్ ,ఉపసర్పంచ్ మా పాలకవర్గం మా సహాయ శక్తుల ఆర్థిక సాయం అందజేయడం అనేది జరుగుతూనే ఉంది ముందు ముందుగా జరుగుతది అని చెప్పేసి ఆయన అన్నారు.వారి యొక్క కుటుంబ ఆర్థిక ఖర్చుల కోసం గ్రామ సర్పంచ్ అరవింద్ నాయక్ ఉప సర్పంచ్ శ్రీను మధుకర్ నాయక్ ముగ్గురు కలిసి 15000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్ లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం - సిపిఎం పిలుపు..




కూనవరం, జనవరి 26: (నేటి శుభోదయం) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, దానిని కాపాడుకోవడానికి ఐక్యంగా పోరాడాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం కూనవరం మండల కేంద్రంలోని మార్త శ్రీరామ్మూర్తి భవనంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన వెల్లడించిన ముఖ్యాంశాలు: పథకం ప్రాముఖ్యత: దేశవ్యాప్తంగా కోట్లాది మంది నిరుపేదల ఆకలి తీరుస్తున్న ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీయాలని పాలకులు చూస్తున్నారని ఆయన విమర్శించారు. రామ్ జీ చట్టం రద్దుకు డిమాండ్: ఉపాధి హామీని నిర్వీర్యం చేసే విధంగా బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన 'రామ్ జీ ఉపాధి చట్టాన్ని' రద్దు చేసే వరకు సిపిఎం పోరాడుతుందని స్పష్టం చేశారు. పోరాట కార్యాచరణ: ఈ పోరాటంలో భాగంగా మండల వ్యాప్తంగా పలు కార్యక్రమాలను జనవరి 30: ఉపాధి హామీ పరిరక్షణ ప్రతిజ్ఞ. ఫిబ్రవరి 1 వరకు: ఇంటింటికీ వెళ్లి సంతకాల సేకరణ. ఫిబ్రవరి 2: గ్రామ పంచాయతీ సచివాలయాల వద్ద హాజరు పట్టికలు, పని దరఖాస్తులు అందజేయడం. ఫిబ్రవరి 5: మండల కేంద్రంలో భారీ ధర్నా. అనంతరం పాయం సీతారామయ్య ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టం పరిరక్షణ గోడ పత్రికలను (వాల్ పోస్టర్లు) ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాగమణి, తాళ్లూరి శ్రీనివాసరావు, కూనవరం పట్టణ కార్యదర్శి కొండ ఈశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ రాజ్యాంగమే మనకు శ్రీరామరక్ష వినోద్ రాథోడ్

**పడమటి తండా గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**ప్రతి ఒక్కరూ రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలి**





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 26:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటి తండా గ్రామంలో.. గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ ఆధ్వర్యంలో.. గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది.. సర్పంచ్ వినోద్ రాథోడ్ మాట్లాడుతూ... దేశ పౌరులందరికీ అన్ని రంగాలలో సమాన అవకాశాలు దక్కుతున్నాయి అంటే అది రాజ్యాంగ కల్పించిన గొప్పతనమైన అని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలలో మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ రాజ్యాంగ విలువలు పౌర హక్కులు కర్తవ్యాలు ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగ ప్రాముఖ్యతను ఆయన వివరించారు ఈ యొక్క కార్యక్రమంలో.. సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్, మరియు వార్డు మెంబర్లు మరియు మాజీ సర్పంచులు మాజీ ఉప సర్పంచ్ లు మాజీ వార్డు మెంబర్లు అంగన్వాడి టీచర్స్ గ్రామ యువకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన తెలంగాణ రాష్ట్ర నాయకులు



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి జనవరి 26, 2026.: ఈ రోజు కూకట్?పల్లి కెపిహెచ్?బి కాలోని 5వ ఫేస్ తెలంగాణ జనసేన పార్టీ కార్యాలయం లో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ గారు విచ్చేసి 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జనసైనికులు, వీర మహిళల సమక్షం లో జాతీయ జెండా ఆవిష్కరించారు .అనంతరం పారిశుద్ధి కార్మికులను శాలువాతో సత్కరించి గౌరవించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాధారం రాజలింగం, ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, మచ్చ సుధాకర్, శిరీష మరియు వివిధ నియోజకవర్గా నాయకులు, జనసైనికులు, విరమహిళలు పాల్గొన్నారు.

## మాధవ్ నగర్ ఆర్ఓబి కు అదనపు నిధుల కోసం

# మంత్రిని కలిసిన ఎంపీ అరవింద్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 26 నేటి శుభోదయ: గత 15 నెలలుగా పెండింగ్?లో ఉన్న మాధవ్ నగర్ ఆర్ఓబి--193 ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అదనపు రూ.8.68 కోట్ల పరిపాలన అనుమతులు మంజూరు చేయాలని రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని సోమవారం ఆయన కార్యాలయంలో ఎంపీ అరవింద్ కలిసి విన్నవించారు.ఈ అంశంపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ,తక్షణమే మంజూరు ఉత్తర్వులు జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.దీంతో ఆర్ఓబి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని భావిస్తున్నారు.ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పలుచోట్ల జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్,జనవరి26(నేటి శుభోదయ): 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి.రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నియోజకవర్గంలోని వివిధ కూడళ్ళ ,,పాఠశాలలు,కాలనీలలో పర్యటించి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఉదయం నుండే నియోజకవర్గంలో పర్యటిస్తూ.. మైలార్?దేవ్?పల్లి ఆటో స్టాండ్,కాటేదాన్ ఆటో స్టాండ్,దుర్గానగర్,నేతాజీ నగర్,బుద్వేల్ స్టేషన్ హేమావతి పేట ప్రాంతాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.గణేష్ నగర్ ఉన్నత ప్రాథమిక పాఠశాలల్లో జరిగిన వేడుకల్లో పాల్గొని జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ..దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని,ప్రతి ఒక్కరూ గొప్పగా చదువుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను,బాధ్యతలను ప్రతి పౌరుడు గుర్తెరిగి మెలగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్లు,పార్టీ నాయకులు,ఆటో యూనియన్ సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,పెద్ద సంఖ్యలో నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.ఎమ్మెల్యే పర్యటన పొడవునా కార్యకర్తలు జాతీయ నినాదాలతో హోరెత్తించారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



చింతూరు డివిజన్ (నేటి శు భోదయ): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం అధ్యక్షతన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత జాతీయ నాయకులకు చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం జాతీయ జెండాను ప్రిన్సిపల్ ఆవిష్కరించారు. భారత రాజ్యాంగ విశిష్టతను వివరిస్తూ స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో మహానుభావుల త్యాగఫలాలను నేడు మనం అనుభవిస్తున్నామన్నారు. విద్యార్థినీ విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు క్రమశిక్షణతో కృషి చేయాలన్నారు. వ్యాసరచన,వక్తృత్వం,క్విజ్ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు,బహుమతులు అందజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎమ్. శేఖర్, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఎస్.అప్పనమ్మ గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. సాయికుమార్, వలంటీర్లు,అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాకు అవమానం

### రంధ్రాలు పడి చిరిగిన జెండా ఎగరవేత - కొత్తపేటలో ఘటన



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 26 : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. జాతీయ జెండా ఎగురవేసే క్రమంలో పాటించాల్సిన నిబంధనలను పక్కనపెట్టి వచ్చామా.. పోయామా అన్న విధంగా తమ పని కానిచ్చారు. రంధ్రాలు పడి చిరిగిన జెండాను ఎగరవేసిన అధికారులు తమ పని అయిపోయిందని అక్కడి నుండి వెళ్లిపోయిన ఘటన కేశంపేట మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని కొత్తపేట ప్రాథమిక పశు వైద్య కేంద్రం ఆవరణలో రంధ్రాలు పడిన జాతీయ జెండాను పశు వైద్యాధికారి ఎగురవేసి వెళ్ళిపోయారు. ఇది కాస్త ప్రజల కంట్లో పడటంతో ఉన్నతాధికారులకు సమాచారం అందించారు..

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా మిర్చి కాంపౌండ్ లో ఉచిత ఆరోగ్య శిబిరం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 26 నేటి శు భోదయ: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని 34వ డివిజన్ మిర్చి కాంపౌండ్?లో బీజేపీ యువ నాయకుడు బంటు ప్రవీణ్ కుమార్ (పండు)ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని జాతీయ పర్వదినం రోజున ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.సేవాభావంతో ముందుకు వచ్చే యువ నాయకులు నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.పేద,మధ్యతరగతి ప్రజలకు విద్య,వైద్యం అత్యంత అవసరమని,వీటిని అందించడం ప్రభుత్వాల బాధ్యత అని తెలిపారు.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అధిక సంఖ్యలో ఓపీ రోగులు వస్తున్నప్పటికీ సరిపడా వైద్య పరికరాలు,నిపుణుల కొరత ఉందని అన్నారు.ముఖ్యంగా గుండెకు సంబంధించిన యంత్రం ప్రారంభం కాకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.ప్రభుత్వం,జిల్లా అధికారులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రత్యేక దృష్టి సారించి పేదలకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ ఆరోగ్య శిబిరంలో ఎంఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్?కు చెందిన డాక్టర్ దొరబాబు,డాక్టర్ వెంకటరమణ,డాక్టర్ సర్వరాజ్ పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు.శిబిరంలో షుగర్,బీపీ పరీక్షలతో పాటు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు.

## సూర్య సక్సెస్ హై స్కూల్లో ఘనంగా గణతంత్ర వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక బ్రాహ్మణ బజార్ లోని సూర్య సక్సెస్ హైస్కూల్లో సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ డి నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కళ్యాణి, ఇన్చార్జ్ కల్యర్, రమ్య, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్, రంగోలి కాంపిటీషన్, ఆటలు పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు దాదాపు 350 మంది విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.

## ఎర్రగుంట మహిళా మండల భవనంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు



ఎర్రగుంట,జనవరి 26(నేటి శు భోదయ): ఎర్రగుంట మహిళా మండల భవనంలో గణతంత్ర దినోత్సవం వేడుక సందర్భంగా మహిళలు కలిసి పాల్గొని జండా ఎగరవేయడం జరుపుకున్నారు.ఇందులో మహిళా మండలి భవనం యందు సీనియర్ సభ్యురాలు బిజెపి పార్టీ సీనియర్ నాయకురాలు బొడ్డు.చెన్నమ్మ, ఆదిమల్ల. భారతమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మహిళా మండల్ భవనం కమిటీ సీనియర్ నాయకురాలు,మహిళా గ్రూప్ సభ్యురాలు బొడ్డు నిర్మల, మౌనిక,కే స్వర్ణలత,కే గౌరీ,తుంగ లక్ష్మి,కాంగ్రెస్ సీనియర్ లీడర్లీలావతి తదితరులు పాల్గొన్నారు

## బాపట్ల పట్టణం చీల్ రోడ్ లోని జనసేన పార్టీ కార్యాలయం నందు బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ గారి ఆధ్వర్యంలో



బాపట్ల నేటి శుభోదయ జనవరి 26 : రిపబ్లిక్ డే పురస్కరించుకుంటూ జెండా వందనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యురాలు ఌ బాపట్ల ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యురాలు జిడుగు విజయ మాధురి, వీర మహిళలు ఊస మాధవి,బలిగా భావన, ఝాన్సీ, జయశ్రీ, సత్యనారాయణ మాస్టారు, కామిశెట్టి సాయి, ఇమ్మడిశెట్టి సురేష్, ఇమ్మడాబత్తుని సుధాకర్ నాయుడు, గంటా నాగమల్లేశ్వరరావు, సాయి మురళి, బడే అంకమ్మరావు,జహీర్ భాష, చల్లపల్లి ఏసోబు, సురేష్, నామన శ్యామ్ , విజయ డిజిటల్ వెంకట్ ,కాటూరి రత్నకుమార్ , మరియు జనసైనికులు ఌ వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహణ అనాధ బాలుర మధ్య జాతీయ పండుగ జరుపుకోవడం గర్వకారణం

### రాజ్యాంగ హక్కులు--బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన.



బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్ ) జనవరి 26 : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏయ్ పర్ సేవా ఫౌండేషన్ ఆహ్వానం మేరకు నిర్వహించిన కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది పరిశా వెంకట్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనాధ బాలుర మధ్య జాతీయ పండుగను జరుపుకోవడం ఎంతో సేవా సంతృప్తిని కలిగించిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి పరిశా వెంకట్ మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత, భారత రాజ్యాంగం అందించిన ప్రాథమిక హక్కులు, ప్రతి పౌరుడు నిర్వర్తించాల్సిన మౌలిక బాధ్యతలు గురించి సులభమైన భాషలో వివరించారు. రాజ్యాంగం కేవలం చట్టాల సంకలనం కాదని, ప్రజల హక్కులను కాపాడే జీవంతమైన పత్రిక అని ఆయన అన్నారు. హక్కులతో పాటు బాధ్యతలు పాటించినప్పుడే నిజమైన గణతంత్ర స్ఫూర్తి నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులు చట్టపరమైన అవగాహనతో పాటు నైతిక విలువలను అలవరుచుకొని, భవిష్యత్తులో మంచి పౌరులుగా దేశాభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో దేశభక్తి, న్యాయం, సమానత్వం పట్ల చైతన్యాన్ని పెంపొందించేలా సాగింది. ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఏయ్ పర్ సేవా ఫౌండేషన్ నిర్వాహకులను పరిశా వెంకట్ అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన అన్నారు.

## వాహనాల వేగాన్ని తగ్గించేందుకు బారికేడ్లు ఏర్పాటు

### మున్సిపల్ చైర్ పర్సన్ బాతుకు లావణ్య దేవేందర్ యాదవ్

### కొత్తూరు తాండ వద్ద అరుణాచలం మురుగన్ టిఫిన్ సెంటర్ వారి సహకారంతో బారికేడ్లు ఏర్పాటు




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 26 : తరచుగా కొత్తూరు తండా వద్ద జరుగుతున్న ప్రమాదాల నివారణకు,వాహనాల వేగాన్ని తగ్గించేందుకు బారికేడ్లు ఏర్పాటు చేశామని మున్సిపల్ చైర్ పర్సన్ బాతుకు లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు.సోమవారం కొత్తూరు తండా వద్ద అరుణాచలం మురుగన్ టిఫిన్ వారి సౌకర్యంతో రెండు బారికేడ్లును నాలుగో వార్డ్ కౌన్సిలర్ సోమ్లా నాయక్ తో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముందుకు వచ్చి బారికేడ్లు అందజేసిన మురుగన్ రాజుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తాండ ప్రధాన రహదారిపై అతివేగంగా వెళ్లే వాహనాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో, మున్సిపల్ చైర్ పర్సన్ సంబంధిత అధికారులతో మాట్లాడి వాహనాల వేగాన్ని తగ్గించేందుకు బారికేడ్లు ఏర్పాటు చేయించారు.ఈ చర్యలతో తండావాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## అతిరుద్ర మహాయజ్ఞ కార్యక్రమం



నేటి శుభోదయ వికారాబాద్ 26 జనవరి : అతిరుద్ర మహాయజ్ఞ సప్తాహ మహోత్సవంలో భాగంగా వికారాబాద్ పట్టణంలోని చిగుళ్లపల్లి గ్రౌండ్?లో ప్రతి రోజు భక్తిశ్రద్ధలతో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడుతున్నవి. ఈ మహోత్సవం శైవ సంప్రదాయ మహిమను చాటుతూ, సకల లోక శాంతి, సౌభాగ్యం, సర్వజన హితాన్ని ఆకాంక్షిస్తూ జరుగుతున్నది. ఈ సందర్భంగా ఉదయం నుంచే అతి రుద్ర మహాయజ్ఞ స్వాహాకారం అత్యంత వైదిక నియమాలతో నిర్వహించబడింది. అగ్నికి సమర్పించిన ప్రతి స్వాహాకారం ద్వారా విశ్వకల్యాణం కోసం మంత్రోచ్చారణలతో యజ్ఞవేదిక ఆధ్యాత్మిక కాంతితో నిండింది. అనంతరం లలితా సహస్రనామ పారాయణ, విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమాలు భక్తుల సమక్షంలో శ్రద్ధాభక్తులతో సాగాయి. దేవీ, విష్ణు భగవానుల మహిమను స్తుతించే ఈ పారాయణలతో పరిసర ప్రాంతం భక్తిరసంతో పరవశించింది. దినమంతా అఖండ నామసంకీర్తన భజన కార్యక్రమం కొనసాగింది. హర హర మహాదేవ, ఓం నమశ్శివాయ నామోచ్చారణలతో పాటు భక్తిగీతాలు, కీర్తనలు వినిపించడంతో చిగుళ్లపల్లి గ్రౌండ్ ఆధ్యాత్మిక వాతావరణంతో ఉత్సాహంగా మారింది. చిన్నా పెద్దా తేడా లేకుండా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నామస్మరణలో లీనమయ్యారు. ఈ కార్యక్రమాల ద్వారా సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడంతో పాటు, ప్రజల మధ్య ఐక్యత, శాంతి, సద్భావనలను బలోపేతం చేయడమే ఈ అతిరుద్ర మహాయజ్ఞ సప్తాహ మహోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముకులు యజ్ఞాలు నిర్వహిస్తున్నారు రాబోయే రోజుల్లో కూడా పలు విశేష పూజలు, హోమాలు, పారాయణాలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. భక్తులందరూ ఈ మహోత్సవంలో పాల్గొని దైవానుగ్రహం పొందాలని నిర్వాహకులు కోరారు.



## పిఆర్ సి యూత్ సహకారంతో బోడుప్పల్ సర్కిల్ పాఠశాల విద్యార్థులకు ఉచిత బెల్టులు పంపిణీ

### యూత్ ప్రతినిధులు ముత్యమాచారి.



బోడుప్పల్,జనవరి 26(నేటి శుభోదయ):బోడుప్పల్ సర్కిల్ పెంటా రెడ్డి కాలనీలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉచితంగా బెల్టులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమాన్ని పిఆర్ సి యూత్ నిర్వహించిందన్నారు.ఈ సందర్భంగా మధుసురేంద్ర నాయుడు మాట్లాడుతూ..మన పిల్లలకు క్రీడలు,విద్య రెండూ సమానంగా విద్యార్థులకు బోధించాలని సూచించారు.ఇలాంటి చిన్న ప్రయత్నాలు వారిలో ఆటకు ప్రోత్సాహం,మనసులో హృదయపూర్వక శ్రద్ధను పెంపొందిస్తాయి" అన్నారు.కార్యక్రమంలో యూత్ ప్రతినిధులు ముత్యమాచారి,రామకృష్ణ రాజు,లింగయ్య,సంపత్ రెడ్డి,నవీన్,అజయ్,అరణ్,జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ గ్రామ పంచాయతీలో వైభవంగా గణతంత్ర వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ సి నర్సింహ రెడ్డి

### రాజ్యాంగ స్ఫూర్తితో గ్రామాభివృద్ధికి కృషి, సర్పంచ్ నరసింహ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 26 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం మల్లాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి,గ్రామ సర్పంచ్ నర్సింహ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితంగా వచ్చిన ఈ స్వేచ్ఛను గౌరవిస్తూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు, ఈ వేడుకల్లో ఉపసర్పంచ్ స్వరూప మరియు వార్డు మెంబర్లు జయంధర్ రెడ్డి, స్వాతి రాజేష్, జార్జి రెడ్డి లు పాల్గొని ప్రసంగించారు, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుంటూ గ్రామస్తులందరూ ఐకమత్యంతో మెదలాలని వారు కోరారు, వార్డుల వారీగా ఉన్న సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో రావేందర్ రెడ్డి,నరేధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,భరత్ రెడ్డి,రఘు రెడ్డి,శేఖర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి,దర్శన్, సి రాజు, మరియు పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగిసిన తర్వాత అతిథులు మరియు గ్రామస్తులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

## ఖమ్మం టీఎన్జీవోస్ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యున్నతమైనది

### విధుల్లో నిబద్ధతతో ఉద్యోగులు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి

### జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస్



ఖమ్మం, నేటి శుభోదయ ::: 77వ గణతంత్ర దినోత్సవ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని, ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక టిఎన్జీవోస్ భవన ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస్ పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకే దిక్సూచి అని, మన దేశాన్ని గొప్ప ప్రజాస్వామ్య దేశంగా నిలిపిందని కొనియాడారు. ఎందరో వీరుల త్యాగఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని, ఆ స్వేచ్ఛను, రాజ్యాంగ విలువలను కాపాడాలి అని పిలుపు నిచ్చారు. ఉద్యోగులు తమ హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, కోశాధికారి వల్లపు వెంకన్న, సహాధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జడ్.ఎస్. జైపాల్ విజయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్లు యర్రా రమేష్, శ్రీధర్ సింగ్, అస్లాం, లలిత కుమారి, జాయింట్ సెక్రటరీలు తాళ్లూరి శ్రీకాంత్, బూస చంద్ర శేఖర్, ఏలూరి హరికృష్ణ కోనార్, విమెన్ జాయింట్ సెక్రటరీ శీలం రాధిక రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధా కృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీ యర్రమల శ్రీనివాస్, రవిచంద్ర,నెల్లూరి విజయ, మహిళా విభాగం చైర్మన్ మృదుల, సయ్యద్ రహీం ఖమ్మం నగర శాఖ అధ్యక్షులు ప్రభాకర చారి, కార్యదర్శి ఆంజనేయులు, నెల్లూరి రవి,శంకర్, పవన్ వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం పోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కార్యదర్శి నెల్లూరు నాగేశ్వరరావు ,మున్సిపల్ ఫోరం అధ్యక్షులు సుధాకర్, మెడికల్ ఫోరం నాయకులు సైదులు, లావణ్య, కృష్ణ,లక్ష్మి నర్సయ్య, ముఖిత్ తో పాటు పెద్ద సంఖ్యలో కార్యవర్గ సభ్యులు, ఉద్యోగ సంఘ నాయకులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఇందల్వాయి ఏకలవ్య పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఇందల్వాయి జనవరి 26 నేటి శుభోదయ: మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల (ఈ ఎం ఆర్ ఎస్)లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను,ఆరో తరగతిలో ప్రవేశానికి ఆన్?లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పాఠశాలలో ప్రవేశం పొందడానికి ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.ఆరో తరగతిలో ప్రవేశం కోరే విద్యార్థులు 2013 మార్చి 31 నుండి,2016 మార్చి 31 మధ్య జన్మించి ఉండాలని ఆయన వివరించారు.దివ్యాంగులైన పిల్లలకు నిబంధనల మేరకు రెండు సంవత్సరాల వయో సడలింపు ఉంటుందని,దరఖాస్తు చేసుకునే విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం సంవత్సరానికి 2 లక్షల రూపాయలకు మించకూడదని ప్రిన్సిపల్ తెలిపారు.ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు ఆన్?లైన్ ద్వారా ఫిబ్రవరి 20వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ అవకాశాన్ని నిజామాబాద్ జిల్లాలోని గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రపంచ దేశాలకు ధీటుగా భారత్..!

### గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి..



మాచర్ల : ఆర్ సి ఇన్చార్జి జనవరి 26;నేటి శుభోదయ: ప్రపంచ దేశాలకు ధీటుగా భారతదేశం ఎంతో శక్తివంతంగా ఎదుగుతుంది ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. వేదికపై విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే 4 వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతుందని తెలిపారు. 77 ఏళ్లల్లో దేశం తిరుగులేని సైనికశక్తితో రక్షణ రంగం ఎంతో పటిష్టంగా ఉందని పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వంతో మతాలకు, కులాలకు అతీతంగా దేశం అనేక సంస్కరణ తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తుందని ఉద్ఘాటించారు. అలానే ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ ధ్యేయంగా ముందుకు అడుగులు వేస్తుందని చెప్పుకొచ్చారు. రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి, ప్రగతి వైపు రాష్ట్రాన్ని ప్రయాణించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు నిధులు కేటాయింపులు జరుపుతున్నారని గుర్తు చేశారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం కుప్పంతో సమానంగా నియోజకవర్గ వ్యాప్తంగా తాగు, సాగు, మౌలిక వసతులకు దాదాపు రూ. వెయ్యి కోట్లకు పైగా నిధులను వెచ్చిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి, మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్

### క్రీడాకారులను ఉత్సాహపరిచిన మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 26 : యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కొత్తూరు మున్సిపల్ చైర్?పర్సన్ బతుక లావణ్య దేవేందర్ యాదవ్ పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్ తిమ్మాపూర్ లో ఫ్రెండ్స్ యూత్ మరియు శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్?ను ఆమె రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇటువంటి టోర్నమెంట్‌లు ఎంతో దోహదపడతాయని అన్నారు, క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా, మానసిక ఉల్లాసానికి మరియు క్రీడాకారుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు, ప్రతి ఒక్కరూ గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని ఆమె కోరారు,టోర్నమెంట్ ప్రారంభించిన అనంతరం చైర్‌పర్సన్ క్రీడాకారులను పరిచయం చేసుకుని వారినీ ఉత్సాహపరిచారు, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డోలీ రవీందర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ చింతకింది రాజేందర్, గణేష్ స్థానిక నాయకులు, క్రీడా నిర్వాహకులు మరియు భారీ సంఖ్యలో యువత పాల్గొన్నారు. స్టేషన్ తిమ్మాపూర్ మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి అనేక జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి.

# క్రీడలు శారీరక మానసిక వికాసానికి వికాసాన్ని పెంపొందిస్తాయి యువత క్రీడల పై ఆసక్తి పెంపొందించుకోవాలి - టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గారు



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి జనవరి 26, 2026.: బేగంపేట్ లోని శ్యామలాల్ బిల్డింగ్ తాతచారి కాలనీ మైదానంలో మ్యాదల శివయ్య గౌడ్ ఫౌండేషన్ సౌజన్యంతో మ్యాదల సృంజిత్ గౌడ్ ఆధ్వర్యంలో ఫతేనగర్ డివిజన్ పరిధిలో రాజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు జరిగాయి ఈకార్యక్రమాలకు ముఖ్య అతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ గారు హాజరయ్యారు విజేతలకు ట్రోఫీలు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా రమేష్ గారు మాట్లాడుతూ నేటి యువత క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థి దశ నుంచి క్రీడలపై ఆసక్తి పెంపొందించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యం శ్రీరంగం, తూము వేణు, శ్రీనివాస్ రెడ్డి, బేగంపేట్ రమేష్, విశాల్ సుధాం, రమాదేవి, అరుణ్ గౌడ్, నరేష్ ముదిరాజ్, పర్వేజ్, ఈశ్వర్ గౌడ్, రాధా,మోహిత్, చంద్రకళ, సురేష్, కరుణాకర్, లక్ష్మీ, సువర్ణ, స్వర్ణలత, అశోక్, నవీన్, పరమేశ్ , నవీన్ మోసిన్, సురేష్, ఆజాజ్ , ఫతేనగర్ కుక్కల రమేష్ రాజు ,వరహాలస్వామి, సూరజ్ తివారి, పుష్ప రెడ్డి గొట్టుముక్కల వెంకటేశ్వరరావు శ్రీకాంత్ పటేల్ అశోక్ అస్లాం రాము క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయిలో కూడా రాజ్యాంగం పై అవగాహన పెంచాలి దేవేందర్ నాయక్

### గంగారం గ్రామంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 26:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామంలో .. గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో.. గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది.. సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ... మొదటగా స్కూల్ డెవలప్మెంట్.. రెండు గుడి డెవలప్మెంట్ పనులు అదేవిధంగా గ్రామ అభివృద్ధి సిసి రోడ్లు అండర్ డ్రైనేజ్ పారిశుద్ధ్యం పై ఒక్కొక్కటి డెవలప్మెంట్ చేసుకుంటూ వస్తానని తెలియజేస్తూ దేశభక్తి గురించి మాట్లాడుతూ.. దేశ పౌరులందరికీ అన్ని రంగాలలో సమాన అవకాశాలు దక్కుతున్నాయి అంటే అది రాజ్యాంగ కల్పించిన గొప్పతనమైన అని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలలో మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ రాజ్యాంగ విలువలు పౌర హక్కులు కర్తవ్యాలు ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగ ప్రాముఖ్యతను ఆయన వివరించారు ఈ యొక్క కార్యక్రమంలో.. సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ మహేందర్, గ్రామ సెక్రెటరీ నవీన్,మరియు వార్డు మెంబర్లు ఎం ధర్మ ఎం రవి నాయక్ లావణ్య నాయక్ శ్రీనివాస్ నాయక్ రాజు దేవజ్యోతి గోపి మరియు అంగన్వాడి టీచర్స్ గ్రామ యువకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# జై భీమ్ ఆటో డ్రైవర్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం జెండా ఆవిష్కరణ



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 26 (నేటి శుభోదయ): భువనగిరి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా వద్ద జై భీమ్ ఆటో డ్రైవర్ సొసైటీ ఆధ్వర్యంలో 77 గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాయపాక పరమేశ్వర్, ఉపాధ్యక్షులు తుముకుంట వెంకటేష్, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి సంతోష్ కుమార్, కోశాధికారి పాదం రమేష్, సంయుక్త కార్యదర్శి కట్ల కిషన్, కార్యవర్గ సభ్యులు భూషపాక యాదగిరి, ఎండి చాంద్, తోట వేణు, కోళ్ల నరసింహ, భూషపాక రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# భువనగిరిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 26 ( నేటి శుభోదయ)జరైన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ శ్రీ హనుమంతరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ, రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని వక్తలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు.. తెలంగాణ రాష్ట్రం వికలాంగులకు అందించిన బ్యాటరీ వాహనాలను, ఎలక్ట్రికల్ వీల్ చైర్ ను, స్కూటీలను అందజేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అబ్దుల్ సర్వర్ కు స్వచ్ఛంద సేవల ప్రశంసా పురస్కారం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 26 నేటి శుభోదయ: 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆర్మూర్ అటవీ శాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నందిపేట్ గ్రామ యువకుడు అబ్దుల్ సర్వర్ (మున్నా స్నేక్ రెస్క్యూయర్) కు ఏఐటీఈ--2026 స్వచ్ఛంద సేవల ప్రశంసా పురస్కారం అందజేశారు.అటవీ సంరక్షణ,వన్యప్రాణుల రక్షణలో చేసిన సేవలకు ఆర్మూర్ అటవీ రేంజ్ అధికారి శ్రీనివాస్ చేతుల మీదుగా సత్కరించారు.పర్యావరణ పరిరక్షణలో ఆయన చూపిన అంకితభావం ఆదర్శనీయమని నందిపేట్ రేంజ్ అధికారి సుధాకర్ ప్రశంసించారు.

# ‘ సర్వజ్ఞ’ లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: నగరంలోని వి.డి.ఓస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పాఠశాల నిర్దేశకులు ఆర్. వి. నాగేంద్రకుమార్, నీలిమ లు ప్రారంభించారు. వేడుకలను అత్యంత వైభవంగా, దేశభక్తి భావంతో నిర్వహించారు. మనం స్వాతంత్రం గడించి 77 సంవత్సరంలోకి అడుగుడిక సందర్భగా పాఠశాల చైర్మన్ ఆర్. వి. నాగేంద్ర కుమార్ జెండా ఎగురవేసిన అనంతరం అందరూ కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 1950 జనవరి 26న మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన తీరును, రాజ్యాంగ రూపశిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ కృషిని కొనియాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగం. విదేశీ పాలన పూర్తిగా అంతరించి




స్వదేశీయుల చేతిలోకి భారత దేశం వచ్చిన శుభ సందర్భంగా ప్రతి ఏటా జనవరి 26 రిపబ్లిక్ డే పరేడ్ నిర్వహిస్తారు అని తెలిపారు. తదుపరి పాఠశాల డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థులకు మానవ హక్కులు, బాధ్యతలు, విలువల యొక్క విశిష్టతను తెలియజేశారు. ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులతో సాధికారత కల్పిస్తుందని, ఇది మనమందరం గర్వించాల్సిన, గౌరవించవలసిన రోజు స్వాతంత్రం కోసం పోరాడి మన ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసిన మన స్వాతంత్ర సమరయోధుల కృషిని గుర్తించడం కోసం మనలో ప్రతి ఒక్కరి బాధ్యతను ప్రతిబింబించాలని, దేశ శాంతి, సమానత్వం, న్యాయంతో అభివృద్ధి చెందుతూనే ఉంది అని వివరించారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు అన్ని గ్రామ పంచాయతీల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగ ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటి శుభోదయ)జనవరి 26.: సిరికొండ మండల కేంద్రంలో గల అన్ని ప్రభుత్వ శాఖలలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగ మండల పరిషత్ కార్యాలయం, మండల తహిసిల్దర్ కార్యాలయం, మండల పోలీస్ శాఖ, మహిళ సమైక్య భవనం, అటవీశాఖ, ప్రభుత్వ పాఠశాల, ఆధ్వర్యంలో సోమవారం జాతీయ పథకన్ని ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతపలన నిర్వహించి మహనీయుల చిత్ర పటలకు పూలమాల వేసి వేడుకలను ఘనంగ నిర్వహించి మండల ప్రజలకు, నాయకులకు, ప్రతి ఒక్కరికి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మనోహర్ రెడ్డి, ఎంపీఓ తరచంద్, తహిసిల్దర్ రవీందర్ రావు, డిప్యూటీ తహిసిల్దర్ గంగాధర్, ఆర్ఐ నాగన్న, మహిళ సువర్ణ, సిరికొండ ఎస్సై రామకృష్ణ, ఆయా శాఖల సిబ్బంది మరియు విద్యార్థులు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో నూతనంగ ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామఅభివృద్ధి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలలో జాతీయ జెండను ఆవిష్కరించి జాతీయ గీతలపన నిర్వహించి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగ ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు, యువకులకు అందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆయ గ్రామాల సర్పంచ్ లు మాట్లాడుతు భారత రాజ్యంగం ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, న్యాయం, సమాన మౌలిక హక్కులు, కల్పించిందిని రాజ్యాంగ విలువలను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని దేశ స్వతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను ఈరోజు గుర్తు చేసుకోవల్సిన అవసరం ఎంతగానో అవసరం ఉందన్నరు. ముఖ్యంగ యువత రాజ్యాంగ విలువలను ఆచరించి దేశభివృద్ధిలో భాగస్వాములు కావలని కోరారు. అలగే గ్రామ అభివృద్ధిలకు అందరు కలిసి పని చేయలని పిలుపునిచ్చురు. స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటు దేశ ఐక్యత, సమగ్రతను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, యువకులు, నాయకులు, మహిళలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు డాక్టర్ మెతుకు ఆనంద్



నేటి శుభోదయ వికారాబాద్ 26 జనవరి : 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లి ప్రాంతంలో ఉన్న జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన దేశ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని మన దేశానికి అందించిన భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారిని స్మరించుకున్నారు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య సూత్రాలు కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను గుర్తుచేసుకుంటూ, ప్రజలందరూ ఐక్యతతో దేశాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఐడబ్ల్యూఐడీసీ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్ , బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ పాల్గొనడంతో పాటు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# రోజుకు ఒక రూపాయి పోస్టర్ ఆవిష్కరణ



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 26 ( నేటి శుభోదయ)పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం నూతనంగా అందిస్తున్న రోజుకు ఒక రూపాయి ఆర్థిక భరోసాకు సంబంధించిన పోస్టర్ మరియు బాండ్‌ఆవిష్కరణ చేయడమైనది, ఈ భరోసా వలన యాదాద్రి జిల్లా లో ఫోటో గ్రాఫర్స్ అందరికి ఆర్థిక సహాయం అందుతుంది తన కుటుంబ సభ్యులకు కూడా సహాయ అందించే దిశగా నిర్ణయించారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భోగ.చంద్రశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్లా.హరిరెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు యమల.అప్పల రెడ్డి , జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని.గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు చాట్లపల్లి.సిద్దు పందిరి రమేష్ జిల్లా౹ా=ా భేతి రవి కుమార్ రామన్నపేట౹ా=ా భాషమల్ల సంతోష్ కుమార్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రే.శ్యామ్, ప్రధాన కార్యదర్శి కందోజు.రవి కిరణ్ భోగ.శేఖర్, సంతోష్, స్వామి నాయక్, యాదగిరిగుట్ట మండల ఫోటోగ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు,

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూకట్పల్లి నియోజకవర్గం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు




సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి జనవరి 26, 2026.: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూకట్పల్లి నియోజకవర్గం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. టి పి సి సి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ గారు ముఖ్యఅతిథిగా నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో స్థానిక నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతిపిత మహాత్మా గాంధీ గారి రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ గారి చిత్రపటాలకు, అల్లూరి సీతారామరాజు గారి పార్టీనేత పి.జనార్దన్ రెడ్డి గారి విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా రమేష్ గారు మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర పోరాటయోధుల త్యాగమే మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రిపబ్లిక్ దేశంగా భారత్ వెలుగొందటం మనందరికీ గర్వకారణమన్నారు. పార్టీ నాయకులతో పెద్ద ఎత్తున జాతీయ పతాకాలతో ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై అంటూ నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, అంబఅ నాయకులు, మైనారిటీ నాయకులు, ౦ఎ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు ,సేవ్ దళ్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కోరుకొండలో వైభవంగా రథసప్తమి మహోత్సవ వేడుకలు..

### స్థానిక శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నల్లమిల్లి వెంకన్న బాబు (ఎన్.వి.బి).. స్వామివారి దర్శనం, మహా అన్నదానాల్లో పాల్గొన్న వందలాది మంది భక్త జనం..



కోరుకొండ నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);: తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ క్షేత్రంలో స్థానిక దేవుని కోనేరు వద్ద వెలసిన శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయంలో ఆదివారం రథసప్తమి వేడుకలు అత్యంత వైభోపేతంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి స్వామి వారి దర్శనం కోసం కోరుకొండ, రాజమండ్రి పరిసరాల గ్రామాల నుంచి వందలాదిమంది భక్తులు బారులు తీరారు. ఆలయంలో ప్రధాన అర్చకులు, ఆలయ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు యజ్ఞ యాగాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్థానిక శ్రీ రాజబాబు జూనియర్ కాలేజీ ఆవరణలో భారీ స్థాయిలో అన్న సమారాధన నిర్వహించారు. దేవినీడి ప్రభాకరం, కమిటీ నిర్వాహకులు, భక్తులు, కోరుకొండ గ్రామస్తులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం భారీ స్థాయిలో నిర్వహించారు. రాజానగరం నియోజకవర్గంలోని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త,



పారిశ్రామికవేత్త, యువ నేత నల్లమిల్లి వెంకన్న బాబు (ఎన్.వి.బి) స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిపారు. నల్లమిల్లి వెంకన్న బాబుతో పాటు స్థానిక నాయకులు చీశేద్రం శ్రీహరి వర్మ, ఉల్లి గణ, కర్రీ అనిల్, నేతుల చిన్ని, ముత్యం హరి, తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు, స్థానిక భక్తులు హాజరయ్యారు.

# ప్రముఖ నటుడు, రాజమండ్రి మాజీ ఎం.పి. మాగంటి మురళీమోహన్ కు ‘పద్మశ్రీ’ అవార్డు రావడం పై బిజెపి సీనియర్ నేత నీరుకొండ వీరన్న చౌదరి శుభాకాంక్షలు..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె); రాజమహేంద్రవరం పార్లమెంటు మాజీ సభ్యులు మాగంటి మురళి మోహన్ పద్మశ్రీ అవార్డు కైవసం చేసుకోవడంపై భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, కేంద్ర సెయిల్ అభివృద్ధి కమిటీ మాజీ డైరెక్టర్ నీరుకొండ వీరన్న చౌదరి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. భారత గణతంత్ర దినోత్సవశీ సందర్భంగా వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం అందించే పద్మశ్రీ, పద్మ విభూషణ్ అవార్డుల ప్రధానోత్సవ ప్రకటన ఆదివారం సాయంత్రం వెలువడింది. వీటిలో రాజమండ్రి మాజీ ఎంపీ, తమకు అత్యంత సన్నిహితులు మురళి మోహన్ పద్మశ్రీ అవార్డు దక్కించుకోవడం తమకు ఎంతో సంతోషాన్నిచ్చిందని వీరన్న చౌదరి పేర్కొన్నారు. సామాజిక సేవ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే మంచి మనస్తత్వం ఉన్న మురళీమోహన్ కు పద్మశ్రీ వంటి అత్యున్నతమైన పురస్కారం లభించడం ఈ ప్రాంత వాసులు ఆయన అభిమానులు ఆశించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. మురళీమోహన్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పురస్కారాలు సాధించాలని సందర్భంగా వీరన్న చౌదరి ఆకాంక్షించారు.



## పుప్పాలగూడ ప్రాథమిక పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరించిన కస్తూరి నరేందర్ ముదిరాజ్



రాజేంద్రనగర్,జనవరి26(నేటి శుభోదయ):గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పుప్పాలగూడ ప్రాథమిక పాఠశాలలో జాతీయ పతాకావిష్కరణకు ముఖ్య అతిథిగా మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ విచ్చేసి ఆవిష్కరించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పురుషోత్తం,లక్ష్మీనారాయణ,కిరణ్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాంగ్య నాయక్,ఇతర ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 26 నేటి శుభోదయ: నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచరెడ్డి శ్రీకాంత్ జాతీయ జండా ఆవిష్కరించారు.గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జర్నలిస్ట్ లకు క్రికెట్,క్యారం,చెస్,షటిల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.క్రికెట్ ఏ టీమ్ విజేత జట్టుకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచరెడ్డి శ్రీకాంత్ చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు.క్రికెట్ బి టీం రన్నర్ జట్టుకు ప్రధాన కార్యదర్శి సుభాష్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.షటిల్,చెస్,క్యారం పోటీల్లో క్రీడా స్ఫూర్తిని చాటిన జర్నలిస్టులకు ప్రథమ,ద్వితీయ బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచరెడ్డి శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి వాగ్మారే సుభాష్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలను ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు.గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అనునిత్యం వార్తలు సేకరించే విధులు నిర్వహిస్తూ ఉంటారు అందుకు కొద్దిపాటి ఉపశమనంగా జర్నలిస్టులకు క్రీడా పోటీలను నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు.77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రతి ఒక్కరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు,నగర జర్నలిస్టులు,సబ్ ఎడిటర్లు,స్టాఫ్ రిపోర్టర్లు,ఎడిటర్లు,బ్యూరో చీఫ్ లు,సీనియర్ జర్నలిస్టులు,జర్నలిస్టులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వ వైఖరి సరికాదు




వైరా,నేటి శుభోదయ ::: రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావిళ్ళ సీతారామయ్య ఆవేదన....రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్రంలోని 33 జిల్లాలలో శాఖలు కలిగి లక్ష్యా 50వేల మందికి ప్రాతినిధ్యం వహిస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల సంఘ ప్రధాన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవటాన్ని నిరసిస్తూ ఫిబ్రవరి నెలలో ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య తెలిపారు.ఖమ్మం జిల్లా వైరా లోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన డివిజన్ కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ 2024 మార్చి నుండి రిటైర్ అయిన ఉద్యోగుల కు రావలసిన ఆర్థిక ప్రయోజనాలను విడుదల చేయకపోవడం కనీసం ఆరోగ్య కార్డులు అన్ని ఆసుపత్రుల్లో అమలయ్యే విధంగా గత నెలలో ఉత్తర్వులు ఇస్తామని చెప్పి నేటి వరకు ఇవ్వకపోవడాన్ని తీవ్రంగా నిరసించారు. ప్రతినెల పెన్షన్ తప్ప ఇతర ప్రయోజనాలను విడుదల చేయకపోవడం ఉన్నత న్యాయస్థానం యొక్క ఆదేశాలను పాటించకపోవడం సంఘం చేస్తున్న ఆందోళన పట్టించుకోకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం పట్ల పెన్షనర్లు తీవ్ర నిరాశతో ఆవేదనతో ఉన్నారని దాని ప్రభావం ఫిబ్రవరి నెలలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో తప్పక పడుతుందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రిటైర్డ్ ఉద్యోగ సంఘ నాయకులను ఆహ్వానించి ప్రధాన సమస్యలను పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా రిటైర్డ్ ఉద్యోగుల పట్ల తీవ్ర వ్యతిరేకంగా ఉందని 2026 జనవరి నుండి పెన్షనరీ ప్రయోజనాలను మార్పు లేకుండా కేవలం గతంలో తీసుకున్న పెన్షన్ మాత్రమే ఇస్తామన్న కేంద్ర ప్రభుత్వ విధానం కూడా సరికాదని పెన్షనర్ల మధ్య విభజన తేవద్దని ఇప్పటికే ప్రతి పెన్షనరు 30 సంవత్సరములు పైగా ప్రభుత్వాలకు సేవ చేసి ఉన్నారని దాన్ని మర్చిపోకుండా పెన్షనర్లకు రావలసిన రాయితీలను క్రమం తప్పకుండా విడుదల చేసి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రాంబాబు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరు వేణు ఆర్థిక కార్యదర్శి ఆర్ వెంకట్ నారాయణ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ పూర్ణచంద్రరావు పి సాంబశివరావు వైరా మండల శాఖ అధ్యక్షులు చల్లా కృష్ణారావు కార్యదర్శి జయశంకర్ ఆర్థిక కార్యదర్శి సామినేని వెంకటేశ్వరరావు ఎన్ పెంటయ్య ఖమ్మం నగర శాఖ కార్యదర్శి సత్యనారాయణ, జీవీ కృష్ణారావుపొన్నం నరసింహారావు కొంగర నాగేశ్వరరావు వంగర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైరా మండల వ్యాప్తంగా ఘనంగా గణతంత్రం దినోత్సవ వేడుకలు



వైరా, నేటి శుభోదయ ::: వైరా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు స్వచ్ఛంద సంస్థలు వైరాపట్టణంలో ప్రభుత్వ కార్యాలయాల్లో వాణిజ్య బ్యాంకుల లో వైరా మార్కెట్ కమిటీ కార్యాలయం లో చైర్మన్ బోళ్ల గంగారావు వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోవై. బుచ్చి రామ రావు మరియు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి వైరా గాంధీ చౌక్ లో వర్త సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైరా లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండానుఆవిష్కరించారు అనంతరం వక్తలుమాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం కేవలం ఒక పండుగ మాత్రమే కాదు అని పవిత్రమైన రోజు అని, రాజ్యాంగం కల్పించిన సమానత్వ ఫలాలను మనంఈనాడుఅనుభవిస్తున్నామని, రాజ్యాంగ విలువలను కాపాడటం, దేశ సమైక్యతను కాపాడటం కులమత భేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా దేశ ఐక్యత కోసం పాటు పడటం మన గురుతర బాధ్యతని ఆయన అన్నారు. ఈరోజు రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు అని స్వాతంత్ర సమరయోధులు మహాత్మా గాంధీ నెహ్రూ వంటి నాయకులు ఎన్నోసార్లు జైలుకు వెళ్లారని దేశాన్నికాపాడుకున్నారని అన్నారు ప్రస్తుత మన దేశం ప్రపంచం దేశాలతో పోటీ పడుతుందని అన్నార డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం చాలా గొప్పదని అన్నారుఈ గణతంత్ర వేడుకల్లో మండల విద్యాధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లువైరా తహసిల్దార్ సురేష్ బాబు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ పుప్పాల రామారావు సర్కిల్ ఇన్స్పెక్టర్ రవాణా శాఖ అధికారులు వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు వైరా లయన్స్ క్లబ్ ప్రతినిధులు చెరుకూరి శ్రీనివాసరావు పెనుగొండ ఉపేందర్ రావ్ చింతోజు నాగేశ్వరరావు గద్దె నీరజ చింతోజు సీత కన్యదారి హనుమాయమ్మ వేద పాఠశాల పండితులు దుర్భాకులకుమార్ శర్మ రాధిక కామేశ్వరి వర్తక సంఘం నాయకులు నూకల ప్రసాద్ రావు నూకల శ్రీనివాసరావు మిట్టపల్లి కిరణ్ కుమార్ కొల్లా రాంబాబు మిట్టపల్లి వెంకటరమణ వాసవి క్లబ్ అధ్యక్షులు నంబూరు శ్రీనివాసరావు మిట్టపల్లి నాగి కొణతాలపల్లి సుబ్బారావు కొమిరిశెట్టి శ్రీధర్ అనుమోలు భాస్కరరావు గ్రంధి లక్ష్మి నరసయ్య మిట్టపల్లి నాగేశ్వరరావు తదితరులు గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు

# అభివృద్ధిలో విప్పలమడక పంచాయితీ ఆదర్శం

### నెల రోజుల్లోనే అనేక సేవా కార్యక్రమాలు

### మేడా శంకరయ్య- సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలు బేస్

### వైరా ఎస్ఐ పుష్పాల రామారావు



వైరా, నేటి శుభోదయ ::: మండలంలోని విప్పలమడక గ్రామ పంచాయితీ అభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లాకే ఆదర్శంగా నిలుస్తుందని వైరా ఎస్ఐ పుష్పాల రామారావు అన్నారు. విప్పలమడక గ్రామంలో మేడా శంకరయ్య - సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని కొనియాడారు. మేడా శంకరయ్య - సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ కార్యాలయంలో సుమారు లక్ష రూపాయలతో ఏర్పాటు చేసిన కంప్యూటర్, సీసీ కెమెరాలు, ఇన్వర్టర్, వాటర్ ప్యూరిఫైయర్ లను సోమవారం ఎస్ఐ రామారావు ప్రారంభించారు. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు రూ.75 వేలతో ఇప్పటికే గ్రామంలో 100 వాట్స్ ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేశారు. అదేవిధంగా మన్నెం నాగేశ్వరరావు(పాలెం) జ్ఞాపకార్థం వారి కుమారులు పంచాయతీ కార్యాలయానికి 30 వేల రూపాయల కంప్యూటర్ ను, ఇమ్మడి పెద్ద వెంకయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు 12 వేల రూపాయల విలువచేసే వాటర్ ప్యూరిఫైయర్ ను, వైరాకు చెందిన పురుగు మందుల వ్యాపారి కొప్పుల వెంకటఅప్పారావు 20వేల రూపాయలు సీసీ కెమెరాలను, వైరాకు చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు పణితి సైదులు 20 వేలు రూపాయల విలువచేసే ఇన్వర్టర్ ను అందజేశారు. గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఈ సౌకర్యాలను ఎస్సై రామారావు ప్రారంభించి ప్రసంగించారు. నెల రోజుల వ్యవధిలోనే రూ. 1.57 లక్షల రూపాయలతో ట్రస్ట్ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా గ్రామపంచాయితీ కార్యాలయానికి సౌకర్యాలు కల్పించారని చెప్పారు. భవిష్యత్తులో మేడా శంకరయ్య - సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ఆకాంక్షించారు. విప్పలమడక గ్రామ పంచాయితీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడా హేమిమా చక్రపాణి, ఉప సర్పంచ్ బూర్గు లూర్ధమ్మ, మాజీ సర్పంచ్ తుమ్మల జాన్ పాపయ్య, మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, గ్రామ కార్యదర్శి కాంపెల్లి ధనమ్మ, నీటి సంఘం మాజీ అధ్యక్షులు కొల్లా వెంకటేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్లు కొల్లికొండ వీరభద్రరావు, వీరపనేని చెన్నకేశవరావు, సొసైటీ మాజీ డైరెక్టర్ దేవభక్తిని అర్జున్ రావు, టిడిపి గ్రామ అధ్యక్షుడు మేడా సూర్యనారాయణ, నాయకులు దేవభక్తిని సాంబశివరావు, గోసు కృష్ణయ్య, మోతుపల్లి రామారావు, లింగాల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు ముత్తమాల నాగజ్యోతి, పారుపల్లి నిఖిత, గరిడేపల్లి శ్రీనివాసరావు, కాశీమాల సామేలు తదితరులు పాల్గొన్నారు.

## కోపా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యలో విద్యార్థులకు స్కాలర్ షిప్స్ అందజేత

విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేట మండల కేంద్రంగా కోపా ట్రస్ట్ సంస్థ యొక్క వ్యవస్థాపకులు డాక్టర్ బండి గోపాలరావు(ఎంబిబియస్),కోపా ట్రస్ట్ డైరెక్టర్ అండ్ ట్రెజరర్ మరియు ట్రస్ట్ క్రియాశీలక నిర్వాహకులు తుంగల నరేంద్ర(మాజీ జేసిఓ-ఇండియన్ ఎయిర్ ఫోర్స్)వారి ఆధ్వర్యంలో సుమారు 500 మంది ప్రతిభ కలిగిన విద్యార్థిని విద్యార్థులకు 9 లక్షల రూపాయల నగదును స్కాలర్ షిప్ గా అందించటం జరిగింది ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథి మరియు పెద్ద మొత్తంలో స్పాన్సర్ షిప్ అందించే వ్యక్తి ప్రముఖ కంపెనీల వ్యవస్థాపకులు తులసీ గ్రూప్ ఆఫ్ కంపెని గుంటూరు తులసీ రామచంద్ర ప్రభు(బిటెక్)అలాగే మరో ప్రముఖ అతిథి శ్రీ వాహినీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ తిరువూరు అర్ నాగేంద్రబాబు గౌరవ అతిథి హైయత్ 5 స్టార్ హోటల్ చైర్మన్ విజయవాడ రామిశెట్టి రామస్వామి ల సహకారంతో ప్రతి ఏటా జనవరి నెలలో నిర్వహించే బృహత్తరా కార్యక్రమానికి వికాస్ కాలేజీ డైరెక్టర్ యన్ నర్సిరెడ్డి అలాగే సామాజిక స్ఫూర్తి కలిగిన సహృదయుల సహకారంతో సుధీర్ఘంగా గత కొన్ని సంవత్సరాల నుండి విద్యలో రాణిస్తూ ఉత్తమ శ్రేణిలో మంచి మార్కులు సాధిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు అలాగే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను గుర్తించి ఆర్థికంగా కోపా ట్రస్ట్ సహాయకారిగా ఉంటూ ఎందరికో ఉన్నత స్థితిని కలిగిస్తూ భవితకు బాసటగా నిలుస్తూ ప్రతి ఒక్కరు చదువులో ఉత్తములుగా తమను తాము తీర్చి దిద్దుకునేందుకు ఆర్థికంగా ఉన్నత స్థాయిలోకి చేరుకోవాలని సమాజంలో గౌరవ ప్రతిష్టలు సాధించేసాలనే ఆకాంక్షతో సమాజం అభివృద్ధి చెందాలి రాష్ట్రం అభివృద్ధి చెందాలి అని భావించి కాపా ట్రస్ట్ నిర్మాణం చేయటం జరిగిందని దానికి తగినట్లుగా కోపా ట్రస్ట్ అందించే స్కాలర్ ద్వారా ప్రయోజకులైన వారు తిరిగి ఇంకొంత మందికి సహకారం అందించే స్థాయిని కల్పించిన కోపా ట్రస్ట్ నిర్వాహకుల ముందు చూపు హర్షనీయం ఈ రోజు నిర్వహించిన స్కాలర్ షిప్ కి సుమారు 4లక్షల రూపాయలను అందించిన తులసీ రామచంద్ర ప్రభు ప్రోత్సహం గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగిస్తూ విద్య యొక్క ఔన్నత్యాన్ని



శిఖరానికి చేర్చేదిగా ప్రతి ఏటా 10 కోట్ల రోపాయలను విద్యకోసం స్కాలర్ షిప్ గా అందిస్తున్న వారి ఉదారత ప్రశంసనీయం అలాగే హైపా హోటల్ చైర్మన్ రామస్వామి ఇలా అనేక మంది విద్యకు పెద్దపీట వేస్తు వారి సంపాదన నుండి విద్యను ప్రోత్సహిస్తూ స్కాలర్ షిప్ గా అందించటం అలాగే కాపు ఆఫిషియల్ అండ్ ప్రొఫెసనల్స్ ఏయిడ్ ఫర్ పూర్ చారిటబుల్ ట్రస్ట్ విస్సన్నపేట వారి సహకారంతో విస్సన్నపేట వికాస్ కళాశాల ప్రాంగణంలో స్కాలర్ షిప్స్ అందించటం జరిగింది ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ కోపా ట్రస్ట్ ఇంత ఉన్నతంగా కొనసాగటానికి ప్రధాన భూమిక పోసిస్తున్న తుంగల నరేంద్రబాబు ఒక్క శ్రమ అంతా ఇంతా కాదని అన్నీ తానై తమ భుజస్కాందాలపై మోస్తూ రాత్రి పగలు అనేది లేకుండా నిరంతరం కోపా ట్రస్ట్ గురించి పనిచేసే గొప్ప వ్యక్తిగా కొనియాడుతూ విచ్చేసిన ప్రతి ఒక్కరు నరేంద్రబాబును అభినందనలతో ప్రశంసించారు ఈ కార్యక్రమానికి దాతలు మరియు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ సందర్భంగా పిల్లలకు నోట్స్ బుక్స్ అందజేత



వైరా, నేటి శుభోదయ ::: వైరా మండలం నారపనేనిపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగామాప్రాథమిక ,పాఠశాలను సందర్శించిన , సామాజిక సేవా కార్యకర్త షేక్ , లతీఫ్ , మాట్లాడుతూ , జులై నెల 2025 రోజున , ఈపాఠశాలను సందర్శించి విద్యార్థులకు నోటు బుక్స్ పెన్నులు అందజేసినారు జనవరి 26 2026 న విద్యార్థులందరికీ , షూస్ సాక్సులు ఇస్తానని మాట ఇచ్చినారు , మళ్లీ , ఈరోజు మా , ప్రాథమిక పాఠశాలను సందర్శించి , పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు , షూస్ మరియు సాక్సులు , విద్యార్థులకు అందిస్తున్నందుకు మాకు , ఎంతో సంతోషంగా ఉంది విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత శిఖరాలు అవరోధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు , ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు , సోషల్ వర్కర్ లతీఫ్ , శాలువాతో ఘనంగా సన్మానించినారు , గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి , వైస్ సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్స్ అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్ మరియు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లుగా పోటీ చేసేందుకు దరఖాస్తుల స్వీకరణ


వార్డు కౌన్సిలర్ దరఖాస్తు పత్రం

PHOTO

| | |
|---|---|
| NAME | |
| Assembly | |
| Town | |
| Age | |
| Ward | |
| Voter Id No. | |
| Caste | |
| Sub-Caste | |
| Mobile | |
| Education Qualification | |
| Present position in party | |
| Past positions in party (with timeline) | |
| Electoral Background (elections contested/lost) | |
| Any nomination position held earlier? | |
| History of working in other parties (give details) | |
| Since when are you in Congress Party | |

అభ్యర్థి సంతకం   డి.సి.సి. అధ్యక్షులు సంతకం

వైరా, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మరియు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సూచనల ప్రకారం, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున వైరా మున్సిపాలిటీ పరిధిలో వార్డు కౌన్సిలర్లుగా పోటీ చేయదలచిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లుతెలియజేయడమైనది.26-01-2026 నేటి నుండి 27-01-2026 రేపు మధ్యాహ్నం 1:00గంటలలోపువైరాఎమ్మెల్యేక్యాంపుకార్యాలయం నందువార్డు వారీగా పోటీ చేయదలచిన ఆసక్తిగల నాయకులు తమ దరఖాస్తులను సమర్పించవచ్చని తెలియజేశారు. అభ్యర్థుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా, శాస్త్రీయ పద్ధతిలో జరుగుతుందని తెలిపారు.ఆసక్తి కలిగిన నాయకులుఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏవైనా సందేహాలు లేదా సూచనలు ఉంటే ఈ క్రింద తెలిపిన నెంబర్లకు సంప్రదించాలని సూచించారు అభ్యర్థులు తప్పనిసరిగా ఈ క్రింద ఇవ్వబడిన దరఖాస్తు ఫారంలోనే దరఖాస్తు సమర్పించాలి.వైరా ఎమ్మెల్యేక్యాంపుకార్యాలయంసాయిభాను 7675074489/ 6303336335 /9618024780

## క్రీడలతో భవిష్యత్తుకు దారి చూపిన పిఈడికి సన్మానం ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ)జనవరి 26.: సిరికొండ మండలం తుంపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం గణతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ హాకీ క్రిడలో గ్రామనికి చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన వారిగా, సూమరు ఆరు గురు విద్యార్థులను, ఆర్మీ, నేవి, పొలిస్ ఉద్యోగలు రావడంలో కిలక పాత్ర పోషించిన శారీరక విద్య ఉపాధ్యాయులు(పిఇడి) నాగేష్ ని పదవ తరగతి 2011-2012 బ్యాచ్ వాళ్ళు ఘనంగ సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజు, భూమేష్, ప్రణయ్, నరేష్, హరీష్ గౌడ్, ప్రశాంత్, గ్రామ సర్పంచ్ రాజేందర్ ఉపసర్పంచ్ శ్రీకాంత్, గ్రామ పంచాయితీ పాలకవర్గం, విడిసి, యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వివిధ వార్డులలో జెండా పతాకాన్ని ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ద సుధాకర్ రెడ్డి




నేటి శుభోదయ వికారాబాద్ 26 జనవరి : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వికారాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ద సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ వార్డుల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశానికి, రాజ్యాంగానికి ఘన నివాళులు అర్పించారు. జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, విలువలను కాపాడుకుంటూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. అర్ద సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం దేశ ఐక్యతను, సమానత్వాన్ని ప్రతిబింబించే మహత్తర దినమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. వికారాబాద్ పట్టణ అభివృద్ధి కోసం పార్టీ శ్రేణులు ఐక్యంగా పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు స్థాయి ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు.

## ఘనంగా కాకతీయ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలి

### ప్రపంచ దేశాల రాజ్యాంగంలో భారతదేశ రాజ్యాంగం అత్యున్నతమైనది. -ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి




మంథని, జనవరి-26, నేటిశుభోదయ : ప్రతి ఒక్కరు దేశభక్తిని అలవర్చుకోవాలని, ప్రపంచ దేశాలలో భారత దేశ రాజ్యాంగం అత్యున్నతమైనదని కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మంథని పట్టణం కాకతీయ పాఠశాలలో ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో చిన్నారులు అలరించారు. వేడుకల్లో పాఠశాల చిన్నారులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో మెరిశారు. చిట్టి పొట్టి చిన్నారులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో నినాదాలు చేయడం అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నో పోరాటాల ఫలితంగా దేశం స్వతంత్రం సంపాదించుకున్నామని, స్వతంత్రం సంపాదించిన తర్వాత దేశానికి ప్రణాళిక బద్ధమైన రాజ్యాంగం ఉండాలని మహనీయులు అందరూ భారతదేశానికి చక్కటి రాజ్యాంగాన్ని రచించారని పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సహకారంతో భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగంగా కీర్తి గడిచిందని కొనియాడారు. రాజ్యాంగం విశిష్టతను ప్రతి విద్యార్థి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. రాజ్యాంగంలోని ప్రతి అంశం అవగాహన చేసుకోవాలని, ప్రతి విద్యార్థి తప్పకుండా దేశ నియమ నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి. స్రవంతి,పావని,విద్యార్థినీవిద్యార్థులుఉపాధ్యాయినీఉపాధ్యాయులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పవిత్ర మక్కాలో ఉమ్రా యాత్రతో ఇహ, పర లోకాలలో పుణ్యప్రాప్తి

### ఖమ్మం తవ్వాఫ్ టూర్ అండ్ ట్రావెల్స్ అధినేత హాఫిజ్ జవ్వాద్ అహ్మద్ వెల్లడి



ఖమ్మం, నేటి శుభోదయ ::: పవిత్ర మక్కాలో ఉమ్రా యాత్ర చేయడం ద్వారా ఇహ, పర లోకాలలో పుణ్యప్రాప్తి లభిస్తుందని ఖమ్మం తవ్వాఫ్ టూర్ అండ్ ట్రావెల్స్ అధినేత హాఫిజ్ మహమ్మద్ జవ్వాద్ అహ్మద్ వెల్లడించారు. ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో నుంచి ముస్లిం సోదర సోదరీమణులు హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకుని విమాన ప్రయాణం ద్వారా సౌదీ అరేబియా చేరుకుంటారని ఆయన అన్నారు. ఉమ్రా యాత్ర ద్వారా మక్కా ను సందర్శించడం పుణ్యఫలమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తాను సూచించిన విధి విధానాలను యాత్రికులు తప్పనిసరిగా అనుసరించాలని కోరారు. మక్కా లో ఉమ్రా యాత్రికులు ఆయా ప్రదేశాల పవిత్రతను కాపాడుతూ ఇస్లాం విధి విధానాలను అనుసరిస్తూ .... మన దేశం ,మన రాష్ట్రం, ప్రపంచ మానవాళి కోసం ప్రత్యేక నమాజులు చేయాలని కూడా కోరారు. 08 సంవత్సరాల నుంచి తమ సర్వీసెస్ యాత్రికుల పర్యటన కు సేవా దృక్పథంతో తక్కువ ధరలో ఏర్పాట్లు చేస్తుందన్నారు. తెలంగాణ తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తమ సర్వీసెస్ ఉమ్రా , హజ్ యాత్రలకు ప్రత్యేక శ్రద్ధతో సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఈమేరకు ఉమ్రా సందర్శకులకు ఆయన శుభాకాంక్షలు ప్రకటించారు.

## రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### సర్పంచ్ దాసరి విజయకుమార్



అవనిగడ్డ, జనవరి 26 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ అన్నారు. సోమవారం పులిగడ్డ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం మాట్లాడారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను గ్రామపంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి రాంప్రసాద్ ఎగురవేశారు. మహాత్ముల యొక్క చిత్రపటాలకు గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు.పులిగడ్డ పలు స్కూల్లో కూడా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, ప్రియాంక టీచర్, విమల టీచర్, సచివాలయం సిబ్బంది సుబ్రమణ్యం ,వెంకటేశ్వరరావు, ప్రభు ప్రభాకర్ పంచాయతీ సిబ్బంది చెన్ను కిరణ్ పాల్గొన్నారు.

## నందిపేటలో ఫిర్యాదు - ముగ్గురిపై కేసు నమోదు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 26 నేటి శుభోదయ: నిజామాబాద్ జిల్లా నందిపేట మండలంలో జరిగిన సంఘటనకు సంబంధించి ముగ్గురిపై ఫిర్యాదు నమోదైంది.నందిపేట గ్రామానికి చెందిన పిప్పెర అంకిత (34) ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు.ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం గతంలో పరిచయమైన వ్యక్తుల మధ్య వ్యక్తిగత వివాదాలు తలెత్తాయి.ఈ క్రమంలో నిందితులు బెదిరింపులకు పాల్పడ్డారని,అసభ్య పదజాలంతో దూషించి మానసిక వేధింపులకు గురిచేశారని బాధితురాలు ఆరోపించారు.ఈ ఘటనకు సంబంధించి అంబటి శ్రీనివాస్ (46),సింగారం నవీన్ (36)లతో పాటు మరో వ్యక్తిపై నందిపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.ఫిర్యాదు తేదీలను,కాల్ వివరాలను ఆధారంగా తీసుకుని విచారణ కొనసాగిస్తున్నామని,చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

## మొదటి సారిగా ఉత్తమ అవార్డు పొందిన చింతూరు ఇద్దరు మండల ఎంఈఓ లు



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లా( రంపచోడవరం )లోని చింతూరు మండలంలో పనిచేస్తున్న మండల విద్యాశాఖ అధికారులు మొదటి సారిగా అవార్డు పొందారు. చింతూరు మండలంలో పనిచేస్తున్న వివి లక్ష్మీనారాయణ, జి వెంకటేశ్వర్లు, ఇద్దరికీ ఒకేసారి రిపబ్లిక్ డే సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ మండల విద్యాశాఖ అధికారి అవార్డు రావడం విశేషం, ఇప్పటివరకు ఏ మండలంలో ఈ విధమైన అవార్డ్స్ అందుకోలేదు. మొదటిసారిగా చింతూరు మండలంలోని ఇద్దరు ఎంఈఓ లను ఉత్తమ ఎంఈఓ గా ఎంపిక చేయడం విశేషం. ఇద్దరు మండల విద్యాశాఖ అధికారులకు ఉత్తమ అవార్డులు పొందటం పట్ల విద్యాశాఖ ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఎంఈఓ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విషయమై ఎంఈఓలతో మాట్లాడగా ఈ అవార్డు స్ఫూర్తిగా తీసుకొని మండలాన్ని ఇంకా ముందుకు తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తామని తెలిపారు.

## ‘ సర్వజ్ఞ’ కళాశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: నగరంలోని ‘ సర్వజ్ఞ’ కళాశాలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కళాశాల నిర్దేశకులు ఆర్. వి. నాగేంద్రకుమార్ ప్రారంభించారు. వేడుకలను అత్యంత వైభవంగా, దేశభక్తి భావంతో నిర్వహించారు. కళాశాల చైర్మన్ ఆర్. వి. నాగేంద్ర కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం అందరూ కలిసి ఉత్సాహంగా జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భగా ఆర్. వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ విదేశీ పాలన పూర్తిగా అంతరించి స్వదేశీయుల చేతిలోకి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు సందర్భంగా ప్రతి ఏటా జనవరి 26 రిపబ్లిక్ డే పరేడ్ నిర్వహిస్తారు అని తెలిపారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు మరియు బాధ్యతల విద్యార్థులకు వివరించారు. దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి దేశానికి గర్వకారణంగా నిలవాలని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు మరియు నాటికలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ చేసిన ప్రసంగాలు ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్, అకాడమిక్ డీన్ జనార్దన్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

## శబరి ప్రెస్ క్లబ్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### దేశభక్తి నినాదాలతో మార్మోగిన ప్రెస్ క్లబ్ ప్రాంగణం




చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): చింతూరు శబరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ప్రెస్ క్లబ్ భవనంపై జాతీయ పతాకాన్ని క్లబ్ అధ్యక్షుడు మస్తాన్ జానీ, కార్యదర్శి ప్రేమ్ నాథ్ ఆధ్వర్యంలో గర్వంగా ఎగరవేశారు. వెంటనే జాతీయగీతం ఆలాపన తదనంతరం దేశభక్తి నినాదాలతో ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా సీనియర్ రిపోర్టర్లు నరేష్, ప్రేమ్ నాథ్, ఇబ్రహీం, రవి కొబ్బరికాయ కొట్టి భరతమాతకు ఘనంగా నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు వంటి మహనీయుల త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వారి పోరాటాలు, ఆశయాలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో శబరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మస్తా జానీ, కార్యదర్శి ప్రేమనాద్, ఉపాధ్యక్షుడు సత్య,స్టీరింగ్ కమిటీ సభ్యులు సూర్య నరేష్, పెన్ పవర్ రవి, రేపు సతీష్, శ్రీను, సీనియర్ రిపోర్టర్ ఇబ్రహీం, ఫిరోజ్‌తో పాటు ఇతర శబరి ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలి



పులిచెర్ల, జనవరి 26,(నేటి శుభోదయ) :విద్యార్థులు విద్యార్థి దశ నుంచి దేశభక్తిని అలవర్చుకోవాలని హెచ్ఎం లోకనాథ్ రెడ్డి అన్నాడు. చిత్తూరు జిల్లా, పులిచర్ల మండలం, కావేటిగారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం



హెచ్ఎం లోకనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు తీపి పదార్థాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బహుజన దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేట బహుజన దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్బంగా పతాక ఆవిష్కరణ చేసి రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్.బిఆర్ అంబేద్కర్ కు పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు,అంబేద్కర్ యొక్క కృషిని, త్యాగాన్ని పలువురు అభినందించారు. భారత దేశ ప్రజలకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా కలిగిన స్వేచ్ఛ, ప్రాథమిక హక్కులు,లౌకిక విధానం, మత స్వేచ్ఛ,విద్య-ఉపాధి అవకాశాలు, స్త్రీల-బాలల హక్కులు, ఓటుహక్కు,భావప్రకటన,పత్రిక స్వేచ్ఛ,అణగారిన వర్గాలకు అవకాశాలు మొదలగు అంశాలను కొనియాడారు ఈ కార్యక్రమంలో యంపిపి గద్దల మల్లయ్య,బహుజన ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి కొండా రాజ కుమార్,ప్రముఖ నాయకులు గొర్రె లాజరస్,పల్లెపాం లక్ష్మయ్య,పిల్లి రాజేష్,లకుం పవన్, ముంగా జయరాజు,వెంకటస్వామి,జేటి రాజేంద్రప్రసాద్, సూరిరాజు, ధనరాజు, మల్లయ్యస్వామి,తిరుమల శ్రీనివాసరావు,నాగరాజు,జ్ఞానరత్నం, మేడా కమలాకర్,కోపల్లి జయకర్,కోపూరి తిరుపతిరావు, ఏసురత్నం మొదలగువారు పాల్గొన్నారు.

## విద్యార్థులు దేశభక్తిని. పెంపొందించుకోవాలి



పులిచెర్ల, జనవరి 26,(నేటి శుభోదయ) :విద్యార్థులు విద్యార్థి దశమంచి దేశభక్తిని పెంపొందించుకోవాలని ప్రిన్సిపాల్ రాధా రాణి అన్నారు. చిత్తూరు జిల్లా, పులిచెర్ల మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం ప్రిన్సిపాల్ రాధా రాణి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. తీపి పదార్థాలను పంచిపెట్టారు, గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశభక్తిని ప్రతిబించేలా ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు ఏక స్వరూప,వస్త్ర ధారణతో వేడుకలలో పాల్గొని దేశభక్తి పట్ల తమకున్న గౌరవాన్ని ప్రతిబించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాణి, సింగల్ విండో అధ్యక్షులు లెక్కల ధనంజయనాడు, టిడిపి నాయకులు బండ్ల రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదాపూర్ వార్డ్ ఆఫీస్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు..



మాదాపూర్ నేటి శుభోదయ ప్రతినిధి.. : 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోనీ మాదాపూర్ వార్డు కార్యాలయంలో మాదాపూర్ డీ.సీ. బాలకృష్ణ , కాంగ్రెస్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ మహిపాల్ యాదవ్ లు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి అధికారులు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీలకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో జెండా పతాకాన్ని ఆవిష్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్





నేటి శుభోదయ వికారాబాద్ 26 జనవరి : వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపించిన మార్గంలో ప్రతి పౌరుడు నడవాలని, రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం భారతీయులందరూ ఐక్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలు సమాజంలో నిలబడితేనే దేశం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశం , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కార్యాలయ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని జాతీయ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు.

## మలహర్ లో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మంథని / మలహర్, జనవరి-26, నేటిశుభోదయ: మంథని నియోజకవర్గం మల్హర్ మండలం తాడిచర్ల గ్రామంలో హనుమల రాజయ్య మరణించగ వారి పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. తిక్క చిన్నక్కరామిడి మొగిలి లు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్. ఆయన వెంట రాఘవ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్మికుడికి ఉత్తమ అవార్డు అందజేసిన

### జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి నాగిరెడ్డిపల్లి గ్రామ ట్రాక్టర్ డ్రైవర్ యాదయ్య



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 26:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రానికి నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నడి కూడా యాదయ్య కి ఎన్నో సంవత్సరాలుగా గ్రామ పంచాయతీకి సేవలు అందిస్తున్న సందర్భంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా. యాదయ్యకి ఉత్తమ అవార్డు అందజేయడం జరిగింది గ్రామ సర్పంచ్ భామిని దేవుల నాయక్ మాట్లాడుతూ.. గ్రామంలో పనిచేస్తున్న ప్రతి కార్మికులకు ధన్యవాదాలు తెలియజేస్తూ.. ప్రతి ఒక్కరూ యాదయ్యని ఆదర్శంగా తీసుకొని ఇలాగే గ్రామానికి సేవలు అందించినట్లయితే ప్రతి ఒక్కరూ ఉత్తమ అవార్డులు అందుకునే అవకాశం ఉంటుందని అన్నారు పంచాయతీ కార్మికుడికి ఉత్తమ అవార్డు రావడంతో యాదయ్యకి ప్రతి ఒక్కరూ శుభాకాంక్షలు ఇలాంటి సేవలు మరెన్నో గ్రామానికి అందజేయాలని గ్రామ పెద్దలు యువకులు గ్రామ సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు మరియు ప్రత్యేకంగా పంచాయతీ కార్యదర్శి అభినందించారు

## చింతూరు సిఐ, ఎస్సై లకు ఉత్తమసేవా ప్రశంసాపత్రాలు



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): పోలవరం జిల్లా చింతూరు సబ్ డివిజన్ లోని చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ అలాగే ఎస్సై రమేష్ లు ఉత్తమసేవా ప్రశంసాపత్రాలు అందుకున్నారు.77 వ గణతంత్ర దినోత్సవం నీ పురస్కరించుకొని ప్రభుత్వం అందించిన ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలను కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు.రంప చోడవరం లో ఏర్పాటు చేసిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు లో భాగంగా ఈ పురస్కారాలు అందుకున్నారు.ఒకే దగ్గర పనిచేస్తున్ సీఐ, ఎస్సై లకు ఒకేసారి ఈ అవార్డులు అందుకోవడం ఇదే తొలిసారి.ఉత్తమ అధికారులుగా ఎంపిక అవ్వడం తో పోలీస్ శాఖ అధికారులు మిగిలిన సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలిపారు

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : హఫీజ్ పేట డివిజన్ లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగుల పంపిణీ చేసిన పి ఎ సి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీహఫీజ్ పేట డివిజన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా హఫీజ్పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చేతుల మీదుగా విద్యార్థులకు బ్యాగులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ.. విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, వారికి అండగా నిలవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం వంటి పవిత్రమైన రోజున విద్యార్థులకు ఉపయోగపడేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టిన గౌతమ్ గౌడ్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమ నిర్వాహకులు గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ.. సేవా దృక్పథంతో విద్యార్థుల చదువుకు తమవంతు సాయం అందించాలనే ఉద్దేశంతో ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. తమ పిలుపును మన్నించి విచ్చేసిన ఎమ్మెల్యే కి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చింతూరు ఎ పి జి బి మేనేజర్ కు ఉత్తమ అవార్డు



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): చింతూరు లోని ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రామావతు. శ్రీనివాసరావు బ్యాంక్ నిర్వహణ లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అవార్డు ప్రకటించింది. ఈ మేరకు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరం లో సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో జాయింట్ కలెక్టర్, ఐ టీ డి ఎ పి ఓ బచ్చు స్మరణ్ రాజ్ చేతులమీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓ యస్ డి పంకజ్ గనోరే, డీఎఫ్ఓ శివకుమార్ , రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ , చింతూరు ఏ ఎస్పీ, రంపచోడవరం డీఎస్పీ సాయి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. అవార్డు పొందిన మేనేజర్ శ్రీనివాసరావును బ్యాంకు సిబ్బంది అభినందించి, ప్రశంసించారు.

## కొండారెడ్డిపల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 26:): కొండారెడ్డిపల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది అంబేద్కర్ యూత్ నాయకులు మాట్లాడుతూ..జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది..దేశ పౌరులందరికీ అన్ని రంగాలలో సమాన అవకాశాలు దక్కుతున్నాయి అంటే అది రాజ్యాంగ కల్పించిన గొప్పతనమైన అని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలలో మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ రాజ్యాంగ విలువలు పౌర హక్కులు కర్తవ్యాలు ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగ ప్రాముఖ్యతను ఆయన వివరించారు ఈ యొక్క వేడుకలలో యూత్ సభ్యులు మరియుగ్రామ పెద్దలు గ్రామంలోనియువకులు ప్రతి ఒక్కరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
మంగళవారం - 27 - జనవరి - 2026

## కాపవరం శ్రీపాసలమ్మ, పట్టాభి రామాలయం ఆలయాల అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న 'కంబాల'

**అన్నసమారాధన కార్యక్రమాలకు 2.25 లక్షలు విరాళంబి**

**కోలాటం మహిళా కళాకారులకు 40 వేలు రూపాయలు విరాళం**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం కాపవరం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పాశాలమ్మ తల్లి అమ్మవారి అన్న సమారాధన కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలుత ఆయనకు కమిటీ సభ్యులు, గ్రామస్తులు, బాణసంచ కాల్పులు, తీన్మార్ డబ్బులతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారి దర్శించుకుని, పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు పూలమాలలతో ఘనంగా సత్కరించి, మేమేంటో అందించారు. అన్నసమారాధన కార్యక్రమానికి లక్ష 25 వేలు రూపాయలు విరాళం కమిటీ సభ్యులకు అందించారు. అనంతరం మహిళలు చేస్తున్న కోలాటాన్ని తిలకించారు. కోలాటం ఆడిన 35 మంది మహిళా కళాకారులకు ఒకొక్కరికి 1,000 రూపాయలు చొప్పున 35 వేలు, కోలాటం నేర్పిన గురువుకి 5, వేలు రూపాయలు మొత్తం 40 వేలు రూపాయలు విరాళం అందించారు. అనంతరం నరస్పాపురం గ్రామంలోనే పట్టాభి రామాలయం 4వ వార్షికోత్సవ కార్యక్రమంలో కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత ఆయనకు ఘన స్వాగతం పలికి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని, తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. ఈ అన్నసమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళం కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## 106 రామిరెడ్డి గారి పల్లెలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



పులిచెర్ల, జనవరి 26,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం, 106 రామిరెడ్డి గారి పల్లెలో సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి శ్రీ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామస్తులకు తీపి పదార్థాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆనంద రెడ్డి, గోపీనాథ్ రెడ్డి, గురు స్వామి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

## వాహనాలపై ప్రెస్ అనే పదంపై అధికారులు చర్యలు చేపట్టాలి

**అర్హత ఉన్న జర్నలిస్టుల వాహనాలపై**

**పోలీస్ ప్రెస్ స్టీక్కర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి**

**వైరా ఎస్సై కు జర్నలిస్టులు వినతి**




వైరా (నేటి శుభోదయ): వాహనాలపై ఎవరు పడితే వారు ప్రెస్ అనే స్టిక్కర్లు వేసుకొని నిజమైన జర్నలిజానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారని. అలాంటి వారిపై చర్యలు తీసుకొని నిజమైన జర్నలిస్టుల వాహనాలకు పోలీస్ ప్రెస్ స్టిక్కర్లు మంజూరు చేయాలని వైరా ఎస్సై పుష్పాల రామారావుకు మంగళవారం వైరాలోని పలువురు జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు, ఐ ఎం పి ఆర్ స్పెషల్ కమిషనర్ ప్రియాంక ఆదేశాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని వారు కోరారు, ఇటీవల కాలంలో వైరాలో విచ్చలవిడిగా వాహనాలపై ప్రెస్ అని రాసుకొని తిరుగుతున్నారని. అలాంటి వాహనాలపై చర్యలు తీసుకోవాలన్నారు, అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టుల వాహనాలకు పోలీస్ ప్రెస్ స్టిక్కర్లు మంజూరు చేయాలని కోరారు ,ఇలా చేయడం వల్ల నకిలీ జర్నలిజానికి అడ్డుకట్ట వేయచ్చని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో రెండో ఎస్సై పవన్ ,జర్నలిస్టులు సూతకాని ప్రేమ్ కుమార్, గొల్లమందల విజయ్, పులి కృష్ణార్జునరావు, భుక్య శ్రీనివాసరావు, మెరుగు కృష్ణ, వెన్నపూస వీరా రెడ్డి, మామిళ్ళపల్లి విజయ్, సాయి కృష్ణ ,ధర్మపురి రవితేజ, సీతారాములు ,రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారిక ప్రశంసా పత్రం అందుకున్న అడిషనల్ ఎస్పీ గోగినేని రామాంజనేయులు



బాపట్ల నేటి శుభోదయ జనవరి 26 : నేరాల నియంత్రణ కోసం తన ప్రణాళికలతో సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో అంకితభావంతో విధులు నిర్వహించి ఉత్తమ డిఎస్పీగా, అడిషనల్ ఎస్పీగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం అందుకుంటున్న బాపట్ల అడిషనల్ ఎస్పీ గోగినేని రామాంజనేయులు .

## ఉత్తమ సేవ అవార్డు అందుకున్న మోటార్ వెహికల్ బ్రేక్ ఇన్స్పెక్టర్ రంగారావు



బాపట్ల నేటి శుభోదయ జనవరి 26 : రవాణా శాఖలో ఉత్తమ సేవ చేసినందుకుగాను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, చేతులపై ఉత్తమ ప్రశంస పత్రం అందుకుంటున్న బాపట్ల మోటార్ వెహికల్ తనిఖీ అధికారి బి వి రంగారావు.

## ఉత్తమ ఎంపీడీవో గా ఎం గోవింద్




నేటిశుభోదయ-గోకవరం. రాజమహేంద్రవరంలో జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో సోమవారం ఎంపీడీఓ ఎం గోవింద్ ఉత్తమ ఎంపీడీవో గా అవార్డును తూర్పుగోదావరి జిల్లా ఇన్చార్జి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఎం గోవిందు గోకవరం మండలంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు.మండలంలో ఎంపీడీవోగా ఎం గోవిందు ఉత్తమ సేవా పురస్కారం అవార్డు ను అందుకున్న సందర్భంగా మండలంలోని ఎంపీపీ సుంకర శ్రీవల్లి, తాసిల్దార్ పి రామకృష్ణ, పలువురు కూటమి నాయకులు, మండల అధికారులు, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది అభినందనలు తెలిపారు.రైటప్:ఉత్తమ సేవ పురస్కార అవార్డ్ అందుకున్న ఎంపీడీఓ గోవింద్.

## రామప్రభు ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..




మియాపూర్ నేటి శుభోదయ ప్రతినిధి..: 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మియాపూర్ డివిజన్ పరిధిలోని వివిధ పాఠశాలలు, కాలనీల్లో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా అట్టేపల్లి రామప్రభు హాజరై జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, విద్యార్థులకు సందేశం అందించారు. జడ్.పి.హెచ్.ఎస్ మియాపూర్ స్కూల్ మక్త మహబూబ్పేట్ స్కూల్లో



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం జరిగింది. అనంతరం ఎంపీపీ స్టాలిన్ స్కూల్ కార్యక్రమంలో పాల్గొని అక్కడ జరిగే కార్యక్రమాలకు మైక్ సెట్ అవసరం ఉందని తెలుసుకొని ఒక మైక్ సెట్ ను అందజేయడం జరిగింది.ప్రగతిఎన్క్లేవ్ అధ్యక్షులైన అట్టేపల్లి రామప్రభు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. బాలాజీ నగర్లో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం,లేక్ వ్యూ విల్లాస్లో నిర్వహించిన వివిధ పోటీలకు అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బహుమతులు అందజేయడం జరిగింది.మొదటి బహుమతి,రెండో బహుమతి, మూడో బహుమతితో పాటు పాల్గొన్నవారందరికి పార్టిసిపేషన్ బహుమతులు అందజేయడం 117 అడుగుల జెండాతో దేశభక్తి ఊరేగింపు ఉదయం 8 గంటలకు ఆర్బిఆర్ కాంప్లెక్స్ నుంచి ప్రగతి ఎంక్లేవ్ కమిటీ హాల్ వరకు 117 అడుగుల జాతీయ జెండాతో భారీ కాలినడక ఊరేగింపు పిల్లలు, మహిళలు, పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని జాతీయ భావాన్ని చాటుతూ ప్రధాన ఆకర్షణ గా నిలిచింది.చిన్నారులు భారతమాత, మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, ఝాన్సీ లక్ష్మీబాయి, చాచా నెహ్రూ వంటి స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతపై అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ..భారత రాజ్యాంగం ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అందించే మహత్తర గ్రంథమనిగణతంత్ర దినోత్సవం ప్రజాస్వామ్యానికి పునాది అనియువత దేశ అభివృద్ధికి బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ భారీ కార్యక్రమంలో అట్టేపల్లి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులతోపాటు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మహిళా అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్, రాజశేఖర్, గిరి,కల్పన , ఆదిత్య, న్యూ కాలనీ మియాపూర్ కాలనీ ఏ సంపత్ కుమార్. వై. రాము యాదవ్, జి. రవి, పి. సత్యం, వై. నరేష్, షేక్ చాంద్, నాగిరెడ్డి, సత్యనారాయణ, ఎ. సుధీర్ కుమార్,సత్యనారాయణ. నవీన్, బాస్కర్, మహేష్. రాజిరెడ్డి, యెల్లన్న, శ్రీనివాస్, కదారి రాజు, సాయిగౌడ్, కోటంగారి శ్రీను, వెంకట స్వామి, రాణి, భాగ్యమ్మ, లతా, లేక్ వ్యూ కాలనీ వాసులు మహిళలు కాలనీ పెద్దలు పిల్లలు పాల్గొన్నారు.

## సమాజ ఉన్నతిలో అందరం భాగస్వామ్యం అవుదాం

**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము జాతీయ జెండా ఎగరవేసి,పతాక వందనం చేసిన ఎమ్మెల్యే రాము**

**విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి**

గుడివాడ జనవరి26 (అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : సమాజ ఉన్నతిలో అందరం భాగస్వామ్యం అవుదామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రజలకు మరియు విద్యార్థులకు ఆయన గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. గుడివాడ ఎస్.పి.ఎస్. మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా పాఠశాల ప్రాంగణంలోని సరస్వతి అమ్మవారి కి పూజలు చేసిన ఎమ్మెల్యే రాము, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం అధ్యాపకులతో కలిసి... పాఠశాలలో ఎమ్మెల్యే రాము జాతీయ జెండా ఎగరవేసి పతాక వందనం చేశారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు ఎమ్మెల్యే రాము నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రామ మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించుకొని నేటికీ 77 ఏళ్ళు పూర్తి కావడం సంతోషకరమన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలనీ,మన బాధ్యతలను కూడా పౌరులు గుర్తించాలన్నారు. ఇంత గొప్ప



రాజ్యాంగాన్ని వాళ్ళందరికీ అందించిన భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ కు దేశ ప్రజలందరూ రుణపడి ఉంటారన్నారు.రేపటి తరానికి ప్రతినిధులైన చిన్నారులు...మంచి భవిష్యత్తు కోసం బాగా చదువుకొని, క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. మనం ఎంత గొప్ప స్థాయికి చేరుకున్న, ఏ దేశంలో ఉన్న జన్మనిచ్చిన ఊరును మర్చిపోకూడదన్నారు. తాను పుట్టిన ఊరు మీద మమకారంతో, గుడివాడ అభివృద్ధి కోసం శక్తి మేరకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబయ్య, చిరంజీవి రెడ్డి,పాఠశాల హెచ్ఎం వై శ్రీనివాసరావు, విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్,వాసవి వనిత విదర్భపురి సభ్యులు, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు



బాపట్ల నేటి శుభోదయ జనవరి 26: అగ్ని ప్రమాద బాధితులను ప్రతి ఒక్కరు ఆదుకొని వారికి ధైర్యం కల్పించాలని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బంద్రెడ్డి గోపి అన్నారు. కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో సాగిరి నరసింహారావు కుటుంబానికి చెందిన పూరిల్లు ప్రమాదవశాత్తు కాలిపోవడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అగ్ని బాధితులకు సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బంద్రెడ్డి గోపి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోసం తమ సభ్యుల సహాయ సహకారాలతో ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని, అగ్ని బాధితులను తమ వంతు సహాయంగా ఆదుకున్నామని చెప్పారు. రాత్రి సమయంలో ఇల్లు కాలిపోవడంతో కట్టుబట్టలతో నిరాశ్రయులై బాధితులు రోడ్డుపై ఉన్నారని 3 సవర్ల బంగారం , రూ 50 వేల నగదు, సర్టిఫికెట్స్, దుస్తులు పూర్తిగా కాలిపోయి సహాయం కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. ఇటువంటి బాధితులను ఆదుకునేందుకు మరికొందరు ముందుకొచ్చి సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష్, కోశాధికారి జోగి సువర్ణ రాజు, సభ్యులు మద్దిబోయిన గోపి, బీమా కోటేశ్వరరావు, నందిపాటి శ్రీరామ్ సునీల్, మచ్చ కృష్ణారెడ్డి, యలవల శ్రీనివాసరావు, బొగ్గవరపు శివ, నరాలశెట్టి నాగరాజు, బంద్రెడ్డి అంకమ్మ రావు, కోడెరెక్క రవి, చిన్నమిల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 44 వ డివిజన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఖమ్మం , నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 44వ డివిజన్ లో ప్రభుత్వ ప్రైమరీ స్కూల్లో, రైతు బజార్ లో, చర్మకారుల అడ్డా దగ్గర 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిరంతరం విద్యుత్ సేవలందించిన వాళ్లకి ఉత్తమ అవార్డులు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 26:): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా తీసుకున్న తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ భారత్ ఫ్యూచర్ సిటీ లో నిర్వహించిన సమ్మేళనానికి ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేసినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు రంగారెడ్డి కలెక్టరేట్లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాజేంద్రనగర్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీరామ్ మోహన్ కి, కందుకూరు డివిజనల్ ఇంజనీర్ గోపాల కృష్ణ కి, డివిజనల్ ఇంజనీర్ (ట్రాన్స్ఫార్మర్స్ ) భాస్కర్ రావుకి, మామిడిపల్లి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శంకర్ కి మరియు కందుకూరు అసిస్టెంట్ ఇంజనీర్ వేణుగోపాల్ రెడ్డి కి కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి ప్రశంశ పత్రములచే సత్కరించారు.

## మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ ఇంచార్జి (నేటి శుభోదయ) జనవరి 26.: భీంగల్ మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగ నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలలో, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో మరియు అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయల్లో జాతీయ పతకాన్ని ఆవిష్కరించి దేశభక్తి నినాదాలు చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, కార్యక్రమాలను పాల్గొని విజయవంతం చేశారు.

## అంగరంగ వైభవంగా గిరి ప్రదర్శన కార్యక్రమం

**తంటికొండ వెంకన్నకు 108 కలశాలతో గిరి ప్రదర్శన.**



నేటిశుభోదయ-గోకవరం. : అఖిలాండ నాయకుని బ్రహ్మోత్సవాలలో భాగంగా గోకవరం మండలం తంటికొండ గ్రామంలో అంగరంగ వైభవంగా స్వామి వారి బ్రహ్మోత్యవాలు సాగుతున్నాయి. ఇందులో భాగంగా దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర సువర్ణ తులసి దంపతుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సోమవారం ఉదయం శ్రీదేవి భూదేవి సమేత



స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామికి అష్టోత్తర శతకలశలతో గిరి ప్రదక్షణ కార్యక్రమం ఎంతో సంబరంగా నిర్వహించారు. స్వయంభు పాదానికి అభిషేకం, క్షేత్రపాలక అభిషేకం సుదర్శన మహాయాగం, నవగ్రహ హోమం, శ్రీ ఆంజనేయ హోమం కార్యక్రమాలు అత్యంత వైభవంగా స్వామి వారికి నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు ఆలయ కార్యనిర్వహణ అధికారి చల్ల ఉదయ బాబు నాయుడు, అభివృద్ధి కమిటీ సభ్యులు మంచినీరు, మజ్జిగ, తీర్థప్రసాదాలు, మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## ముత్తారంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

**గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ గేయం ప్రారంభం**

**ముత్తారం సర్పంచ్ సుదాడి రవీందర్ రావు**



ముత్తారం:నేటి శుభోదయ-26 : ముత్తారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్పంచ్ సుధాడి రవీందర్ రావు జాతీయ జెండా ఆవిష్కరణ చేసి,జాతీయ గేయాన్ని ప్రారంభించి,గౌరవ వందనం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి చౌరస్తాలో విద్యుత్ స్తంభాలకు మైక్ సెట్ లు అమర్చామని,ప్రతిరోజు ఉదయము 8 గంటల 40 నిమిషాలకు జాతీయ గేయం ప్రారంభమవుతుందని, గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఎక్కడి వాళ్ళు అక్కడ నిలబడి జాతీయ గేయాన్ని ఆలపించి గౌరవ వందనం చేయాలని తెలిపారు.అనంతరం జెండా ఆవిష్కరణకు వచ్చిన ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజిత,వార్డు సభ్యులు,కార్యదర్శి నరేష్,గ్రామపంచాయతీ సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# డీసీఎం, జనరేటర్ దొంగల ముఠా గుట్టురట్టు

## ఇద్దరు అరెస్ట్, వాహనం స్వాధీనం

నేటి శుభోదయ బాలనగర్: నగరంలో వరుస చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠాను బాలానగర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుల నుంచి రూ. 3.5 లక్షల




విలువైన డీసీఎం వాహనంతో పాటు జనరేటర్?ను స్వాధీనం చేసుకున్నట్లు బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి వెల్లడించారు. సోమవారం బాలానగర్ పోలీస్ స్టేషన్?లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన సీఐ నర్సింహారాజు, డిఐ సక్రమ్, ఎస్ఐ సరితా రెడ్డి తోకలిసి కేసు వివరాలను తెలియజేశారు. ఈ నెల 18న బాలానగర్ ఐడీపీఎల్ హట్స్ సమీపంలోని ప్రహ్లాద్ టింబర్ డిపో పార్కింగ్ స్థలంలో నిలిపి ఉంచిన డీసీఎం (ఖ్రా10డీఐ2015) చోరీకి గురైంది. వాహన యజమాని యూసఫ్ బాబా ఈ నెల 21న విషయాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న క్రైమ్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు.




### సాంకేతిక ఆధారాలతో నిందితుల వేట:

సీసీటీవీ ఫుటేజ్, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సుమారు 350 కిలోమీటర్లు దాదాపు 225 సీసీటీవీలు పరిశీలించి నిందితులు కర్ణాటకలోని బసవకళ్యాణ్? ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. వారి కదలికలపై నిఘా ఉంచి, నిందితుల నివాస స్థావరంపై దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా, దొంగిలించిన డీసీఎం మహారాష్ట్రలోని లాతూర్ జిల్లా, కోరేలి గ్రామంలో దాచినట్లు నిందితులు అంగీకరించారు. పోలీసులు ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు మహమ్మద్ ఖదీర్ (35), మహమ్మద్ తాజుద్దీన్ (42) మరో ఇద్దరు నిందితులు దిగ్వ, ఫాకరుద్దీన్ ప్రస్తుతం పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని ఏసీపీ తెలిపారు. నిందితులను రిమాండ్?కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. సమర్థవంతంగా పనిచేసి నిందితులను పట్టుకున్న క్రైమ్ బృందం ఏఎస్ఐ హనుమయ్య, పీసీలు కృష్ణ, ఇఫతేకర్, శ్రీనివాస్, జకీర్ లను ఈ సందర్భంగా ఏసీపీ అభినందించి నగదు పురస్కారాలు అందించారు.

## వి.ఆర్.పురంలో!ఘనంగా! 77వ గణతంత్రదినోత్సవ వేడుకలు!..




వి.ఆర్ పురం,జనవరి26(నేటి శుభోదయ ప్రతినిధి)మండల కేంద్రమైనరేఖపల్లిలో 77వ గణతంత్ర దినోత్సవవేడుకలు ఘనంగా నిర్వహించారు. వివరాల్లోకి వెళితే!గణతంత్ర దినోత్సవ వేడుకలనుసోమవారం అత్యంత ఘనంగాజరిగాయి. మండలంలోని అన్నీ ప్రభుత్వ కార్యాలయాలు,విద్యా సంస్థల్లో త్రివర్ణపతాకం రెపరెపలాడింది. తహశీల్దార్ కార్యాలయంలో,తహసీల్దార్ సరస్వతీ,ఎం.పి.డి.ఓ, కార్యాలయంలో ఎం.పి.డి.ఓ,ఇమ్మానియల్,జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయంలో ముందుగా ఎం.పి.పి,కారం లక్ష్మి,జడ్పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి,రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని,లు రాజ్యాంగ నిర్మాత చిత్రపటాలకు పూలమాలలువేసి,టెంకాయ కొట్టారు.అనంతరం తహశీల్దార్ సరస్వతి,జాతీయ జెండానుఆవిష్కరించారు. ఎం.పి.డి.ఓ, కార్యాలయంలో,ఇమ్మానుయేలు,జెండానుఆవిష్కరించి వందనం సమర్పించారు. మండలంలోనిఫారెస్ట్ఆఫీస్,లో రేంజర్ రామ కృష్ణ,కార్యక్రమం నిర్వహించారు. ఏ.ఎస్.డి. ఎస్,సంస్థలో సంస్థ ప్రతినిధులునిర్వహించారు.రేఖపల్లి సచివాలయం, వివిధ గ్రామపంచాయతీలు, సచివాలయాల్లో కార్యదర్శులు,ఇతర అధికారులు జెండాఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు.?ఈ సందర్భంగా!ఎం.పి.పి,కారంలక్ష్మి,జడ్పి.టి.సి,వాళ్ళ రంగారెడ్డి,మాట్లాడుతూ!భారతరాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈచారిత్రాత్మక రోజున ప్రతి పౌరుడు తమహక్కులతో పాటు బాధ్యతలనుకూడాగుర్తుంచుకోవాలని, కోరారు. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ,సమానత్వం,అనే ఉన్నతమైనవిలువలతో దేశాన్ని అభివృద్ధిపథంలో ముందుకు నడిపించాలని,వారుఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో,ప్రజాప్రతినిధులు ఎం.పి.టి.సి, పూనెం దీప్ కుమార్,బంధంవిజయలక్ష్మి,ఉపసర్పంచ్ లక్ష్మణ్,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, నియోజకవర్గ బి.సి,సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్దార్థ,ప్రధాన కార్యదర్శి పాయం రామారావు,మాజీ జడ్పి.టి.సి, ముత్యాల రామారావు, జనసేన పార్టీ అధ్యక్షులు ములకాలసాయికృష్ణ,సి.పి.ఎం,పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్,వై.సి.పి,కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు,జిల్లా నాయకులు చిక్కాల బాలకృష్ణ (బాలు)మండల కార్యదర్శివర్గసభ్యులు పంకుసత్తిబాబు,కారం సుందరయ్య,మండల కార్యవర్గ సభ్యులు పోడియం శ్రీరామ్మూర్తి , పిసా కమిటీ సభ్యులు సారా పాండురాజు,వేటగాని సూరి, నల్లారపు ప్రకాష్ రావు,వివిధ శాఖలఅధికారులు,వివిధ పార్టీల నాయకులు,తదితరులు స్థానిక ప్రజలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓ ప్రైవేట్ కంపెనీ కరెంటు కోసం పచ్చని చెట్లపై గొడ్డలివేటు!

### పట్టించుకోని అధికారులు!

### ఒకవైపు ప్రభుత్వం చెట్లు పెంచడం

### మరోవైపు విద్యుత్తుకు అంతరాయం కలుగుతుందని నరికి వేయడం

### ఒక ప్రైవేటు కంపెనీ విద్యుత్ సరఫరా కోసం

### వెల్జాల్ ప్రధాన రహదారిపై చెట్లు నరికివేత!



నేటిశుభోదయ :తలకొండపల్లి: తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామం ప్రకృతి ఒడిలో ఉన్నట్లుగా దర్శనమిస్తుంది.వెల్జాల్ గ్రామానికి వస్తుంటే పచ్చని పందిరి వలె అల్లుకునే భారీ వృక్షాలు ప్రకృతి అందాలను తలపిస్తాయి.అలాంటి వృక్షాలను వెల్జాల్ నుండి సంఘయి పల్లి గెట్ వరకు ఒక ప్రయివేట్ కంపిణి విద్యుత్ సరఫరా కోసం నూతన మెన్ లైను కోసం కరెంటు పోల్ నాటారు.అయితే,పోల్ లకు వైర్లు లేకుండానే,2కిలో మీటర్ల వరకు నాటిన దాదాపు 100 చెట్లను కొట్టివేశారు.గ్రామపంచాయతీ చెట్లను కొట్టడానికి ఎలా అనుమతించిందని, పచ్చని చెట్లు ఎలా నరికివేస్తారని ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు .విద్యుత్ అధికారులకు సమాచారం ఉన్న ,నామమాత్రంగా చెట్లు నరికివేసే ముందు గ్రామ కార్యదర్శికి ముందస్తు సమాచారం ఇచ్చామని తెలిపిన నిర్వాహకులు.చెట్ల నరికి వేతకు ఎవరు బాధ్యులు?దాదాపు 20,30,ఏళ్ల నాటి చెట్లను నరికివేయడంతో చింతిస్తున్న ప్రజలు .చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వ అధికారులు! ఇకనైనా చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అయిల్ శ్రీశైలం గౌడ్ డిమాండ్ చేయడం జరిగింది.

## గణతంత్ర దినోత్సవలో జాతీయ జెండా ఆవిష్కరించిన తోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్ర నగర్,జనవరి 26(నేటి శుభోదయ):రాజేంద్ర నగర్ నియోజక వర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ప్రాంగణంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం అదేవిధంగా డివిజన్లోని ?పలు ప్రాంతాలలో ఆర్ జికె పింక్ కాలనీ ఆనంద్ నగర్ నేతాజీ నగర్ చౌరస్తా భవనరుషి కాలనీ కాలనీ మైలర్ దేవ్ పల్లి శిశు మందిర్ స్కూల్లో బాబుల్ రెడ్డి నగర్ లో నిర్వహించిన గణతంత్ర వేడుకల ముఖ్యఅతిథిగా రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ముందుగా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎంతోమంది మహానుభావులు స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను సైతం అర్పించి మన దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టారన్నారు.ఎంతోమంది మహానుభావుల త్యాగ ఫలితమే ఈ గణతంత్ర దినోత్సవం అన్నారు.ప్రతి ఒక్కరం ఆ మహానుభావుల ఆశయ సాధనకు,సిద్ధాంతాలకు అనుగుణంగా వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నిరంతరం కృషి చేయాలని కార్పొరేటర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రావుల భాస్కర్,బుచ్చి రెడ్డి,మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్, శ్రీకాంత్ రెడ్డి,బబ్లూ,మధుసూదన్ రెడ్డి,బాబు,రమణ రాజా వర్ధన్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,రమేష్ రెడ్డి ప్రభుదాస్,మజార్,పృథ్వీ రాజ్,జగన్ ఎన్ను శంకర్ రెడ్డి,రాజ్ కుమార్,అమర్ రామ రావు,అంజమ్మ?,బొల్ల రామకృష్ణ,యాదగిరి,సునీల్,శివ,సచిన్, షకీల్,గోవర్ధన్,దినకర్,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బచ్పన్ స్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

### స్కూల్ డైరెక్టర్స్ బాబ్జి జ్యోత్స్న.

### జెండా ఆవిష్కరణ చేసిన స్కూల్ డైరెక్టర్ జ్యోత్స్న.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 26: యాచారం మండల కేంద్రంలోని మాల్ పట్టణ కేంద్రంలో బచ్పన్ స్కూల్ డైరెక్టర్ జ్యోత్స్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొని మాట్లాడుతూ, యాచారం మండలంలోని మాల్ గ్రామంలో బాచ్పన్ స్కూల్ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయని అన్నారు. త్రివర్ణ జెండాను ఎగరవేసిన సందర్భంగా స్వాతంత్రం కోసం ఆరోజు ప్రాణ త్యాగాలు చేసిన స్వతంత్ర సమరయోధులను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారిత్యాగాల ఫలితమే ఈరోజు మన రాజ్యాంగాన్ని మనమే ఆమోదించుకున్నటువంటి సందర్భం కనుక,గణతంత్ర దినోత్సవం మనం ఎంతో గొప్పగా జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె కొనియాడారు. దాదాపుగా మన దేశ స్వాతంత్రం కోసం 200 సంవత్సరాలు బ్రిటిషర్లతో కొట్లాడినటువంటి తరుణంలో ఈ గణతంత్ర దినోత్సవం కోసం ఈ రాజ్యాంగాన్ని మనం ఏర్పాటు చేసుకోవడం కోసం ఎన్నో కుటుంబాలు నిస్వార్థంతో ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు,ఈ రోజు కోసం చూసిన నిరీక్షణ ఎంతో అది వర్ణించలేని అనేటువంటిది, మరొకసారి మన గుర్తించుకోవాలని ఆమె కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్వేత, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కోటి విద్యాలయ ఆధ్వర్యంలో 77 గణతంత్ర దినోత్సవ వేడుకలు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 26:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలోని జెల్ పల్లి గ్రామం శ్రీరామ్ కాలనీ లో కోటి విద్యాలయ చైర్మన్ దామోదర సచిన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది దామోదర సచిన్ మాట్లాడుతూ.. జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది.. ... దేశ పౌరులందరికీ అన్ని రంగాలలో సమాన అవకాశాలు దక్కుతున్నాయి అంటే అది రాజ్యాంగ కల్పించిన గొప్పతనమైన అని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలలో మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ రాజ్యాంగ విలువలు పౌర హక్కులు కర్తవ్యాలు ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగ ప్రాముఖ్యతను ఆయన వివరించారు

## కే ఎం డి సి లో ఘనంగా 77 గథణతంత్ర దినోత్సవ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కె.వి. రమణారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎందరో మహానుభావులు కృషి, త్యాగాల వల్ల మనకు స్వాతంత్ర్యం వచ్చిందని 1950 జనవరి 26 నుంచి మనకు రాజ్యాంగం అమలులోకి వచ్చిందని రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటూ భావితరాలకు దాని యొక్క విశిష్టతను తెలియజేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నది అని తెలియ జేశారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.అంజనేయులు మాట్లాడుతూ ఎందరో నాయకులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా స్వాతంత్ర్యం కోసం పోరాడి మనకు ఫలాలు అందించారని వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ఎన్ సి సి క్యాడేట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న వడ్డెబోయిన



ఖమ్మం , నేటి శుభోదయ ::: 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని 25వ డివిజన్లో పలు విధులు అద్దంకి వారి వీధి, బేబీ మూన్ స్కూల్ సందు, కుమ్మరి బజార్, అజరయ్యా నగర్ కాలనీ వన్ టూ లలో 25 వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఓబిసిఎల్ ఉపాధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు సారధ్యంలో డివిజన్ ప్రముఖులచే జాతీయ పతాక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలు, ప్రముఖులు జాతీయ జెండాలు పట్టుకొని భారీ ర్యాలీతో ఊరేగింపుగా వెళ్లి జాతీయ పతాక ఆవిష్కరణలు చేసి అనంతరం వడ్డెబోయిన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం రోజున భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగాన్ని 1950 సంవత్సరం జనవరి 26 తేదీన అమల్లోకి వచ్చి ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగంగా రూపుదిద్దుకున్నది. అందుకు ఈ రోజున కుల మతాలకు అతీతంగా భారతదేశ ప్రజలందరూ కలిసి అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఉపాధి హామీ పథకం గతంలో కూలినాలి పనిచేసుకునే నిరుపేదలు వారి కుటుంబ పోషణ కోసం వారికి ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనగదొక్కుతూ



మహాత్మా గాంధీ మరణానికి కారుకుడైన నాదూరాం గాడ్సే పేరులో ఉన్న రాం అనే పదం స్మరించేలా నేటి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి జాతిపితకు తీరని అవమానం చేసిందని ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ శ్రేణులు , భారతీయులు ఖండించాల్సిన విషయం అని వడ్డెబోయిన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పూర్ణ, నాగిశెట్టి రాధాకృష్ణ, డివిజన్ ప్రముఖులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముదులాగర్ ఈశ్వర లింగం, గుజ్జరు వెంకన్న, ఎస్సీ సెల్ నగర నాయకులు మార్కపూడి నాగభూషణం, పంది నరేష్, బొడ్డు మధు, గార్ల వెంకన్న, చెరుకుపల్లి రాజు, గార్ల రాము, గార్ల వీరస్వామి, పంది వేణు, కోలికపొంగు రామారావు, గార్ల శ్రీను, చెరుకుపల్లి కవిరాజ్, గార్ల ఉపేందర్, బీసీ సెల్ నగర కాంగ్రెస్ నాయకులు బండారు శ్రీనివాస్, ఎలగందుల శ్రీను, రాకోండే కృష్ణ, ఏరువ కృష్ణమూర్తి, అనిశెట్టి గిరి, గుజ్జరు రవి, అలానే వీరా, మహేంద్రకర్ శ్రీను, గోజే రాము, పతంగి ఉపేందర్, మైనార్టీ నాయకులు ఎస్కే ఖాజా, మహమ్మద్ జానీ, మారగాని వెంకట్, వాసు, డివిజన్ మహిళలు కంబాల అచ్యుత ప్రసాద్, పంది ఉమా, పంది రమ్య, పందిబ్బాల, జోత్స్న, సైదాబీ, ముంతాజ్, లతీబ్ బి, హారిపా, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి మండల కేంద్రంలోనీ అన్ని గ్రామాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



( నేటి శుభోదయ ప్రతినిధి తలకొండపల్లి జనవరి 26:): తలకొండపల్లి మండల కేంద్రంలోని కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంలోని 32 గ్రామపంచాయతీలో జాతీయ జెండా రెపరెపలాడింది.నాయకులు మాట్లాడుతూ.. జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది.. ... దేశ పౌరులందరికీ అన్ని రంగాలలో సమాన అవకాశాలు దక్కుతున్నాయి అంటే అది రాజ్యాంగ కల్పించిన గొప్పతనమైన అని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలలో మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ రాజ్యాంగ విలువలు పౌర హక్కులు కర్తవ్యాలు ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగ ప్రాముఖ్యతను ఆయన వివరించారు ఈ యొక్క వేడుకలలో ప్రభుత్వ అధికారులు, సర్పంచులు ఉప సర్పంచ్లు,మాజీ సర్పంచులు,యువజన సంఘాల నాయకులు,వివిధ పార్టీల నాయకులు, మరియు గ్రామ పెద్దలు గ్రామలలోని యువకులు ప్రతి ఒక్కరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## కోలన్ గూడ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### ప్రాంతం వేరైనా, మతం ఏదైనా మనమంతా భారతీయులం

### మన గుండె లోతుల్లో వినిపించేది ఒకటే నినాదం "వందేమాతరం"



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 26:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలంలో కొలనుగూడ గ్రామం లో 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శివాజీ సేన యూత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండ రాజు కొలనుగుడ బస్ స్టాప్ వద్ద జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బండ శ్రీనివాస్, బండ రాజు, బండ మహేందర్, మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ సలీం, సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్, విలేజ్ సెక్రెటరీ శ్రీనివాస్ చారి,ఆర్ కరణ్, బండ జగన్, శంకర్, రాము, ప్రేమ్, మధు, సాయి కిరణ్, హైమద్, కుంటి నరసింహ, అరవింద్, బన్నీ, రాకేష్, గ్రామ పెద్దలు మరియు చిన్నలు మహిళలు పాల్గొన్నారు.

## మువ్వన్నెల జెండాతో మారుమోగిన



కేశంపేట-నేటి శుభోదయ: 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతానికి గౌరవ వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందించిన హక్కులు, కర్తవ్యాలను ప్రతి పౌరుడు గౌరవించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంధ్య, గ్రామ సెక్రటరీ మురళి, వార్డు సభ్యులు బైకని మల్లేష్, వట్టెల మనీషా, పల్లెమోని కళమ్మ, గుండెమోని జంగయ్య, అనేమోని శివశంకర్ పాల్గొన్నారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు సుచరిత, షహీన్, స్కూల్ చైర్మన్ రాధ, ఆశ వర్కర్ జ్యోతి, గ్రామ యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పులిచెర్ల, జనవరి 26,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పులిచెర్ల ఎంపిడిఓ కార్యాలయం, ఎర్రపాపిరెడ్డిగారి పల్లి, పంచాయతీ కార్యాలయంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజశేఖర్ బాబు, ఎర్రపాపిరెడ్డిగారి పల్లి పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి రవిచంద్ర జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి, ఎంఈఓ సిద్ధరామయ్య, ఎంపీటీసీలు, పోకల చంద్ర, రెడ్డి బాబుల్లా, పులిచెర్ల మండలం వైసిపి పార్టీ అధ్యక్షుడు నాదముని రెడ్డి, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు నాగరాజు ప్రసాద్, గోవింద్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, గోవర్ధన్, లోకనాథరెడ్డి, ఆనంద, మునస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సయ్యదా ఆర్షీ ఇక్బాల్ ఉత్తమ ప్రిన్సిపాల్ గా ఎన్నిక

### గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం స్వీకరణ.



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 26 నేటి శుభోదయ: తెలంగాణ అల్పసంఖ్యాకుల బాలుర గురుకుల పాఠశాల,కళాశాల డిచ్ పల్లిలో గత 5సంవత్సరాలుగా ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న సయ్యదా ఆర్షీ ఇక్బాల్ కు ఉత్తమ ప్రిన్సిపాల్ గా ఎన్నికయ్యారు.సోమవారం పోలీసు పరేడ్ గ్రౌండ్లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా ప్రిన్సిపాల్ సయ్యదా ఆర్షీ ఇక్బాల్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.డిచ్ పల్లి బాలుర మైనార్టీ కళాశాలలో గత 3 సంవత్సరాలుగా 100 శాతం ఉత్తీర్ణత సాధించగా రాష్ట్ర స్థాయిలో 3,6,12వ ర్యాంకులను సాధించారు.ఈ కళాశాల నుంచి ఉత్తర్ణీత సాధించిన విద్యార్థులు ఇంజనీరింగ్,మెడికల్ కళాశాలల్లో అడ్మిషన్ పొందారు.అగ్నివీర్ కేంద్ర సర్వీసులతో పాటు కొందరు విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలను కూడా పొందారు.పాఠశాల స్థాయిలో కూడా ఎస్సెస్సీలో అద్భుతమైన ఫలితాలను సాధించారు.ట్రైబల్ ద్వారా నియామకమైన సయ్యదా ఆర్షీ ఇక్బాల్ 2021 మార్చి నెలలో ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టారు.

## భారతీయత మన ఉనికి దేశభక్తి మన ఊపిరి భరతమాతకు వందనం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 26:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో కందుకూరు మండల పరిధిలోని చౌరస్తాలో జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి జిల్లా నాయకులు చిట్టా రాజేందర్ రెడ్డి సాధ మల్లారెడ్డి నల్లబోలు నరసింహారెడ్డి బొక్క సత్యనారాయణ రెడ్డి ప్రధాన కార్యదర్శి చిలుకల రఘునందన్ దేశం సత్తిరెడ్డి యాదగిరి కృష్ణ కుమార్ రామకృష్ణ ఇంద్రకంటి రవీందర్ గౌడ్ సామ దయాకర్ రెడ్డి మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

